# అన్నమయ్య సంకీర్తన కౌముది

## (స్వరసహితము)


స్వర రచన

**మల్లాది సూరిబాబు**



**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.**

**2023**

**ANNAMAYYA SANKEERTHANA KAUMUDI**
**(Swarasahithamu)**

**by**

**Sri Malladi Suribabu**

T.T.D. Religious Publications Series No. 1449

© All Rights Reserved

First Edition : 2023

Copies : 200

*Published by*
**Sri A.V. Dharma Reddy,** IDES
Executive Officer
Tirumala Tirupati Devasthanams
Tirupati - 517 507.

***D.T.P:***
Publications Division
T.T.D, Tirupati.

*Printed at :*
Tirumala Tirupati Devasthanams Press
Tirupati - 517 507.






ANNAMACHARYA BHANDAGARAM
అన్నమాచార్యుల భాండాగారము

# ముందుమాట

కలియుగ ప్రత్యక్షదైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని ఎందరో వాగ్గేయకారులు తమ అమూల్యమైన సంకీర్తనలతో అర్చించి, కీర్తించి, సేవించి తరించారు. వాగ్గేయకారులు అనగానే మనకు తొట్టతొలిగా స్ఫురించేది నందకాంశసంభూతులు, పదకవితా పితామహులు అయిన శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యులవారు. వీరు దాక్షిణాత్యభాషల్లో ప్రథమ వాగ్గేయకారులు. తెలుగులో పదకవితా రచనకు శ్రీకారంచుట్టి, ఇచ్చిన వాఙ్మయసంపద అపారం, అమూల్యం. వాగ్గేయకారుల రచన ధాతు మాతువుల సంయోగరచనగా కొనసాగుతుంది. ధాతువు అంటే సంగీతం, మాతువు సాహిత్యం. ఎవరు స్వయంగా గీతరచన చేసి, స్వరాలు కూర్చి, గానం చేస్తారో వారు వాగ్గేయకారులుగా పరిగణింపబడతారు.

తాళ్ళపాక అన్నమాచార్యుల వారి సంకీర్తలన్నీ రాగిరేకులపై చెక్కించగా వాటిని తిరుమల శ్రీవారి ఆలయంలోని హుండికి ఎదురుగా ఉన్న తాళ్ళపాక వారి అరలో (అన్నమయ్య సంకీర్తన భాండాగారంలో) నిక్షిప్తం చేయబడ్డాయి. కొన్ని శతాబ్దాలపాటు అసూర్యం పశ్యగా ఉండిపోయిన ఈ రాగిరేకులను తాళ్ళపాక వారి అరనుండి వెలికితీసిశ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ వంటి మహనీయులు రాగిరేకులలోని సాహిత్యాన్ని గ్రంథస్థం చేసి, నేటి సంగీత ప్రపంచానికి అందించారు. తెలుగువారి హృదయాలలో అన్నమాచార్యుల స్థానాన్ని సుస్థిరం చేశారు.

తి.తి.దే. అన్నమయ్య సాహిత్యాన్ని భవిష్యత్ తరాలకు అందించాలనే సత్సంకల్పంతో అన్నమాచార్యుల వారి సాహిత్య ప్రచారం, పరిరక్షణలో భాగంగా, అన్నమాచార్య ప్రాజెక్టుపేర ఒక ప్రాజెక్టును నెలకొల్పింది. ఈ ప్రాజెక్టుద్వారా అవిశ్రాంతంగా శ్రమిస్తూ, ఎందరెందరో సంగీత విద్వాంసులకు ఆశ్రయాన్ని కల్పించింది. ఇదివరకు తి.తి.దే. ముద్రించిన అన్నమాచార్యుల ఆధ్యాత్మిక, శృంగార సంకీర్తనలు సామాన్య ప్రజానీకానికి సైతం సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రతిపదార్థ తాత్పర్య విశేషాంశాలతో ముద్రించే మహాయజ్ఞాన్ని ప్రారంభించింది.

డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, శ్రీమతి ఎం.ఎస్.సుబ్బులక్ష్మి, శ్రీ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, శ్రీమతి జానకి, శ్రీమతి సుశీల, డా॥ గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్ వంటి సంగీత దిగ్గజాలతో అనేక కీర్తనలను పాడించి రికార్డు చేయించి సంగీతప్రియులకు అందుబాటులోనికి

తేవడంతోపాటు, అంతర్జాలంలో కూడా భద్రపరుస్తున్నది. శ్రీ వేంకటేశ్వర భక్తిఛానల్ ద్వారా అన్నమయ్య సంకీర్తనలను 'అదివో... అల్లదివో...' వంటి అనేక ప్రత్యేక ధారావాహికలను ప్రసారం చేస్తున్నది.

వీటితోపాటు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ మంచాల జగన్నాథరావు, డా॥ శ్రీపాద పినాకపాణి, డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, శ్రీ నేదునూరి కృష్ణమూర్తి, శ్రీ నూకల చినసత్యనారాయణ, డా॥ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, శ్రీ నాగేశ్వరనాయుడు తదితర సంగీత విద్వాంసులు అన్నమాచార్య సంకీర్తనలకు స్వరాలను సమకూర్చగా స్వరసహితంగా (నొటేషన్స్‌తో) ఆయా సంగీత గ్రంథాలను తి.తి.దే. ముద్రించి, సంగీతప్రియులకు అందుబాటులోనికి తీసుకువచ్చింది.

"అన్నమయ్య సంకీర్తన కౌముది" అనే ఈ ప్రస్తుత గ్రంథం సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు, సుస్వరగాయకరత్న శ్రీ మల్లాది సూరిబాబు గారి రచన. అన్నమాచార్యుల సంకీర్తనలలో అమూల్య రత్నాలవంటి 50 సంకీర్తనలను ఎంపిక చేసి, వాటికి స్వరలిపి (నొటేషన్స్) ఏర్పరిచి, సంగీత అభ్యాసానికి ఉపయోగపడేలా స్వరయుక్తంగా తీర్చిదిద్దిన శ్రీ మల్లాది సూరిబాబు గారు ప్రశంసాపాత్రులు. వీరు సంగీత ప్రపంచంలో ఎనలేని కీర్తిని గడించిన మహనీయులు.

స్వరసహితంగా ఉన్న కీర్తనలు సంగీతాభ్యాసం చేసే వారితోపాటు సంగీత విద్వాంసులకు కూడా ఉపయోగపడుతూ స్థిరత్వాన్ని కలిగి ఎక్కువ ప్రచారమయ్యే అవకాశం ఉన్నది. ఇట్టి కృషిచేసిన శ్రీ మల్లాది సూరిబాబు గారికి, వారి కుటుంబసభ్యులకు శ్రీనివాసుని నిర్హేతుక కృపాకటాక్ష వీక్షణలు కలగాలని ప్రార్థిస్తున్నాను. "అన్నమయ్య సంకీర్తన కౌముది" అనే ఈ గ్రంథాన్ని సంగీతప్రపంచం ఉపయుక్తం చేసుకొని సంగీత రసాస్వాదన చేస్తుందని విశ్వసిస్తూ...

సదా శ్రీవారిసేవలో...

కార్యనిర్వహణాధికారి

తి.తి.దేవస్థానములు, తిరుపతి

# నా మాట

ఈ లోకయంత్రాంగాన్ని నడుపుతూ కనిపించకుండా సమస్తంలో ఉంటూ అంతర్యామిగా మనలోనే సాక్షీభూతుడైన పరమాత్మను బాల్యంలోనే గుర్తించిన భక్తుడు 'అన్నమయ్య'. సంసారంలో ఉంటూనే ఆ బాధలు మనస్సులోకి ప్రవేశించకుండా యుక్తిగా తరించే మార్గాన్ని తెలుసుకొన్న అన్నమయ్య కారణజన్ముడు. కాకపోతే ఏకంగా ముప్పది రెండువేల సంకీర్తనలు ఎలా వ్రాయగలడు?

"ఎక్కువ సంకీర్తన మెచ్చోటనుండినాను అక్కడ పరమ పదమది భాగ్యమని" నమ్మిన హరిభక్తుడు "పదకవితా పితామహుడైన తాళ్ళపాక అన్నమాచార్యులు." అందిన మనసులో హరిభక్తి కలిగిన అందునే మోక్షము తప్పదు అనుమానమేలా? అనే సందేశాన్ని లోకానికి అందించి చరితార్థుడైన పుణ్య పురుషుడు.

భజన పద్ధతికి మూలపురుషుడై మేలుకొలుపు మొదలు పవళింపుసేవ వరకూ భాగవత సంప్రదాయంలో వాడుకలో ఉన్న ఉత్సవ పద్ధతి నేర్పరచిన అన్నమాచార్యుల వారి సంకీర్తనలకు సంగీత గౌరవం కల్పించి ఎన్నో కీర్తనలు స్వరబద్ధం చేసిన సంగీత కళానిధులైన డా॥ శ్రీపాద పినాకపాణి, డా॥ నేదునూరి కృష్ణమూర్తి, సంగీత చూడామణి ఓలేటి వెంకటేశ్వర్లు, డా॥ నూకల చినసత్యనారాయణ, సనక సనందనాదులు, తుంబురు నారదాది మునుల గానంతో పులకించిపోయే శ్రీహరిని అన్నమయ్య తన సంకీర్తనామృత ధారతో ఎలా పరవశింప చేసి ఉంటాడో. "చెడనీక బ్రతికించే సిద్ధమంత్రమని' నమ్మి ఆ స్వామిని వదలకుండా గట్టిగా పట్టుకున్న అన్నమయ్య సంకీర్తనలు కొన్ని జనరంజకమైన రాగాలలో స్వరపరచే భాగ్యం నాకు గలిగింది. రాగసౌందర్యాన్ని యినుమడింప చేసేవి సుస్వర సహితమైన గమకాలు, అర్థవంతమైన మాటలు, సారవంతమైన సంగీతంతో కలిస్తేనే సార్థకత. రసికులు మెచ్చి, గాయకులు పాడుకోవాలని స్వరసహితంగా తీర్చిదిద్దాను.

తన మనస్సునే 'బంగారు సింహాసనం' మీద దైవాన్ని ప్రతిష్ఠించుకొని నామకుసుమాలతో సంగీతార్చన చేసిన నాదయోగి త్యాగరాజు. తనువూ, మనసూ తన సర్వస్వాన్నీ శ్రీహరికి సమర్పించిన చరితార్థుడు అన్నమయ్య.

తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర దేవస్థానం వారి కోరికపై ఈ సంకీర్తనములు నాతోబాటు "మల్లాది సోదరులుగా" ప్రసిద్ధులైన నా కుమారులు శ్రీరామ ప్రసాద్, రవికుమార్, మా అమ్మాయి ధూళిపాళ వాసవి, నా శిష్యులైన కొత్తకోట రమేష్, ఎస్.ఆర్. వినయ్, మల్లాది నాగలక్ష్మి, కె. అపర్ణ, కె. భార్గవీ మంజునాథ్‌లు గానం చేశారు.

ఈ కీర్తనలను స్వరపరుస్తుండగా నాకు ప్రోత్సాహాన్ని, ఇంటిలో తగిన సంగీత వాతావరణాన్ని కలుగజేసిన నా శ్రీమతి సుకన్యకు నా ఆశీస్సులు "సంగీత లక్షణ సారగ్రంథాన్ని" రచించిన అన్నమయ్య ఎలా గానం చేశాడో మనకు తెలియదు. నిన్ను నమ్మి విశ్వాసము నీపై నిలుపుగొని ఉన్నవాడ నిక వేరే ఉపాయమేటికి? అని ఆ స్వామితో చెప్పుకొంటూ సంకీర్తనే జీవితంగా గడిపాడు. సంగీతత్రయం వారి కీర్తనలు వారి శిష్యులు, ప్రశిష్యులు వల్ల పాడిప్రచారమైనట్లు అన్నమాచార్యుల వారి రాగసంప్రదాయంగా కీర్తనలు ప్రచారమవ్వలేదు.

కానీ ఈ వేళ ప్రచారమే లక్ష్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి సంకల్ప బలంతో సంగీత విద్వాంసుల వల్ల "అన్నమయ్య కీర్తనలు" విస్తృతంగా వినే భాగ్యం కలుగుతోంది. ఈ సంకీర్తన మహాయజ్ఞంలో నేనూ భాగస్వామినవడం నా సుకృతం.

శ్రీ వేంకటేశాయ నమః

– 'కళారత్న' మల్లాది సూరిబాబు

# సంకీర్తన కౌముది సంకీర్తనల సూచిక


| వ.సం. | కీర్తన | రాగము | తాళము | పేజి |
|---|---|---|---|---|
| 1) | అంతయు నతని | వసంత | ఆది | 01 |
| 2) | అందరు వికారమందురే | చారుకేసి | ఆది (తిస్రగతి) | 04 |
| 3) | ఆహా ఏమి చెప్పేది | కేదారగౌళ | రూపకం | 07 |
| 4) | ఇంతే ఇంతే | బిలహరి | ఆది | 10 |
| 5) | ఇది కల్లయిన రాదు | మాయామాళవగౌళ | ఆది | 14 |
| 6) | ఇదివో తెరమరగు | వసంత | ఆది | 17 |
| 7) | ఇందుకుగా కోపించనేల | సైంధవి | ఆది | 20 |
| 8) | ఇందులోన నే నెవ్వరిబోలుదు | పహాడి | ఆది | 23 |
| 9) | ఇదే చాలదా మమ్ము | అఠాణ | ఆది | 26 |
| 10) | ఇన్ని సేతలకు | బేహాగ్ | ఆది | 29 |
| 11) | ఎట్టు తరించేనో | నళినకాంతి | ఆది | 32 |
| 12) | ఎటుల పుట్టించితో | రంజని | ఖండచాపు | 35 |
| 13) | ఎందరితో పెనగేను | ముఖారి | ఆది | 38 |
| 14) | ఎన్నడు తెలిసేము | పూర్వికల్యాణి | ఆది | 41 |
| 15) | ఏమి సేయగలవాడను | నాటకురంజి | రూపకం | 44 |

| | | | | |
|---|---|---|---|---|
| 16) | ఏమొకో నే మేమొకో | మాండ్ | ఆది | 47 |
| 17) | కమ్మంటే కావా | సింధు భైరవి | ఆది | 50 |
| 18) | కస్తూరి వాట్లను | పహాడి | ఆది | 53 |
| 19) | చెప్పరాదు నీ | సురటి | ఆది | 56 |
| 20) | తుదలేని బంధము | సావేరి | ఆది | 59 |
| 21) | తనవారని ఆశ | సామ | ఆది | 62 |
| 22) | తన వారలు | సారంగ | రూపకం | 65 |
| 23) | దైవమా ఓ దైవమా | అభోగి | ఆది | 68 |
| 24) | దేహంబొక్కటే | సూర్యకాంతం | ఆది | 71 |
| 25) | నాకు నీవు కలవు | రేవతి | ఆది | 74 |
| 26) | నిరంతరంబు నీమాయే | హంసానంది | ఆది | 77 |
| 27) | నీయందు కడమా | సింధుభైరవి | ఆది | 80 |
| 28) | నీవెంత నేనెంత | శివరంజని | రూపకం | 83 |
| 29) | నీవే నేరవు గాని | దేశ్ | రూపకం | 87 |
| 30) | నెలత భాగ్యము | జంఝూటి | ఖండచాపు | 90 |
| 31) | నేరుపే నిధానము | శుద్ధ సారంగ | ఆది (తిస్రగతి) | 93 |
| 32) | మఱవకు మీ | రీతిగౌళ | ఖండచాపు | 96 |
| 33) | మాకేల వెరపు | కళ్యాణి | ఆది | 99 |

| | | | | |
|---|---|---|---|---|
| 34) | మానదు మతిమరుపు | లతాంగి | ఆది | 102 |
| 35) | మీ ఇద్దరి విభవాలు | శుద్ధసావేరి | రూపకం | 105 |
| 36) | మొక్కవే పాదలకు | నీలాంబరి | ఆది (తిస్రగతి) | 108 |
| 37) | మోసమున | కానడ | ఖండచాపు | 111 |
| 38) | వద్దుసుమ్మీ | రీతిగౌళ | రూపకం | 114 |
| 39) | విత్తుకోటి పెట్టితేను | వరము | రూపకం | 117 |
| 40) | వింటివో వినవో కాని | పటదీప్ | రూపకం | 120 |
| 41) | సముఖా ఎచ్చరిక | ఖమాస్ | ఆది | 123 |
| 42) | సింగార రాయడ వాదు | ద్విజావంతి | ఆది | 126 |
| 43) | సిగ్గువడ నేమిటికి | కాపి | ఖండచాపు | 129 |
| 44) | హరి హరి యని | కాపి | ఆది | 132 |
| 45) | అట్టివేళ కలగనీదు | మలయమారుతం | ఆది | 136 |
| 46) | రమ్మనవే మానిని | కాపి | ఆది | 140 |
| 47) | నిచ్చానిచ్చా విరలా | తిల్లాంగ్ | ఆది (తిశ్రగతి) | 144 |
| 48) | నీవెరగనిది లేదు | తిల్లాంగ్ | రూపకం | 147 |
| 49) | ఎట్టుకో దైవమా | ద్విజావంతి | రూపకం | 153 |
| 50) | ఎవ్వరింత సేసిరమ్మ | కాపి | ఆది (తిశ్రగతి) | 159 |

# 1. అంతయు నతని

వసంత రాగం (17వ.మే.సూర్యకాంతి జన్యం) ఆది తాళం

ఆ:-స గ మ ద ని సి / అ:-సి ని ద మ గ రి స

శు.రి / అం.గా / శు.మ / చ.ధై / కా.ని

ప|| అంతయు నతని మహా మహిమే
అత డెంత చేసినా ఎట్టైన నవును

చ|| రావలె నన్నవి రాక మానవు
పోవలె నన్నవి పోక ఉండవు
ఆవల నీవల లలమట లేటికి
దైవమొక్కడే తగిలిన గురుతు

చ|| కాయపు గుణములు కలిగినవే భువి
ఈ యెడ జీవుడు ఇటుకలడే
ఆయమిందు కాదు అవునన నెవ్వరు
కాయజ గురుడొక్కడే ప్రేరకుడు

చ|| అంతరంగమే ఆత్మ జ్ఞానము
వింతగు వెలుపల వెడమాయ
చింతించి రక్షించ శ్రీవెంకటేశుడు
మంతుకెక్కె నిక మతకము లేల

# భావము

ఈ కనిపించే జగత్తు అంతా ఆ వేంకటేశ్వరుని మహా మహిమే. అతడు ఎంత చేసినప్పటికీ ఎలా చేసినప్పటికీ అది చెల్లుబాటు అయి తీరుతుంది. యిది నిజము.

ఈ లోకంలో మనం చేసుకొన్న కర్మలను బట్టి మనం అనుభవించ వలసిన సుఖః దుఃఖ ములువచ్చి తీరుతాయి. మన దగ్గర నుంచి వెళ్లిపోవాలి అనుకొన్న సుఖఃదుఃఖ ములు వెళ్లి పోతాయి ఎంత ఆపినా ఆగవు !

ఎందుకు జీవుడా! అటు ఇటు నలిగిపోతావు. విచారపడతావు. (అలమట). నేను నీకు హితోపదేశం చేస్తాను విను. ఆ దైవం ఒక్కడే. ఈ జన్మలో మనందరికీ ఆసక్తి కలిగిన లక్ష్యం సుఖః దుఃఖ ములు అన్నీ ఆయనకు అర్పించు.

పుట్టుట చనిపోవుట అను ఈ శరీర గుణములు ఈరోజ కొత్తగా వచ్చిన వి కావు. ఎప్పటి నుండో ఈ లోకంలో ఎంతోమంది కలిగి వున్నారు.

ఈ సందర్భంలో ఒక మాట. జీవుడు చాలాకాలం జీవించిఉండాలను కున్నా ఉండగలడా.ఆలోచించు.

లాభము(ఆయము) ఈ శరీరంలో లేదు. ఈ శరీరం పై ఆధిపత్యము చెలాయిస్తూ యిది కాదు,యిది అవును అని శరీరంతో చెప్పడానికి మనలో ఎవరికి సమర్థత వుంది. ?

ఓ జీవుడా ఆ మన్మథుని తండ్రి (కాయజ గురుడు) అయిన శ్రీ వేంకటేశుడు ఒక్కడే అన్నిటికీ ప్రేరకుడు. గుర్తు పెట్టుకో.

వసంత రాగం

# అంతయునతని

ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప ‖ | ; సా ని ద మా మగ రీ సా సని | సమగమా దనీ | సా ; ; ; | ‖ |
| | . అం . తయు న . త ని మ . | హా . . . మహి | మే . . . | ‖ |
| | ; సా ని ద మా సని దమ గరి సని | సమ గమా దనీ | సా ; గ రి సా | ‖ |
| | . అం . త యు న . త . ని . మ . | హా . . . మహీ | మే . అ . త | ‖ |
| | ; , స గ రి సా ; నీ దమదా | ; ద నీ దా మ | మగరిస గమదమ | ‖ |
| | . . డెం . తసే . సి నా . . | . ఎ . ట్టై న | న వు . . ను . . . | ‖ |
| | ద ని - <u>సారిస</u> ని ద మా సనిదమ గరిసని | సమగమా ద నీ | సని గరి రి స సా | ‖ |
| | . . అం . . . తయు న . త . ని . మ . | హా . . . మ హి | మే . . . . . . | ‖ |
| చ‖ | ; . దా ద దా దా సని దమ దా | ; ద నీ ద మా | మగ దమ గా ; | ‖ |
| | . . రా వ తె న . . . న్న . వి | . రా . క మా | . . న . వు . | ‖ |
| | ; సమా గరీ సనిదమ దని సా | ; సా మగ మా | దని సని దా మా | ‖ |
| | . పో . వతె న . . . న్న . వి | . పో . . క | ఉం. . . డ వు | ‖ |
| | ; దనీ మ దా నీ సా రీ సా | ; సమా గరీ | సని దమ దని సా | ‖ |
| | . ఆ . వ ల నీ . వ ల | . అ ల మ ట | లే . . . టి . కి | ‖ |
| a) | ; సని గరి సా సని దమ దని సా | ; ద నీ ద మా | మగ రిగ రిససా | ‖ |
| | . దై . . . వ మొ. . . క్క . డే | . త గి లి న | గు . రు . తు . . | ‖ |
| b) | ; సని గరి సా సరి సని ద మ దా | ; దనీ దమా | సని దమ గమ దని | ‖ సరి - |
| | . దై . . . వ మొ. . . క్క . డే | . త గి లి న | గు . రు . తు . . . | ‖ అంతయు |

| | | | | |
|---|---|---|---|---|
| చ॥ ;, దా ద దా దా సని దమ దా | ; దనీ దమా | మ గ ద మ గ రి సా | ॥ | |
| . . కాయ పు గు ణ . ము లు. | . క లి గి న | వే . . . భు . వి | ॥ | |
| ; స మా గ రీ స ని ధ ప ధ ని సా | ; స మా గ మా | ద ని స ని ద మ దా | ॥ | |
| . ఈ . యెడ జీ . . . వు . డు | . ఇ టు క ల | డే . . . . . . | ॥ | |
| ; సారిస ని ద మ ద నిసాని గరిసా | ; స మా గ రీ | సని దమ ద ని సా | ॥ | |
| . ఆ . . య మిం . దుకా . . . . దు | . అ వు న న | నె . . . వ్వ . రు | ॥ | |
| a) ; ని గా రి స ని దమా దా ని సా | ; ద నీ ద మా | మ గ రి గ రిససా ; | ॥ | |
| . కా ; య జ . గురు డొక్కడే | . ప్రే . ర కు | డు . . . . . . . | ॥ | |
| b) ; ని గా రి స ని దమా దా ని సా | ; ద నీ ద మా | మ గ రి స గ మ ద ని | ॥ | సరి - |
| . కా , య జ . గురు డొక్కడే | . ప్రే . ర కు | డు . . . . . . . | ॥ | అంతయు ॥ |

| | | | | |
|---|---|---|---|---|
| చ॥ ;, మా మ మా ; ద మ దా ; | ; దనీ దమా | మగ దమ గరి సా | ॥ | |
| . . అంత రం . గ . మే . | . ఆ . త్మ . | జ్ఞా . . . న . ము | ॥ | |
| ; సమా గ రీ సని ధప ధ ని సా | ; స మా గ మా | ద ని స ని ని దా మ | ॥ | |
| . విం . త గువె . లు . ప . ల | . వె డ మా . | య . . . . . . | ॥ | |
| ; ద నీ మాద సా సాని గరి సా | ; స మా గ రీ | సని దమ ద ని సా | ॥ | |
| . చిం. తించి ర క్షిం. . . చ | . శ్రీ . వేం క | టే . . . శు . డు | ॥ | |
| a) ; , ని గ రి సా సని దమ దని సా | ; ద నీ ద మా | మగ రిగ రిససా; | ॥ | |
| . . మం.తు కె క్కె . . . ని . క | . మత కము | లే . . . ల . . . | ॥ | |
| b) ; , ని గ రి సా సని దమ దని సా | ; ద నీ ద మా | సనిదని దమదని | ॥ | సరి ॥ |
| . . మం.తు కె క్కె . . . ని . క | . మత కము | లే . . . . . . . | ॥ | అంతయు ॥ |

## 2. అందరు వికారమందుదురె

చారుకేశి రాగం. 26 వ.మే.  ఆది తాళం (తిశ్రగతి )
ఆ:- స రి గ మ ప ద ని ṡస / ṡస ని ద ప మ గ రి స
చ.రి, అం.గా, శు.మ, శు.ధై, కై.ని.

ప|| అందరు వికారమందుదురే
నిందలేని నీవు నీ దాసులు దక్క

చ|| సతుల సుతుల జొచి జగములో వారెల్లా
మతిలోన భ్రమయక మానరు
రతికెక్కగా హేయరాగ రహితుడ వై
సతతము కలిగిన స్వామివి నీవు దక్క

చ|| ధన ధాన్యములు జొచి తగిన జీవులు
వాని వెనువెంట తిరుగక విడువరు
పనిపూని ఆశాపాశ దూరుడవై
ఘనత గలుగు శ్రీ కాంతుడవు నీవు దక్క

చ|| ఇల్లు ముంగిలిజొచి యీదేహులు వానిని
వొల్ల మనచు రోసి ఉడుగరు
వెల్ల విరిగ శ్రీ వేంకట నాధుడవై
తెల్ల మైనయట్టి దేవుడవు దక్క

## భావము

ఓ ప్రభూ ! ఈ ప్రపంచములో వుండేవాళ్ళంతా (అందరూ) రాగ ద్వేషాది వికారములను అనుభవిస్తూనే వుంటారు. (వికారమందురే). నిందలేని నీవు, నీదాసులు (హరిదాసులు) తప్పించి (దక్క) ప్రతివాడికీ ఈ వికారాలు అతి సహజమే.

ఈ ప్రపంచములోని అందరూ తమ భార్యల అందచందాలకు, కొడుకుల గొప్పతనం చూచి తమ మనస్సు లో గర్వించి తాము చాలా అదృష్టవంతులమని భ్రమపడుతూనే వుంటారు. కానీ వారంతా అ శాశ్వతులు. శాశ్వతుడవైన స్వామివి నీ వొక్కడవే

నీవు మాత్రమే విఖ్యాతుడవై (రతికెక్కగా) ద్వేషము (హేయము) అనురాగము (రాగము) లేనివాడవు (రహితుడవు). అట్టి నీవు తప్ప అందరూ రాగద్వేష పీడితులే. ధనధాన్యముల కాశపడి ఈ ప్రపంచము లోని జీవులంతా వాటి వెనుకనే పరుగులు తీస్తూవుంటారు. ఎన్నటికీ ఈ బలహీనతలను వారు విడువరు.

ఓ శ్రీకాంతా ! ఘనత గలిగిన నీవొక్కడివే పనిపూడి(పనివేళ)ఆశా పాశమునకు దూరముగా ఉండగలవు. మానవమాత్రులమైన మాకు ఆశా పాశము వురివంటిది.

దేహధారులైన ఈ మానవులంతా తమకున్న ఇళ్ళూ వొళ్ళూ చూసుకొని గర్వంతో విఱ్ఱవీగుతూనే వుంటారు. రేపు మనము ఎలాగైనా వీటిని వదిలి పెట్టిపోయే వారమే కదా! ఎందుకు వాటిపై మోహము? అని వారు ఎన్నటికి విముఖులు కారు.(రోసి వుండరు)

నీవు శ్రీ వేంకటేశ్వరుడవై ప్రకటింపబడినాడవు (వెల్లివిరి అయినావు) నీవు తప్పించి (దక్క) ఈ విధముగా విఖ్యాతుడైన (తెల్లమైనట్టి) దేవుడవు ఇంకొకరు లేనే లేరు తండ్రీ!.

చారుకేశి రాగం

# అందరు వికారమందుదురే

ఆది తాళం ( తిశ్రగతి )

| | | | |
|---|---|---|---|
| ప\|\|1 | పాదపా మమగరి స్నిధ | ని ని సా; | ; ; ; , \|\| |
| | అందరూ వి కా. ర మం.. | దుదు రే . | . . . . \|\| |
| | సరి గమదప మగగా మా ; | పా దాస్నిని దప | మగ మరిగమ \|\| |
| | నిం. దలే . ని నీ . . వు . | నీ దా . . సులు | ద . క్క . . . \|\| |
| | పదస్నిని దపా మమగరి సనిధ | నినిసా,రి | ని సా ;, \|\| |
| | అం.. . దరు వికా . ర మం.. | దుదురే. . | . . . . \|\| |
| 2 | సరి గమ దప మగగా మా ; | పద పద నీ స్రిని | దప మగరీ గమ \|\| |
| | నిం. దలే . ని నీ . . వు . | నీ . దా . . . . | సులుద . . క్క. \|\| |
| | నిస్నినీ దపా మమగరి సనిధ | ని ని సా; | ; ; ; \|\| |
| | అం. . దరు వి కార . మం.. | దుదు రే. | . . . \|\| |
| చ\|\| | పపద పప మ గ గ మా; | గరిస నిధ ధా | నిని సాసా \|\| |
| | సతుల సుతుల జా . చి . | జగము లో. . | వా. రెల్లా \|\| |
| | సరి గా,మ పదప మగ మా, | ; పదని స | నిదపా నిదదా \|\| |
| | మతిలో.న భ్రమ .య. క . | . మా . . న | రు . . . . . \|\| |
| | సస నిదపా ద నీ సా స | ; సరిగ మ | రి మ గ రి సా \|\| |
| | రతి కె. . క్కగా హే యు | . రా . . గ | ర హి తు డ వై \|\| |
| | ; నినిసరి నిరిస నిద పా | ప ద ప ద పమమా | పదప మగగా మ \|\| |
| | . సతతము కలిగి న . . | స్వా . మి వి నీ . . | వు. . ద . . క్క \|\| |
| | " | పా ద ప దప | పమమా మగగా మా \|\| |
| | " | స్వామివి నీ . . | వు . . ద . . క్క \|\| అందరు \|\| |

| | | | | |
|---|---|---|---|---|
| చ॥ | ప ద పా మగ మప గ రి సా | గరి స నిధ ధ్రా | నిని సా సా | ॥ |
| | ధ న ధా. న్యము లు . జా . చి | తగి న జీ. . | వులు వాని | ॥ |
| | సరి గా, మప దప మగ మా | గమప సస్సనీ | నిదదా ; | ॥ |
| | వెనువెం.ట తి రు. గ . క | విడువరు . . | . . . . | ॥ |
| | సస్సనిదా ని స సా సా స | సరి గమ గరి | మగరి సా, | ॥ |
| | పనిపూ. నిఆ శా పా శ | దూ. రుడ వై . | . . . . . . | ॥ |
| | నినిని స స రి నిరిస నిదదా , | ప దపా, | పదప మగగా మ | ॥ |
| | ఘనత గలుగు శ్రీ .. కాం. . . | తుడవు . | నీ .వు ద . . క్క | ॥ అందరు ॥ |

| | | | | |
|---|---|---|---|---|
| చ॥ | పాప ప దప మగగా మా, ప | గరిస ధా, | నిని సాసస | ॥ |
| | ఇల్లుముంగిలి జా . . చి . . | ఈ .. దే.. | హులు వానిని | ॥ |
| | సారి గ గ మ పదప పమమా , | గమ పప సస్సనీ | నిదదా; | |
| | వొల్ల మనుచు రో.. సి . . . | ఉడు గరు . . . | . . . . | ॥ |
| | సాస నిదని సాసా సస | సరిగమ గరి | మగరి సా , | ॥ |
| | వెల్ల విరిగ శ్రీ వేం కట | నా.థుడ వై . | . . . . . . | ॥ |
| | నీని సారి నిరిస నిదా,ప | ; పద పద | మ పదపా మగగా మ | ॥ |
| | తెల్ల మైన య . ట్టి . . . | . దే . వుడ | వు . . . ద . . క్క | ॥ అందరు ॥ |

## 3. ఆహా ఏమి చెప్పేది

కేదారగౌళ, రూపక తాళం,28వ.మే. హరికాంభోజి జన్యం

స రి మ ప ని స / స ని ద ప మ గ రి స

చ.రి / శు.మ / కై.ని / చ.ధై / అం.గాం .

ప॥ ఆహా ఏమి చెప్పేది హరి నీ మాయ
మోహములే చిగిరించిని మొదల జవ్వనము

చ॥ ఎంచగ భూమి యొక్కటే ఏలిన రాజులెందరో
పొంచిన వారివెంట వెంట పోవదాయెను
అంచల సూర్యచంద్రులనే గడియ కుడుకల
ముంచి కొలచిపోసిన మునుకొని కాలము

చ॥ దేవలోక మొక్కటే దేవేంద్రు లెందరో
కైవసమై ఏలగ ఒకరిది కాదు
ఆవటించి పంచభూతాల నేటి శాఖలు వెళ్లి
సావదానాన పెరిగీని సంసార వృక్షము

చ॥ ఇచ్చట నీ వొక్కడవే ఇటునీదాసు లెందరో
తచ్చి ఎంత సేవించినాను తనివి లేదు
నిచ్చల శ్రీ వేంకటేశ నిధానము నీ భక్తి
ఎచ్చినాడవు ఇంతటా ఈడేరీనీ జన్మము

## భావము

శ్రీహరీ! నీ మాయ ఏమని చెప్పేదయ్యా! నీ కొరకు శక్తిని ఉపయోగించవలసిన యవ్వనములో- వేరే రకములైన కోరికలు -మోహాలు మాలో కలిగించి నీభక్తి దారికి రాకుండా పక్కకి తప్పిస్తుంటావ్! ఆహా! నీ మాయ చెప్పలేనిది.

వేంకటేశ! లెక్క పెడితే  భూమి అనేది ఒకటే. కానీ దానిని పరిపాలించే రాజులు అనేకమంది.  పరిపాలించిన ప్రతి వారి వెంట ఈ భూమి పోదు. సూర్యుడు,చంద్రుడు అనే కొలిచే  కొలపాత్రల్లో (గడెకుడుకలు)జాగరూకతతో(మునుకొని) కాలం- మా జీవులు అందరిని ముంచి మా కర్మల్ని కొలిచి ,కర్మలకి తగినట్లుగా పాపపుణ్యాల రాశులను పోస్తుంటుంది.

వేంకటేశ !స్వర్గ లోకం ఒకటే .కానీ దాన్ని పరిపాలించే దేవేంద్రులు ఎంతో మంది ఉన్నారు. ఎల్లకాలం స్వర్గలోకాన్ని తన ఆధీనంలో ఉంచుకుని ఏ ఇంద్రుడు పరిపాలించలేదు.  సంగ్రహించి (ఆవటించు) పంచభూతాలు అనేకొమ్మలతో లోకంలో విస్తరించగా సావధానంగా (శ్రద్ధగా) ఈ సంసార వృక్షము పెరుగుతున్నది.

వేంకటేశా! ఈ భూలోకంలో నీవొక్కడివే దేవుడవు. నీ దాసులు ఎందరెందరో ఉన్నారు. నీ స్తోత్రాలను నీ నామాలను మథించి ఎంత సేవించినా నాకు తృప్తి తీరటం లేదు. ఎల్లప్పుడూ నీ భక్తి మాకు తరగని నిధి వంటిది. నువ్వు ప్రతి విషయంలోనూ గొప్పవాడివి. నీ గొప్పతనాన్ని తెలుసుకుంటే మా జన్మ సఫలమవుతుంది.

కేదారగౌళ రాగం | ఆహా ఏమి చెప్పేది | రూపక తాళం

| | | | | | |
|---|---|---|---|---|---|
| ప‖ 1 | ; సా సా ; ; పని | సారీ సారిస నిద దప మగ | రీ – రిప మగరిస నిధపా | పనిసరి గా రీ రీ ; | |
| | . ఆ హా . . ఏ . | మిచెప్పే . . . . ది . . . | . హ. రి . నీ . . . . | మా . . . . . . య . | |
| 1 | ; రిమ పాదప మగ గరిసా | ; రిమా పా, పాని నిప | మా– పనీస సారీరీ | రి ప మ గ రి సా, ; ; ; | |
| | . మో. హ . . ము. తే . . | . చిగి రిం , చి . ని. | . మొదల జ . వ్వ | న . . . ము . . . . . | |
| 2 | ; రిమ పాదప మగ గరిసా | ; రిమా పా, పాని నిప | మా – పనీస సా రీ రీ | రి ప మ గ రి సా , ; సని | |
| | . మో. హ . . ము. తే . . | . చిగి రిం , చి . ని. | . మొదల జ . వ్వ | న . . . ము . . . . | |
| 2) | సరి – మగరిసా, ; పని | సారీ సారిస నిద దప మగ | రీ – రిప మగరిస నిధపా | పనిసరి గా రీ రీ ; | |
| | . . ఆ . హా. . . ఏ . | మిచెప్పే . . . . ది . . . | . హ. రి . నీ . . . . | మా . . . . . . య . | |
| | | | | | + హరి నీ మాయ ‖ |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ‖ | ; రిప మగ రిసా, రీ | మా పా; పా దప మా | ; పనీ సరీ సారిస నిద | పా మప నిద దప మగ రీ | |
| | . ఎం. చ . గ . . భూ | మి యొ. క్క టే . . | . ఏ . లిన రా . . . . | జ లెం . . . ద . రో . . | |
| | ; రి మా ప పసనిద పా | పపమగరీ మ గ రీ సా | ;, రీ మ పా ; మా | ప స ని ద పా ;;; | |
| | . పొం . చి వా . . . రి | వెం. . . . ట వెం . ట | .. పో వ దా . య | ను . . . . . . | |
| | ; పా ని స రీ ; మా | గా రీ ; మగ గరి సా | ; నిసారి సా సా సా | సనిరిస నిదపా దపమా | |
| | . అం . చ ల . సూ | ర్య చం. ద్రు . ల . నే | . గడియ కు డు క | ల . . . . . . . . . | |
| | ; పని సా రీ సా సా | ; సని సరీస నిదపా ; | , పాసా ససనిద పా | ; మగరిస రిమ పా; | |
| | . ముం.చి కొ ల చి | . పో. సి . . న . . . | . మును కొ. ని . . | . కా. . . ల . ము. | |
| | | | | (b) ; మగ రిస రిమ పని సరి | మగ |
| | | | | . కా. . . ల . ము. . . | . . ఆహా |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ‖ | ; పా, ప పా; పా | నిదదప మగ రీ; ; | ; రిపమగ రిససా సా | రీ మ రి మా పా ; ; | |
| | . దే . వ లో . క | మొ. . . క్క . టే . . | . దే . . . వేం. . ద్రు | లెం . . ద రో . . | |
| | ; రి మా పనీ నీ; | నిసరిని సా నిదపా; | పానిద దప మగరిసా, | రిమ పస నిద పా ; ; | |
| | . కై . వశమై. | యే. . . . ల . గ . | ఒక . రి . ది . . . | కా. . . . . . దు . . | |
| | ; పస నిద పా ; పా | మా మ పనీ సా; సా | పానీ సా సారీ ; | రిపమగ రీ రీ సా; | |
| | . ఆ . వ . టిం . చి | పం చ భూ. తా. ల | నే . టి శా . . | ఖ. లు . వె . ళ్లి . | |
| | మాప రీస సా; సా | సాసని సరీస నిదపా | ; సా ; ససనిద పా | మగరిస రిమ పమపా ; | |
| | సా వ ధా. నా. న | పె రి. గీ . . నీ . . | . సం . సా . . . ర | వృ . . . క్ష . ము . . . | |
| | మాప రీస సా; సా | సాసని సరీస నిదపా ; | ; సా; ససనిద పా | (b) మగరిస రిమపని సరిరిప | మగ – |
| | సా వ ధా. నా. న | పె రి. గీ . . నీ . . . | . సం . సా . . . ర | వృ . . . క్ష . . . ము. . . | . . ఆహా |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ‖ | ;, రిప <u>మగ</u> రిసా, రిమ | పా; పా పా దపమా | పసాసాని రిసనిద పా | పానిద దపమగ రీ; | |
| | . . ఇ . చ్చ. ట . నీ . | వా. క్క డ వే . . | ఇటునీ . దా . . . సు | లెం. . . . ద . రో. | |
| | ; మాపా పసనిద పా | నిదదప మగరిగ రిసా, | రీమరి మా పా పా పమ | పనిసరినిస నిదపా; | |
| | . త చ్చి ఎం. . . త | సే . . . విం . . . చి . . | నా . . ను త ని వి . | లే . . . . . దు . . | |
| | ; రిసనిదపా దపమా | మా, – పానిసా; సా | పానీ; సారీ; | రీ; మగరిగ సా ; | |
| | . ని . చ్చ. లు శ్రీ . . | . వేంకటే . శ | నిధా. నము. | నీ. భ. . . . క్తి . | |
| | ; పా రీ సా ; ; | సా నీ రిసనిద పా పా | పా, సాని రిసనిద పా | నిదదప మగరిస రిమపా | |
| | . ఎ చ్చి నా . . | డ వు ఇం. . . త టా | ఈ. డే . రీ . . . నీ | జ . . . న్మ . . . ము. . | |
| | | | (b) పని సరీస రిసనిద పా | నిదదప మగరిమ పనిసరి | మగ – |
| | | | ఈ . డే . . రీ . . . నీ | జ. . . న్మ . . . ము. . | . . ఆహా |

## 4. ఇంతే ఇంతే

బిలహరి రాగం, ఆది తాళం, 29వ. మే. ధీరశంకరాభరణజన్యం.

స రి గ ప ద సే / సే ని ద ప మ గ రి స

చ.రి/అం.గాం / ప / చ. దై / కా.ని

ప|| ఇంతే ఇంతే ఇంకా ఎంత జూచినా
చింతలను చిగురులెక్కి చేగదేలి నట్లు

చ|| ఉల్లములో ఎంచనెంచ ఉద్యోగము లే పెక్కు
పొల్లకట్టు దంచ దంచ పోగులైనట్లు
బల్లిదుని హరిని ఆత్మ భావించు టొకటే
ముల్లు మంటను తీసి సుఖమున నుండినట్లు

చ|| ఆనిన సంసారమున అలయికలే పెక్కు
చౌనిపిని చవి వేడితే చప్ప నైనట్లు
పూని హరిని చేతులార పూజించుటొకటే
నూనె కొలిచి కుంచము నుసికిలి నట్లు

చ|| వెనక తలచుకొంటే విజ్ఞానములేపెక్కు
తిన దిన వేమెల్ల తీపైనట్లు
చనవై శ్రీ వేంకటేశు శరణను టొక్కటే
పనివడి చెఱకున పండు పండినట్లు

## భావము

అయ్యలారా! ఈ మానవ జీవితం ఇంకా ఎంతకాలం బతికినా ఇంతే.చింత చెట్టు లేత చిగుళ్ళే చివరకు చేవగల కొమ్మలవుతాయి. అలాగే బతికినంతకాలం దుఃఖము పెరిగేదే కాని తరిగేది కాదు. ఆ బతుకు శుద్ధ దండగ.

ఎంచి చూడగా మనసులో తిరుగాడు వ్యర్థమైన ఆలోచనలే ఎక్కువ. పొల్లు ధాన్యాన్ని ఎంత దంచినా తవుడు పోగవుతుంది కానీ నిరుపయోగ మేకదా!

బలవంతుడైన శ్రీహరిని ఆత్మలో భావించి తద్వారా మనసులో చెలరేగే మంటలనుండి ఉపశమనం పొంది సుఖముగా నుండినట్లే

చెప్పవలసివస్తే (ఆనిన) ఈ సంసారములో అధిక శ్రమలు(అలయిక) అలసిపోవడం ఆయాసం వంటి శ్రమలే తప్ప యేమి ప్రయోజనం. వేడ నీళ్ళు (దౌనిపి = కళ్ళాపి) తెచ్చి వేడి చేసినా చప్పగానే ఉంటాయి కాని మధురంగా మారనట్లు పట్టుదలతో (పూని) చేచేతులా హరిని పూజించి నట్లయితే నూనెకొలిచిన కుంచమునకు నూనె అంటే అంటనట్లు జీవిత మును గడపవచ్చు.

తినగా తినగా వేపతీయనైనయట్లు చింతించిన కొద్దీ భగవంతుని తెలుసుకొనే జిజ్ఞాస, తెలిపే విజ్ఞానం అధికం అవుతుంది.

చనువుతో శ్రీ వేంకటేశు శరణు చొచ్చుటొక్కటే మార్గము. అందు వలన చెరకుకు పండు పండినట్లు అసాధ్యమైనవి సుసాధ్యమై ఫలిత - -మధికమై విశేష ఫలితాలనిచ్చి సంపూర్ణమైన దైవ కృప కలుగుతుంది.

బిలహరి రాగం — **ఇంతే ఇంతే** — ఆది తాళం

| | | | |
|---|---|---|---|
| ప‖1) | ద రి స రీ, స నిదపా; ద పమగ | రీ - సా రిగా గ | పా ; ; ; ‖ |
| | ఇం. తే . . ఇం. తే . . ఇం. క . | . ఎంత జూ చి | నా. . . ‖ |
| | ;మా గపదా దసా స సాసా | ;సా రి సాస | సరిసనిద పదా ‖ |
| | .చింతలను చిగురు లెక్కి | . చే గ దేరి | న. . . ట్లు. . ‖ |
| 2) | దా గారీస ని <u>దపా</u> ; దప మగ | రీ - సా రిగా గ | పా ; ; ; ‖ |
| | ఇంతే . ఇం. తే. . ఇం. క . | . ఎంత జూ చి | నా. . . ‖ |
| | ;మా గపదా దసా స సాసా | ;గా రి సాస | సరిసనిద పదా ‖ |
| | .చింతలను చిగురు లెక్కి | . చే గదేరి | న . . . ట్లు. . ‖ |
| 3) | దా గారీస ని<u>దపా,</u> ద<u>దప</u> మగ | రీ సా రి గాప | ద రిసనిదాపా ‖ |
| | ఇం తే. ఇం. తే . . ఇం. . క . | . ఎంత జూ చి | నా. . . . . ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ;పాపప పామ గరిగ పాపా | పాద సదపపా | పదపమగరీ ‖ | |
| | . ఉల్లములో యెం. చనెం. చ | ఉద్యో. గ. ము | లే. . పె . . క్కు ‖ | |
| | ;గాపమాగ గ రి మగగరి స ని | ధా - సారి మగగా | పా ; ; పా ‖ | |
| | . బల్లక ట్టుదం. చ. దం. చ . | . పోగులై . . | న . . ట్లు . ‖ | |
| 1) | ;మాగ ప దాసి సాసిసాసా | సరీసా , సా | సాసని దప పాదస ‖ | |
| | . బల్లెదు నిహరి నిఆత్మ | భా . విం . చు | టొక. టే. . . . ‖ | |
| 2) | దప - మాగ ప దాససాససాసా | స రీసా , సా | స రిసని దపదా ‖ | |
| | . . బల్లెదు నిహరి నిఆత్మ | భా. విం చు | టొ. క . టే. . ‖ | |
| | ;దా రిస రీససని దపాదా | ;ద స నిద పా | పని దపమగరీ ‖ | |
| | . ముల్లుముం. టను. తీ. సి | .సుఖ. మున | నుం . డి. న . ట్లు ‖ | |
| | ;దా రిస రీసస నిదపాదా | ;ద స నిద పా | ద పమగరిగపా ‖ | |
| | . ముల్లుముం. టను. తీ. సి | .సుఖ. మున | నుం . డి . న. ట్లు ‖ | ---- ఇంతే ఇంతే‖ |
| చ‖ | ;గ పప పపా మగరిగపా పా | గపాదపాపా | పదదపమ గరీ ‖ | |
| | . ఆ. నిన సంసా . ర. మున | అలయిక లే | పె. . . క్కు . . ‖ | |
| | ;గా పమగారిగా రిససా ససని | ధా - సా రి మగగా | పా ; ; పా ‖ | |
| | . చానిపి నిచవి వే. . డితే. | . చప్పనై . . | న . . ట్లు ‖ | |
| | ;గా గ ప ప దసా,స సాసా | ;స రీసా స | స రిసని దపదా ‖ | |
| | . ఫ్లూ నిహరి నిచే.తులార | . ఫ్లూ. జించు | టొ. క టే. . . ‖ | |
| | ;దా రిస సరిసా స నిద పదా | ద సనిదపాపా | ద పమగ రిగపా ‖ | |
| | .నూ నెకొలిచికుంచ . ము. . | నుసి. కిలిన | ట్లు . . . . . . ‖ | ---- ఇంతే ఇంతే‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | గపాపా ,పపపా మగరిగపా | పాద సదపపా | పదదప మగరీ ‖ | |
| | వెనక . తలచుకొం . . టే | విజ్ఞా . . నము | లే . . . పె . క్కు ‖ | |
| | గపామగాగాగరి గరిసనిధా | ;సారి <u>మగగా</u> | పా ; ; పా ‖ | |
| | తిన తిన వేమె . ల్ల . . . | . తీ . పై . . . | న . . ట్లు ‖ | |
| 1) | గగాపా, దాసా ,ససాసా | ;సరీ స సా | సాస ని దప <u>పాదస</u> ‖ | |
| | చన వై శ్రీ వేంకటేశు | . శరణను | టొక్క . టే . . . . ‖ | |
| 2)దప- | గగాపాదసా ,ససాసా | ;సరీ స సా | సాస ని దపదా ‖ | |
| | . . చన వై శ్రీ వేంకటేశు | . శరణను | టొక్క . టే . . ‖ | |
| | ;దరీసరీసాసనిదపదా | ;సానిపా, | దపమగరిగపా ‖ | |
| | ,పనివడిచెఱ . కు .న | .పండుపం . | డి . . . న . ట్లు ‖ | ----ఇంతే ఇంతే‖ |

## 5. ఇది కల్లయన రాదు

15 వ.మే. మాయామాళవగౌళ రాగం, ఆది తాళం (తిశ్రగతి)

స రి గ మ ప ద ని స / స ని ద ప మ గ రి స

శు.రి / అం.గాం / శు.మ / ప / శు.ధై / కా.ని

ప|| ఇది కల్లయన రాదు ఇది నిశ్చయింప రాదు
మదిలోన కొలువగా ప్రత్యక్ష మయ్యేవు

చ|| ఎదలోన నుండుదువని వేదాలు చెప్పగా
వెదకి ధ్యానము సేతు వెస కనుగొంటలేదు
చెదరక నందే మరి జీవుడును ఉన్నడండురు
పదిలముగా చూతును భావించరాదు

చ|| అంతటా ఉందువని ప్రహ్లాదుడు చెప్పెననగా
చింతించి పట్టదలతును చేతికి చిక్కుట లేదు
సంత తజ్ఞానాన నీసాకారము ఉన్నందురు
మంతనాన పిల్తును ఒకమాట వినబడదు

చ|| రవిలో ఉందువని సురలు నిన్ను కొలువగా
తవిలి పూజించే నంటే దగ్గర వచ్చుట లేదు
ఇవల శ్రీ వేంకటాద్రి నిర వై నీ వున్నాడవు
తివిరి సేవించితిమి దిష్టమాయ మాకు

## భావము

వేంకటేశా! నేను నిన్ను శ్రద్ధగా కొలిస్తే నా ఎదుట నువ్వు ప్రత్యక్షమవుతున్నావు.ఇది అబద్ధం అని చెప్ప లేకపోతున్నాను. అలా అని ఇది నిజమని నిశ్చయము చేయలేకపోతున్నాను.

ఇన్ని వేదాలు చెప్పగా వాటి మాట నమ్మి నా మనసులో నీవుంటావని నిన్నువెతికి చూడాలని ధ్యానం చేస్తున్నాను. కానీ వేంకటేశ!ఎప్పుడు ధ్యానం చేసినా వెంటనే నా హృదయంలో నువ్వు కనపడటం లేదు.

ఇంకో సందేహం అయ్యా! జీవుడు కూడా(దేహం మేరకే పరిమితమై అదే నేనని తాదాత్మ్యం చెందిన ఆత్మచైతన్యం) హృదయం లోనే ఉన్నాడని చెప్తారు. నేను జాగ్రత్తగా అంతర్ దృష్టితో జీవుని కొరకు వెతికాను. నా భావనకు అందటం లేదు.

నువ్వు అన్నిచోట్ల ఉన్నావని ప్రహ్లాదుడు చెప్పాడని ప్రతి చోటా నీ రూపాన్ని ధ్యానించి నిన్ను పట్టుకోవాలి అనుకుంటున్నాను. కానీ నా చేతికి నువ్వు చిక్కటం లేదు.

నూనెధారవంటి నిరంతర జ్ఞానసాధనలో నీరూపం కనబడుతుందని చెబుతారుకదా! అలా కూడా ప్రయత్నించాను. నా ఏకాంత ధ్యానంలో నీ నామాన్ని పదేపదే జపించాను .కానీ ప్రియమైన నీ మాట నాకు వినపడదు . వేంకటేశ! నువ్వు సూర్యుడిలో ఉన్నావని దేవతలు కొలిచారని నేను కూడా ఆసక్తితో పూజిద్దాము అనుకొంటే నా మనసు స్థిరంగా నీ దగ్గరకి రావటం లేదు.

స్వామీ ! నాకు ఒక ఉపాయం తోచింది. నువ్వు వాటన్నింటి కంటే- ఇవతల ఈ భూలోకంలో శ్రీ వేంకటాద్రిని నీ స్థానంగా చేసుకుని చక్కగా పరిపాలిస్తూ మాకు కనబడుతున్నావ్. ఇక ఇప్పటివరకు నేనుచెప్పిన సాధనలు ఎందుకయ్యా?హాయిగాకళ్ళఎదుట కనపడుతున్న నిన్ను ప్రయత్న పూర్వకంగా చూస్తూ సేవించుకుంటున్నాము.మా జన్మ ధన్యమైంది.

| మాయామాళవగౌళ రాగం | ఇది కల్లయిన రాదు | ఆది తాళం (త్రిస్రగతి) |
|---|---|---|
| ప\|\|1) గమ పదప మగమ గరిసా | సరి గా, గ | గ రి గ మా మ \|\| |
| ఇది క.. ల్లయన రా.దు | ఇది ని.శ్చ | యిం.ప రా దు \|\| |
| నిదపమ పదనిస రి సా, | రిస నిద పమ | పా మ గ మా \|\| |
| మది లో. న. కొ లు వ గా. | ప్ర. త్య. క్ష. | మ య్యే. వు \|\| |
| 2) గమ పదప మగమ గరిగరి | రి రి సా ; | ; ; ; \|\| |
| ఇది క.. ల్లయన రా... | దు. . . | . . . \|\| |
| స రి గా, గ మా మ మా ద | ప మ గా ; | ; ; ; \|\| |
| ఇ ది ని. శ్చ యింప రా . | దు . . . | . . . \|\| |
| చ\|\| ;గ గ మా <u>గామగ</u> రి స స స | సా గ రి స ని̣ | సా <u>రిగ</u> గా, \|\| |
| . ఎ ద లో నుం.. డుదు వ ని | వే దా . లు . | చె ప్ప . గా . \|\| |
| సరి గరి గ మమ మామ దప | మ గ రి సా రి | గ గ మా ; \|\| |
| వెద కిధ్యా . న ము సే తు వెస | క ను గొం. ట | లే . దు . \|\| |
| ; దప మగ మా పా దప | పాద <u>పదనిసాని</u> | దప దమ ప ప \|\| |
| . చెద ర క అందే మరి | జీవుడును . ఉ | న్నా . డం . దురు \|\| |
| ద ద ద ద దా పా ద దపమ | గమ పా, ద | పమ గరి గా \|\| |
| ప ది లముగా చూతును . . | భా . విం .చ | రా . . . దు \|\| -- ఇది కల్ల \|\| |

| | | | | |
|---|---|---|---|---|
| చ॥ | గా గ మప గమ గరి ససా | రిగరి ససా | సరిగరిగా | ॥ |
| | అంత టా. ఉం. దువ ని ప్ర | హ్లా. దు డు చె | ప్పె. ననగా | ॥ |
| | ప మ గా,రిగగ మమమమ | గా రిస సరి | గ గ మా మా | ॥ |
| | చిం. తించి పట్ట దలతును | చేతి కిచి. | క్కుటలే దు | ॥ |
| | పామ గమా పాద మ పా | పదని దదమ | పదపా పప | ॥ |
| | సంత తజ్ఞా నా. నీ . | సా. కారము ఉ | . న్నదం దురు | ॥ |
| | దా దదాద పాప దపమ | గమపా, ద | పమగరిగా | ॥ |
| | మంత నాన పి ల్తును... | ఒక మా. ట | విన బడదు | ॥ ------- ఇది కల్ల ॥ |
| చ॥ | గగమా; గమగ రిసా | రిగరి సాని | సరి గగా ; | ॥ |
| | రవిలో. ఉం. దు వని | సురలు నిన్ను | కొలువగా . | ॥ |
| | పమగరి సరి గామా మా | గమగరిసరి | గగమా ; | ॥ |
| | తవి రిఫ్రూజిం. చేనంటే | దగ్గర వచ్చుట | లే. దు . | ॥ |
| | పపప మగమ పాప దమప | పదని పదమ | పా పా దప | ॥ |
| | ఇవల శ్రీ . . వేంకటా. ద్రి | నిరవై..నీ | వున్నాడవు | ॥ |
| | దదద దా, పా దపమా | గామపాద | పమగరిగా | ॥ |
| | తివిరిసే. వించి తిమి | ది ష్టమాయ | మా.కు . . | ॥ ------- ఇది కల్ల ॥ |

# ౮. ఇదివో తెరమరగు

వసంత రాగం(17వ.మే. సూర్యకాంత జన్యం) ఆది తాళం

ఆ:-స గ మ ద ని సే / అ:-సే ని ద మ గ రి స

శు.రి/అం.గా/శు.మ/చ.ధై/కా.ని

ప|| ఇదివో తెరమరగు ఇహపరములకును
వెదకి కన్నమీద విచారమేల

చ|| హరి కుక్షి గతమె అఖిల లోకములెల్ల
నరకము స్వర్గమన్న నయమెంచ నేలా
ఇరవైయుండినచో నే ఇటుహరిదాసుడైతే
పరమపదమదే భ్రమయగ నేలా

చ|| అందరిలోపల హరి అంతరాత్ముడై యుండ
ఇందును నర సురలని ఎంచగ నేలా
అందిన మనసులో హరిభక్తి కలిగిన
అందునే మోక్షము తప్పదు అనుమానమేలా

చ|| ఘటన శ్రీ వేంకటేశు కల్పితములై జన్మములు
ఇటు సుఖ దుఖములు ఎంచు కొంట నేలా
సట లేక నాతని శరణము చొచ్చితేనే
పటు జీవన్ముక్తి అదే పలు మాటలేలా

## భావము

అయ్యలారా ఇహపరములను నివారించ ఉపాయమును వెదకి కనుగొనెదము. మీకు విచారమెందులకు ?

సమస్త లోకములు శ్రీహరి ఉదరములోనే వున్నవి. ఇక స్వర్గము, నరకము అనే తారతమ్యము ఎందుకు? స్థిరముగా (యిరవై) వుండి హరిదాసుడైతే చాలదా ! ఇంకా పరమపదము కావాలనే భ్రాంతి ఎందులకు?

అందరిలోనూ ఆ శ్రీ హరి అంతరాత్ముడుగా వుండగా, ఇంకా దేవతలని, రాక్షసులని ఎంచటమేమిటి? మనకందుబాటులో (అందిన)నున్న మనసులో శ్రీహరి పై భక్తి కలిగివుంటే, అందులోనే మోక్షము వుండుననుటలో సందేహమెందుకు ? (అనుమానమేలా)

జరిగే సంఘటనలు ఈ జన్మములు అన్నీ శ్రీ వేంకటేశ్వరుని కల్పితములేకదా! అందు సుఖములని, దుఃఖములని ఎంచుకోవడం దేనికి ? వేరు ఆలోచన లేక(సటలేక) ఆతని శరణు జొచ్చితే, అదే జీవన్ముక్తి. ఇంకా అనేక(పలు) మాటలెందుకు?

వసంత రాగం

# ఇదివో తెరమరగు

ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప‖ | సాసని దామా ; గమా గరీ | సా- స మా గ మా | దామా గమదని ‖ | |
| | ఇ దివో . . . తెర మర | గు ఇ హ ప ర | ముల కు . ను . ‖ | |
| | | | | |
| | సాసని దని నిదమా గమాగరీ | సా- సమాగమా | దా మా దా దా ‖ | |
| | ఇ ది . వో . . . . తెరమర | గు ఇ హ ప ర | ము ల కు ను ‖ | |
| | ; సమామ గమదామా దని సా | సా స ని గరి సా | సనిదమ గమదని ‖ | |
| | . వె ద కి క . . న్న మీ. ద | వి చా . . . ర | మే . . . లా . . . ‖ | ---- ఇదివో ‖ |
| | | | | |
| చ‖ | ; మదా దాద దాసని దమదా | ససాస సనిదా | మమామ గరిసా ‖ | |
| | . హరి కుక్ష గ త . మె. . | అఖిల లో . . | క ములె . . ల్ల ‖ | |
| | ; సమాగరీ సాస సా, సా | ; గమా దామ | దనిసా సనిదా ‖ | |
| | . నర కము స్వర్గ మ. న్న | . నయ మెంచ | నే . . లా . . ‖ | |
| మా- | దనీ మదా ని సా సరీ సా | స సా స గా గా | గామగ రీ సా ‖ | |
| . | ఇర వైయుండిన చో. నే | ఇ టు హ రి దా | సు డై . తే . ‖ | |
| | ; స రీ స సాసాస ని దమ దా | ; ససా స స ని | దనిదమ గమదని ‖ | |
| | . ప ర మ పదము . అ . దే | . భ్రమ యగ . | నే . . . లా . . . ‖ | ---- ఇదివో ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ\|\| | ;, దా దదాదా సని దమదా | సాసా సనిద మా | మగ దమ గ రి సా \|\| | |
| | .. అందరిలో . . ప . ల | హరి అం.త రా | త్మ. డై .. యుండ \|\| | |
| | ; సమా గరీ ససా సస రిసా | ; గమా దమా | దనిసా సనిదా \|\| | |
| | . ఇం. దును నర సుర లని | . యెం. చ గ | నే . . . . లా \|\| | |
| | మా- దనీ మదా సాసా రీసా | ససా సగాగా | మగరీ రీ సా \|\| | |
| | . అం. ది న మన సులో | హరి భ . క్తి | క .లి గి న \|\| | |
| (a) | ; సా రిసా, సాస నిదమ దద | ; స స ని నిదమ | మ గదమగరి సా \|\| | (b) మగమా గమ దని \|\| |
| | . అందునే . మోక్షముత.ప్పదు | . అనుమా . న . | మే . . . . . లా \|\| | మే . . లా. . . \|\| |
| | | | | ---- ఇదివో \|\| |

| | | | | |
|---|---|---|---|---|
| చ\|\| | ; మదాద దా దాసని దమదా | సా సనిదా మా | మగ దమ గరి సా \|\| | |
| | . ఘటన శ్రీ వేంక . టే . శు | క ల్పిత. మై | జ . న్మ. ము. లు \|\| | |
| | ; సమా గరీ సాసా రిగ రిస | సా-; గామ దామ | దనిసా సనిదా \|\| | |
| | . ఇటు సుఖ దుఃఖ ము. లు . | . . ఎంచుకొంట | నే . . లా . . \|\| | |
| మా- | దనీ మాద సా, ససె ససా | స గా గా, గా | మగరీ రిరిసా \|\| | |
| . | సట లేక నా. తని శర | ణము చా. చ్చి | తే . . నే . . \|\| | |
| (a) | ; సరీ సాస సానిద దమదా | ; స సని దామ | మగ దమ గరిసా \|\| | (b) మగమా గమ దని \|\| |
| | . పటు జీవ న్ముక్తి . అ . దే | . ప లు . మాట | లే . . . లా . . \|\| | లే . . లా . . . \|\| |
| | | | | ---- ఇదివో \|\| |

## 7. ఇందుకుగా కోపించనేల

సైంధవి రాగం, 22వ.మే.ఖరహరప్రియ జన్యం, ఆది తాళం

శు.రి / సా.గాం / శు.మ / చ.ధై / కై.ని

ప॥ ఇందుకుగా కోపించనేల నా
కు ముందుగల కోపమల్లె ముగిసెను పోరా

చ॥ పొలతి నీమోవి పండు ఫుల్లనో తీపో
కొలదర నీకేల అందుకోర చింత

చ॥ వేలివెట్టే వెందుకే వెరపాయనా నీకు
వలపు గంపలలో అమ్మవచ్చితిన నేను

చ॥ వెలది శ్రీ వేంకటేశ విభుడను నేను అ
న్ని కనుగొంటి నింతనేమి కడమాయెరా

## భావము

పెదతిరుమలయ్య చెప్పిన ఈ సరస కీర్తన నాయికా నాయకుల సంవాదము.

జాగ్రత్తగా పరికించిన వారికి మాత్రమే ఇది అర్థమవుతుంది. సంవాదానికి నాయకుడే శ్రీకారం చుడుతూ "ఇందుకొఱకు నీకు కోపించనేల" అని ప్రశ్నించాడు. దానికామె "నాకు ముందుగల కోపమంతా ముగిసింది, పోరా!" అన్నది. "ఓ తరుణీ! ఈ నీ కుచములు కొనవాండ్లు "కొనతేలియున్నవి" అనినాడతను. దానికామె "నీకింత గర్వములేలరా? అందుకు నీకేమీ పోదురా" అన్నది. అతగాడు "అదికాదే,జక్కవ పిట్టల నమ్ముతావేమోనని అడిగానే" అన్నాడు కొంటెగా ఆమె వక్షోజములను చూస్తూ. దానికామె "ఓరీ! నీ చతురత మానవా? మేము అంగడిలో పిట్టలనమ్మేవాళ్ళమటరా?" అన్నది. అతడు చిలిపిగా "ఓ పొలతీ! నీ పెదవులనే పండ్లు ఫుల్లనా? తియ్యనా?" అన్నాడు. దానికామె "ఓరీ! వాటి గురించి నీకు దిగులెందుకురా?" అన్నది. అతడు డాంబికంగా "వెలచెప్పవే నీకుఅందుకేమి భయము?" అన్నాడు. దానికామె "నేనేమన్నా వలపు గంపలతో అమ్మవచ్చానాయేమిరా" అన్నది. అతడు "ఓ వనితా! నా కౌగిలివదలవద్దే" అని ప్రాధేయపడ్డాడు. దానికామె తనిసితిమి (తృప్తిచెంది) ఇద్దరము,అందుచే మనిద్దరికీ తగులాయెను" అన్నది. అతడు "వినవే, నేను శ్రీవేంకటేశుడను" అన్నాడు. ఆమె "నేను అన్నీ చూశాను. ఇక యేమీ లోటులేదురా" అని సంవాదము ముగించినది.

★ కమ్మర - మరల ★ పొలతి - యువతి

సైంధవి రాగం

# ఇందుకుగా కోపించనేల

ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప‖1) ;, | సా ప మా పా; మమగరి | సా రీగా మా | రిమగగ రీ సని̣ | ‖ |
| | .. ఇందుకు గా. కో . . . | . పిం . చ | నే . . . ల నా . | ‖ |
| | ధ̣ని̣ సా రి గమా పానిదప మ*గ మ | ; రి గా మ పా | మగరిప మరిగస | ‖ |
| | . కు ముందుగల కోప . . మె . ల్ల | . ము గి సె ను | పో . . . రా . . . | ‖ |
| 2) ;, | సా ప మా పదనిదప మమగ | రిస రీగా మా | రిమగగా రీ స ని̣ | ‖ |
| | .. ఇందుకు గా . . . . కో . . | . . పిం . చ | నే . . . ల నా . | ‖ |
| | ధ̣ని̣ సా రి గమా పానిదప మ*గ మ | ; రి గా మ పా | మగరిప మరిగస | ‖ |
| | . కు ముందుగల కోప . . మె . ల్ల | . ము గి సె ను | పో . . . రా . . . | ‖ |
| చ‖1) ; | సపాపపా మ*గ పమ గరి గస | ; రిగా మరీగసా | గరిగ మా, మా | ‖ |
| . | పొలతినీ మో . వి . పం . డు . | . పు ల్ల నో . . . | తీ . . పో . | ‖ |
| ; | రిగామపా పా నిదప మ*గా | ; రి గా మాప | మ*గరిప మరిగస | ‖ |
| . | కొల ద ర నీ కే . . ల . | . అందుకోర | చిం . . . త . . . | ‖ ---- ఇందుకుగా |
| చ‖2) ; | సపపా నిప మ*గపమ గరిగస | ; రిగ మ రిగ స | గరీగమా మా | ‖ |
| . | వెలివె ట్టే . వెం. దు . కే . . . | . వెర . పా య | నా . . నీ కు | ‖ |
| ; | రిగామపా పా నిదప మగమా | ; రీగ మాప | మ*గపమ గరి గస | ‖ |
| . | వలపు గం ప ల . . లో . . . | . అమ్మ వచ్చి | తి . న . నే . ను . | ‖ ---- ఇందుకుగా |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖3) ; | సపపా నిప మగ* పమ గరి గస | ; రిగమ రి గస | గరీగ మా మా | ‖ |
| . | వెలది శ్రీ . వేం . కే . టే . శ . | . వి భు . డ ను . | నే . . ను అ | ‖ |
| మా+ | రిగామాప పా నిదప మగమ | ; రిగా మా ప | మగరి మగ రిగస | ‖ |
| న్ని | కనుగొంటి నింత . . నే . మి | . క డ మాయే | రా . . . . . . . . | ‖ ---- ఇందుకుగా |

## 8. ఇందులో నే నెవ్వరిబోలుదు

పహాడి రాగం (హిందూస్తానీ రాగం)   ఆది తాళం
ఆ:- పదసరిగపదసే / అ:- సేనిదపమగరిస
చ.రి / అం.గాం / ప / చ.ధై / కా.ని/కై.ని.

ప|| ఇందులో నే నెవ్వరి బోలుదు
అంది నీవాడ నేననుకొంటి జుమ్మీ

చ|| జలజనాభ నీ శరణను వారలు
అలనారద సనకాదులు
కెలన మరియు నీ కింకర వర్తులు
తెలిసి బ్రహ్మాది దేవతలు

చ|| నోరార హరిని నుతించు వారలు
చేరువ నుండేటి శేషాదులు
ధారుణిలో నీ దాసానుదాసులు
మారుతి ముఖ్యులు మహామహులు

చ|| బడి నీ చే ముక్తి బడసిన వారలు
సుడిగొను మునిజన శుకాదులు
కడగిన శ్రీ వేంకటపతి నీవే
తడవి నన్ను దయదలచు మీ

## భావము

ఓ దేవా ఈ క్రిందివారిలో నే నేవ్వరిబోలియున్నానో తెలుపుము ప్రభూ! అంది(స్థిరపడి) ఇంతవరకు నేను నీవాడినే అని అనుకొం టున్నాను సుమా!

ఓ జలజనాభా ! ఆనాటి నారదుడు, సనక సనందనాది ఋషులు దిక్కు నీవే అన్నారు. వారు నీ శరణాగతులు. మరియు తెలిసిన (విఖ్యాతులైన) బ్రహ్మాది దేవతలు నీ కింకర వర్తులు (భృత్యులు) వీరంతా ఆవిధముగా నీ శరణాగతులై నిశ్చింతగానున్నారు.

ఓ శ్రీహరీ ! ఆదిశేషుడు నీ చేరువనే వుండి నీకు పానుపువలె సేవించుచు నోరార(వేయి నోళ్ళతో) నిన్ను కీర్తించుచు నీవాడై నాడు. ఆంజనేయుడు,మొదలైన మహామహులు ఈ భూమిపై నీ దాస్యమును తలించే మార్గము గా నెంచుకొన్నారు. వారంతా నీ దాసానుదాసులుగావుండి నీ భక్తులకు ఎన్నో ఉపకారాలు చేస్తున్నారు.

ఓ పరమ పురుషా! శుకమహర్షి, భారతము వ్రాసిన తన తండ్రి వ్యాసునివలె తను కూడా భాగవతము వినిపించి, బడి (శీఘ్రముగా) నీచే ముక్తిని బడసిన వాడు. వారంతా సుడిగొని (చుట్టుకొని) నీ వద్దనే వుండే జీవన్ముక్తులు. ఓ శ్రీవేం కటేశ్వరా నీవే నన్ను కడగి (యత్నించి) తడవి(గ్రహించి) దయ తలచవయ్యా.! ఎందుకంటే నేను నీవాడను తండ్రీ !

పహాడి రాగం

# ఇందులోన నేనెవ్వరిబోలుదు

ఆదితాళం

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ 1) | ; , మా గ రి సా , రిగరి సధసప | ; గ ప ధ సా | రిగప మ గ గా గా ‖ | |
| | . ఇం దు లో . న . . నే . . . | . నె . వ్వ రి | బో . . . . లు దు ‖ | |
| | ; దా సా , స రి గ మ మా ; మా | మ నీ నిదాప మ గా | రి స రిగరి సధాస ధ స ‖ | |
| | . అం ది .. నీ . . . వా . డ | నే . . . . న ను | కొం. టి . . జ . . మ్మి . ‖ | |
| 2) | ఫా - రిగప మ గ రి సా , రిగరి ధసరిస | ధ ప - గ ఫా ధ సా | రిగప మగ గా గా ‖ | |
| | . ఇం . . దు . లో . . న . . నే . . . | . . నె . వ్వ రి | బో . . . లు దు ‖ | |
| | ; ధా సా సరిగమ మా ; మా | మ నీ నిదాప మ గా | రి స రిగరి సధాస ధప ‖ | |
| | . అంది నీ . . . వా డ | నే . . . . న ను | కొం . టి . జ . మ్మి . ‖ | |
| చ‖ | ; స రి గ గ ప పా పా పా ; | , గ - గ పా ద దా | ప ద రిసని ద ప పా ‖ | |
| | . జ ల జ నా . భ నీ . | . శ ర ణ ను | వా . . . ర . లు ‖ | |
| | ; మ మా మా , మా మా మ మా | గ మ ద ని ద ప మ గ | రి స రిపమ మ గ గా ‖ | |
| | . అ ల నా ర ద స న | కా . . . . . . . | దు . లు . . . . . ‖ | |
| 1) | ; మ గా గ రి స రిగరి స ధ సా ; | ; , ప ధ స రి | రి గ ప మ గా గా ‖ | |
| | . కె ల న మ . రి . . యు నీ . . | కిం . క ర | వ . . . ర్తు లు ‖ | |
| 2) | ; మ గా గ రి స రిగరి స ధ సా ; | ధ ప - ప దా స రి | రి గ ప మ గా గా ‖ | |
| | , కె ల న మ . రి . . యు . నీ . . . . | . . కిం . క ర | వ . . . ర్తు లు ‖ | |
| | ; ధ సా రి గా మా ; మా ; | మా - గ మ ద ని ద ప | మా గా రి స రిగరి ‖ | స ధ |
| | . తె లి సి న బ్ర . హ్మ . | ది దే . . . . . | వ త లు . . . ‖ | . . --- ఇందులోన ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ\|\| | ;సరీగ పాపాపాపాపా | పగ-గ పద దాదా | పద నీసేని దపపా | \|\| |
| | ,నో. రా. రహరి ని | ను. నుతిం.. చు | వా. . . . ర. లు | \|\| |
| | ;,మామమామా,మా,మగ | గస-స గమదదప | మమగాగాగా | \|\| |
| | . .చేరువ నుం డే టి . | . . శే. . . . . | షా. . దులు | \|\| |
| | ;మాగ రిస సా సరిగరి సధ సఫ | ;గ ఫా ధా స | రి గపమ గా గా | \|\| |
| | ,ధా . రు. ణి లో. . . నీ. . . | . దా. సాను | దా. . . సులు | \|\| |
| | ;ధ సారి గామా ;మా మా | మాగమ పదసేని నిదపా | మాగా రిసరీ | \|\| |
| | ,మా. రుతి ము. ఖ్యులు | మహా. . . . . . . . | మహు లు. . | \|\| -----ఇందులోన\|\| |
| చ\|\| | ;సరీగపా పా; పా పా | ;గపాదదా | పద నీసేని ద పపా | \|\| |
| | .బడినీ. చే. ముక్తి | ,బడసిన | వా. . . . . రలు | \|\| |
| | మా-మమామమా ;ధసా రి గాపమ | మా-సా గ మ దనిదప | మమగాగాగా | \|\| |
| | . సుడి గొను .మునిజన . . . | . శుకా. . . . . | . . . దులు | \|\| |
| | ;మగా రిస రీ సరిగరి సధసఫ | ;ఫధా సరీ | గపదప మమగా | \|\| |
| | . క డ గి. న శ్రీ. . . వేం. . . | ,కటపతి | నీ. . . వే. . | \|\| |
| | ;ధసారి సరిగమ ; మామామా | మమదనిదపమ గ | రీగమ గరిసధసఫ | \|\| |
| | .తడవి న. . . . న్నదయ | ద. ల. . . చు. | మీ. . . . . . . . | \|\| ----ఇందులోన\|\| |

# ౯. ఇదేచాలదా మమ్ము

అఠాణ రాగం(౨౯వ.మే.ధీర శంకరాభరణ జన్యం) / ఆది తాళం

ఆ:- స రి మ ప ని సఁ / అ:- సఁ ని ప దా ప మ గ మ రి స

చ.రి / శు.మ / ప / కై.ని / చ.ధై / అం.గా

ప|| ఇదే చాలదా మమ్ము నీడేర్చను
అదన ఎవ్వడెరుగు అటమీది పనులు

చ|| ఇట్టే పంచ సంస్కారాలు ఎచ్చోటో నుండినాను
పట్టైన వారే మాకు ప్రమాణము
మట్టుగ నీ రూపనామము లెందు నుండినాను
కట్టకడవారైన ఘన పుణ్యులు

చ|| పలుక వైష్ణవ వేషభాష లెందు నుండి నాను
వలనుగ మాకు సహవాస యోగ్యులే
తలకొన్న దాసానుదాస్య మెందు నుండి నాను
అల కర్మదూరులైన అంతరంగులు

చ|| ఎక్కువ సంకీర్తన మెచ్చోట నుండినాను
అక్కడ పరమ పద మది భాగ్యము
చక్కగా వేదశాస్త్ర సమ్మతము నిదియే
పక్కన శ్రీవేంకటేశు పరమార్థము నిదె .

## భావము

అయ్యలారా! మమ్ము తరింపచేయడానికి శ్రీహరినామము (ఇదె) చాలదా? పైలోకంలో జరిగే సంగతులు (మీది పనులు) ఎవ్వరికి తెలియును?

వైష్ణవం స్వీకరించేటపుడు జరిగే ఐదు సంస్కారాలు( పంచ సంస్కారాలు) స్వీకరించిన (పట్టిన)ఆ వైష్ణువుల పనులే మాకునూ ప్రమాణము.

స్వామీ! నీ రూప నామములు యెక్కడ స్మరింపబడతాయో, అక్కడి వారు కడ జాతివారైనా ఘనమైన పుణ్యాత్ములే.

చెప్పాలంటే(పలుక) వైష్ణువుల వేష భాషలు ఎక్కడ ఎలావున్నా వారందరూ మాకు సహవాసము చేయదగినవారే.

కర్మను విసర్జించి (దూరులు) శ్రీహరి నామస్మరణకు పూనుకొన్న (తలకొన్న) వారు ఎక్కడనున్నా వారు మాకు ఆంతరంగికులే.

అధికముగా (యెక్కువ) శ్రీహరి సంకీర్తన ఎక్కడ జరుగుతుందో ఆ ప్రదేశము (అక్కడ) మాకు పరమపదభాగ్యము (వైకుంఠమే).

మాకు వేదమునకు శాస్త్రమునకు సమ్మతమైన మోక్షము కూడా ఇదియే. ఇదే శ్రీ వేంకటేశ్వరుడు తన దాసానుదాసులకు ఒసగే పరమార్థము కూడా.

| అఠాణ రాగం | ఇదేచాలదా మమ్ము | ఆది తాళం | |
|---|---|---|---|
| ప\|\| ;ప పా మగమ పా దద ప మ పా | ;ద నీ పా , | దపదా పమపా | \|\| |
| 1) .ఇ దే చా . ల దా .. మ . మ్ము | . నీ . డే . | . . . ర్చ . ను | \|\| |
| ;మపాసా, సా సనీ రిస నిదదా | ;ప దా నీ, | రీ సనీ పా ద ద | \|\| |
| .అ ద న . ఎ వ్వ . డె . రు. గు | .అ ట మీ. | ది ప . ను లు . | \|\| |
| 2)పమ-పదప మగమ పాదద ప మ పా | ;దాసని నిపా , | దపదా పమపా | \|\| |
| . . ఇదే. చా . ల దా .. మ . మ్ము | . నీ . . .డే . | . . . ర్చ . ను | \|\| |
| ;మపామరీ సానీ రిస దా | ;ప దా నీ, | రీ సని పా ద ద | \|\| |
| .అ ద న యెవ్వడె రు . గు | .అ ట మీ. | ది ప . ను లు . | \|\| |
| పమ-పపా మగమ పదప - దనీ ప | ; ; ; ; | ; ; ; ; | \|\| |
| ఇదే చా . ల దా .. . . . | . . . . | . . . . | \|\| |
| చ\|\| ;దాద దాద నిద నిని దపదా | ;పదా నీస | నీ రీ సని పా | \|\| |
| . ఇట్టి పంచ సం. స్కా. రా. లు | . ఎ . చ్చోట | నుండి నా . ను | \|\| |
| ;పదా నిపప మరిరిమ సరీస | ;రిమరి మ పా | దప దద పమపా | \|\| |
| . ప . ట్టి . న వా . . . రే . . | . మా . . కు ప్ర | మా. . . ణ . ము | \|\| |
| ;దాని పపమ పసస స ని రిసా | ;రిమరి సాస | సనీరిస నీదా, | \|\| |
| . మట్టుగ నీ . రూ.ప నా . మము | . లెం. దు నుండి | నా. . . ను. . | \|\| |
| ;దా దదాద నీ,దపాదా | ;పదా నీరి | సనీ పద దనీప | \|\| |
| .క ట్టక డ వా . రై. న | . ఘన పుణ్యు | లు . . . . . . | \|\| |
| b) ;దాదదదానీ, దపాదా | ;పదా నీరి | సనీ పద దాసనీ నిప | \|\| |
| .క ట్టకడ వా. రై . న | . ఘన పుణ్యు | లు . . . . . . . | \|\| --- ఇదే \|\| |

| | | | | |
|---|---|---|---|---|
| చ॥ | ; పదానిపా మరి రిమ సరీ సా | ; రీ మ పా ప | దప దద పమపా | ॥ |
| | . పలుకవై ష్ణ . వ . వే . ష | . భా ష లెందు | నుండి . . నా . ను | ॥ |
| | ; ద దా ద దా నిదనీ దపదా | ; ప దా నీ స | నీ రీ సని పా | ॥ |
| | . వ ల నుగ మా . . కు . . | . స హ వా స | యో . గ్య . లే | ॥ |
| | ; మ పా పనిప పస సాని రీస | ; రిమ రి సా స | సని రిస నిదా, | ॥ |
| | . త ల కొ . న్న దా . సాను దాస్య | . మెం . దు నుండి | నా . . . ను . | ॥ |
| | ; ద దా దా ద నిద నిని దపదా | ; పా ద నీ రి | సని పద దనీ ప | ॥ |
| | . అల కర్మ దూ . రు . లై . న | . అం త రం గు | లు . . . . . . . | ॥ - ఇదే ॥ |
| చ॥ | ;, దానిపా మరి రిమా రిసా | ;, రీ మ రి మ | పా ద ద ప మ పా | ॥ |
| | . . ఎక్కువ సం . కీ . ర్తన | . . మె చ్చో . ట | నుండి . నా . ను | ॥ |
| | ; . దాద దా నిదనిని దపదా | ; ప దా నీ రి | సని పద దనీ ప | ॥ |
| | . . అ క్క డ పరమ . ప . ద | . మ ది భా . | గ్య . . . ము . . | ॥ |
| | ; మ పా ని పా సా, ని రీ సా | ; రీ మ రి సా | సాసని రిస నిద | ॥ |
| | . చ . క్క గ వే . ద శాస్త్ర | . స . మ్మ త | ముని . ది . యే . | ॥ |
| | ; దాదద దానిద ని ని దపదా | ; పదానిస రి | సనిపా పద దని | ॥ పా - |
| | . పక్కన శ్రీ వేం . క . టే . శు | . పరమా . . | ర్థము . ని . దె . | ॥ - ఇదే ॥ |

## 10. ఇన్ని సేతలకు

బేహాగ్ రాగం(29వ.మే ధీర శంకరాభరణ జన్యం) ఆది తాళం

ఆ:- స గ మ ప ద ని సే / అ:- సే ని ద ప మ గ మ గ రి స

అం.గా/శు.మ/ప్ర.మ/కా.ని/చ.ధై/శు.మ.(ప్ర.మ,కై.ని అన్యస్వరాలు)

ప|| ఇన్ని సేతలకు ఇదియొకటే
కన్నా మనసిది కానదు గాని

చ|| పాతకకోట్లు భవములు భస్మీ
భూతము సేయగ పొడవు ఒకటే
శ్రీ తరుణీపతి చింత నిజముగా
యేతరి చిత్తంబు ఎఱగదు గాని

చ|| మరణ భయంబులు ముదములు మలినీ
కరణము సేయగ గల దొకటే
హరినామామృతము అందుమీది రతి
నిరతము నాకిది నిలువదు గాని

చ|| కుటిలములును దుర్గుణములును తృ
ణీ కృతములు సేయగ గురుతొకటే
పతియగు వేంకటపతి సేవా రతి
గతియని మతిగని కానదు గాని

## భావము

జీవులు చేసే పాప పుణ్యాలను వారి మనసు గ్రహిస్తూ ఉంటుంది. వారి కళ్ళు చూచినా (కన్నా) మనసు చూడనట్లు ఉపేక్షిస్తూ వుంటుంది. అంతేకానీ మరిఒకటి కాదు. అందుకే అదిచేయించే పనులకు అదే కారణభూతం.

కోట్లాది పాప పుణ్యములే కోట్లాది జన్మలకు కారణ భూతము. అన్నిటినీ నిర్మూలించగలిగినదీ యిది ఒకటి.

ఇవి పోవాలంటే శ్రీకాంతాపతిని ధ్యానించాలి. మరిమనస్సేమో ఆపని చేయదు. కావున చిత్తము శ్రీపతిని యెఱుగునట్లు చేయుట ఒక్కటే మార్గము.

మరణభయములు, మదముతో కూడిన అహంభావములు మాత్రమే మనసును మలినం చేస్తూ ఉంటాయి. అలా కాకుండా జేయగల మందు ఒకటే వున్నది.

అదే హరి నామామృతము. ఆమందు మీద ఆపేక్ష (రతి) కలిగితే గానీ నా మనసు మందుని అనితరము తీసుకోనదు. దానిపై మనసు నిలువ దు. కావున మరణ భయము పోదు.

కుటిలమైన బుద్ధులు దుఃఖములు విస్తరిస్తేనే (తృణీకరిస్తేనే) స్వామి అనుగ్రహం కలుగుతుంది. ఆ కౌటిల్యాలు వదిలిన గుర్తు ఏమిటంటే ఆ స్వామిని నిత్యమూ అదేధ్యానంతో అదే గతియనినమ్మటం. అదిగ్రహించక పోతే పుట్టుకలు, మరణాలు తప్పవు. కావున ఆ శ్రీ వేంకటేశ్వరుని శరణు ఒక్కటే గతియని మనసున తలచి సేవించినవారిని ఉద్ధరించి అన్నిటినీ ఛేదించగల(పరియగు)సమర్ధుడు శ్రీ హరియే.

| బేహాగ్ రాగం | | ఇన్ని సేతలకు | | ఆది తాళం |
|---|---|---|---|---|
| ప‖1) | ; సా సి ని దపామ గా మాగా రిసనా | ; ని సా గ మా | మదపమ గమరిగ | |
| | . ఇన్ని సే . . . . . తల కు . . | . ఇ ది యొ క | టే . . . . . . . | |
| | ; గ మా పా, నీ దా సా సా | ; ని సా ని దా | మదపమ గమపద | |
| | . క . న్నా . . మ న సి ది | . కా . న దు | గా . . . ని . . . | |
| 2) | నిసే-సా సిని దపపా మా గపమగ | రిస ని సా గ మా | పదనిసే , ని దపపా మమగా | |
| | . . . ఇ న్ని సే . . త ల . కు . . | . . ఇ ది యొ క | టే . . . . . . . . . . . | |
| | ; గ మా పా, నీ దా సా సా | ; ని సా ని దా | మదపమ గమపద | నీ |
| | . క . న్నా . . మ న సి ది | . కా . న దు | గా . . . ని . . . | . ఇన్ని సేతలకు ‖ |
| చ‖ | ;, గా గ గా గరిపమ గరిసా | ; ఫ నీ స గా | ; సా గ మ దా | |
| | . . పాత క కో . . . . . . ట్లు | . భ వ ములు | . భ స్మీ . . | |
| | ; దా, ద దా నిదసని దప పా | ; మా పా దా | ప మ గా మ పా , | |
| | . భూ. త ము సే . . . య . గ | . పా డ వు | ఒ . క టే . . | |
| 1) | ; గమా ప నీ నీ ; నీ ని ద | ; సా , స సా | సా సా స స ని ద | |
| | . శ్రీ . తరు ణీ . ప తి . | . చిం . త ని | జము గా . . . | |
| పా- | సనీ సరీ సనినీ , ద దపపా | పరి - రిగామదా | మదపప మమగా | |
| | యే. తలి చి . . . . . త్తం . . | ఋ. ఎఱ గదు | గా . . . ని . . | |
| 2) | ; గమా పనీనీ ; నీ ని ద | ; సా, స సా | మమ గరి రిసనా | |
| | . శ్రీ . తరుణీ. ప తి . | . చిం. త ని | జ . ము. గా. . | |
| | ; నీ, సరీ సనినీ , ద దపపా | పరి రి గా మ దా | మదపమ గమగరి | సా--- |
| | యే . తలి చి . . . . త్తం. . | ఋ . ఎ ఱ గ దు | గా . . . ని . . . | ------ఇన్ని ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ; గగా గగా మమ గరి సా సా | ; ఫ నీ స గా | ; స గా మ దా | ‖ |
| | . మర ణ భ యం. . . బులు | . ముదములు | . మ లి నీ . | ‖ |
| | ; ద దా ద దా నిదసని దపపా | ; పదా పమ గా | మద పప పా; | ‖ |
| | . క ర ణము సే. . . య . గ | . గల దొ. క | టే. . . . . | ‖ |
| | ; గమా ప నీ నీ ; నీ నీ | నిదా- సా స సా | ; సా సా సా | ‖ |
| | . హరి నా . మా. మృత | ము. అందుమీ | . ది ర తి | ‖ |
| | ; ని నీ స రీ సనినీ , దపపా | రీ గా మద పమ | గపమమ గరిసస | ‖ |
| | . నిరతము నా . . . కి . వి | నిలు వ . దు . | గా. . . ని . . . | ‖ ------ఇన్ని ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ; మాపాదా పమమా గా రిసపా నీ | ; ఫా నీ సా | మద పప మమగా | ‖ |
| | . కు టిల ము . . ఖు ను . . . | . దు ర్గు ణ | ము . లు . ను . తృ | ‖ |
| గమ- | దదా దదా దా; దా దా | దప- పద పమ గా | మదపప మమగా | ‖ |
| ణీ. | కృత ములు సే. య గ | . . గురు తో. క | టే . . . . . . . | ‖ |
| | ; గ మా ప నీ నీ ; నీ నిద | సా సా సా - ; | మమగరి సనిసా | ‖ |
| | . ప తి యగు వేం. క ట . | ప తి నే . | వా . . ర . తి | ‖ |
| a) | ; సరీ సని దా పా పా పద మప | రీ- రిగామ దపద | మప దప మమగా | ‖ |
| | . గతి య . ని మ తి గ . ని . | . కా . న దు . | గా . . . ని . . | ‖ |
| b) | ; సరీ సని దా పా పా పద మప | రీ గా మని దా | మద పప మమ గరి | ‖ సా-- |
| | -గతి య . ని మ తి గ . ని . | కా . న . దు | గా . . . ని . . . | ‖ . ----ఇన్ని ‖ |

## 11. ఎట్టు తరించేనో

నళినకాంతి రాగం, ఆది తాళం, 29వ.మే. ధీర శంకరాభరణ జన్యం.
స గ రి మ ప ని సఀ / సఀ ని ప మ గ రి స
అం.గాం / అ.రి / శు.మ / ప / కా.ని

ప|| ఎట్టు తరించేనో ఇందాకాను
దట్టమై యిపుడే తమకించీనీ

చ|| కన్నుల కలికి కాకలు చల్లీ
మన్నన చూపుల మగని పై
వెన్నెల నవ్వులు వెదలు వెట్టీని
పన్నిన మోహాన ప్రాణేశు మీద

చ|| చిలుకల కొలికి చేతులు చాచీ
వెలయ సిగ్గుల విభుని పై
చలి వేడి వూర్పు సారెకు చల్లీని
కలిమి మెరసి కాంతుని మీద

చ|| అలమేలుమంగ ఆయాలు మోపీని
ఎలమి శ్రీ వేంకటేశుని పై
నిలువున ముద్దు నేడే గునిసీనీ
ఇల తన పతి యీతని కూడి

## భావము

మా అలమేలు మంగమ్మ ఇప్పటిదాకా వేంకటేశునిపై తన ఇష్టాన్ని బయట పెట్టకుండా ఎలా సహించిందో ! అలా చేయటానికి ఆమె మనస్సు ఎలా అంగీకరించిందో ఇప్పుడు మాత్రం మోహాన్ని దాచుకోలేక చాలాగట్టిగా మోహప్రదర్శన చేస్తున్నది.

కన్నుల కలికి కాఁకలు చల్లీ  మన్నన చూపుల మగనిపయి తన భర్త అయిన వేంకటేశుని పై ప్రియమైన చూపులను పరచి, తనకన్నులలో అందమైన తాపాలను చల్లుతున్నది.

తన ప్రాణనాథుడు అయిన వేంకటేశునిపై మోహాన్ని అందమైన శృంగారపు బాటలో సమకూర్చుకొని, మా అలమేలు మంగమ్మ వెన్నెలవంటి నవ్వులతో తన ఇష్టాలను స్వామివారికి తెలియజేస్తున్నది.

చిలుకనేత్రాల వంటి అందమైన నేత్రాలుకల మా అలమేలు మంగమ్మ తనభర్త అయిన వేంకటేశుని చూస్తూ సిగ్గులను ప్రదర్శించి తన చేతులను చాచుతున్నది.

చక్కని శరీరపు కాంతితో మెరిసిపోతూ తనప్రియుడైన వేంకటేశుని పై చల్లని మరియు వేడి కలిగిన శ్వాస ను మాటిమాటికీ చల్లుతున్నది.

సంతోషముతో తృప్తితో మా అలమేలు మంగమ్మ శ్రీ వేంకటేశుని పై ఆయనకు ఇష్టమగునట్లుగా ప్రణయ సంబంధమైన నిందలను మోపుతున్నది. ఈ కలియుగవైకుంఠం లో తనభర్త అయిన శ్రీవేంకటేశుని కలిసి మా అలమేలుమంగమ్మ సమృద్ధిగా నేడు ముద్దు గొలుపుచున్నది.

నళినకాంతి రాగం — ఎట్టు తరించేనో — ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప‖1) | ; , సాగ రీమా , గరీమా | ; ప నిప పమమా , | మగరిమగరిసా | ‖ |
| | . ఎ ట్టు తరిం . చెనో | , ఇం . . దా . . . | కా . . . . . ను | ‖ |
| 2) | ; , సాగ రీమా , గరిసరిమ | పా - సే నిప పమమా , | మగరిమగరిసా | ‖ |
| | . ఎ ట్టు తరిం . . చె . నో . | . యిం . . దా . . . | కా . . . . . ను | ‖ |
| | ; , రీమపా ; నీ పా సా | ; నిపామా , | మగరిపమమగరి | ‖ |
| | . దట్టమై . యిప్పుడే | . తమకిం | చీ . . . ని . . . | ‖ సని - ఎట్టు ‖ |
| 3) | సనీ - సాగ రీమ గరిమప నిప ని | నీ - సేనిప మమా, | మగరిమగరిసా | ‖ |
| | . . ఎ ట్టు తరిం . . . చే . నో . | . యిం. దా . . | కా . . . . . ను | ‖ |
| | ; , రీమపా ; ని పా నిసరీ , | ; నిపామా , | మగరిపమమగరి | ‖ సా |
| | . . దట్టమై . యిప్పుడే . . . . | . తమకిం | చీ . . . . ని . . | ‖ . ఎట్టు ‖ |
| చ‖ | ; , పాప పా ; నిపామా , | ; రి పమ మగగ రి | మమగరిసా ; | ‖ |
| | . . కన్నుల . కలికి | . కా . . క . లు . | చ . . . ల్లీ . | ‖ |
| | ; , సాస సాగరిప మ గరిమా | ; రీ మాపా | పానిరిసేనిపా | ‖ |
| | . . మన్న నచూ . . . పు . ల | . మగ ని | పై . . . . . | ‖ |
| | ; , పాని పాసా ; సా సా | ; సగారి మా | మగగా , రిసా | ‖ |
| | . వె న్నెల న వ్వులు | . వెద లువె | ట్టి . . . ని | ‖ |
| | ; , సాససానీపా నిస రీ | ; నిరిసానిపాప | నిపమగ రిమగరి | ‖ |
| | . . పన్నిన మో . హ . . న | . ప్రా . . . ణేశు | మీ . . . ద . . . | ‖ సా--ఎట్టు ‖ |

చ|| ;పపా పపా ; నిపామా , | ;రిపమ మగ గరి | మమగరి సా ; ||
. చిలుకల . కొలికి . | . చే . . తు . లు . | చా . . . చీ . ||
;ససాస నిఫఫాఫా నిసరీ | ;మగరీమా | పానిరి సనిపా ||
. వెలయు సి . . గ్గుల . . | . వి . భుని | పై . . . . . ||
;పపా సనిప సా ; ; సా | ;సగా రిమా | మగరి మగరి సా ||
. చలి వే . డి వ్రా . . ర్చు | . సా . రెకు | చ . . ల్లీ . . ని ||
;సనిగరిసా సనిపాసనిరీ | ;రీరిస నిపపా | నిపమగరి మగరి ||
;క . లి . మిమె . రసి . . | . కాం . . . తుని | మీ . . . . ద . . ||

సా -

. -ఎట్టు ||

చ|| ;ప పాపాప పమనిప పమమా ; | ;రి పమమ గరి | మ గరిసా , సా ||
. అల మేలుమం . . గ . . . | . ఆ . . యా . లు | మో . . పీ ని . ||
;సాసాసా నిఫాసా , సా | ;గ రీమ మా | పాసనిరిసనిప ||
. ఎ ల మిశ్రీ . వేంక | . టే . శు ని | పై . . . . . . ||
;పపా ని పా ; సా ; సా | నిసాగా , రినిసాగారీ | గరి పమగరి సా ||
. నిలువున ము ద్దు | నే . డే . . నే . డేగు | ని . సీ . . . ని ||
;గారీసనిపాపానిసరీ | ;రీరిస నిపపా | ని పమగరి మగరి ||
. ఇలత . న ప తి . . | . యో . . తని | కూ . . . డి . . ||

సా -

. ----------- ఎట్టు ||

## 12. ఎటుల పుట్టించితో

రంజని రాగం(59వ.మే.ధర్మవతి జన్యం) ఖండచాపు తాళం
ఆ:- స రి గ మ ద సే /అ:- సే ని ద మ గ స
చ.రి / సా.గాం / ప్ర.మ / చ.ధై / కా.ని

ప|| ఎటుల పుట్టించితో నీ వెరుగుదువు
ఘటనలన్నియు నీ సంకల్పమే నయ్యా

చ|| చచ్చే వారిని చూచి చావుకు వెరతును గాన
రొచ్చుల సంసారము పై రోతును గానీ
కచ్చుపెట్టి అదియే కాలాచేత పెనగగ
మచ్చికసేయుదుగాని మానలేనయ్యా

చ|| బడలే వారిని జూచి బడల నోపను గాన
విడువని సంపద పై విసిగేను గాని
పెడ వాయక అదియే పెరుగుచు రాగాను
బడి తిరుగుదును గాని పాయలేనయ్యా

చ|| ములిగే వారిని చూచి మునుగనునోడుదు గాన
శిలుగు కోలికలను కోసితిని గాని
కలిమితో శ్రీ వేంకటనాథునీ భక్తి
వెలయ కోరుదును గాని విడువ లేనయ్యా

## భావము

ఓ శ్రీహరీ నన్ను ఎట్లు పుట్టించితివో నీవే యెరుగుదువు. ఈ సృష్టిలో జరిగే సంఘటనలన్నియు నీ సంకల్పములే కదా.

చనిపోయినవారిని చూచి చావుకు భయపడతాను కాని బురదవంటి సంసారము చూసి ఏవగింపు (రోత) చెందను. ఎంతో శ్రమపడి కాళ్ళు చేతులూ ఆడించి పెనుగులాడుతాను కాని దానిని మానటం నా చేత కావడంలేదు తండ్రీ.

బడలిక చెందేవారిని చూసి బడలిక చెందడానికి ఇష్టపడను (వోపను) కాని, నన్ను విడువని సంపదలపై విసుగు పుట్టదు. అంతేకాక విడిచి (పెడవాయ) పెడదామంటే అది పెరుగుతూనే వుంటుంది. పిచ్చిపట్టినట్టు తిరుగాడుతూ ఉంటాను కాని సంపదలను విడువలేక పోతున్నాను.

బాధ పడేవారిని (ములిగేవారి)ని చూచి ములగడానికి భయపడతాను కాని ఛిద్రము చేసే కోలికలతో శ్రమ పడుతూనే వుంటాను. సిరులొలికే శ్రీ వేంకటేశ్వరా నీ భక్తి ఒక్కటి వుంటే చాలు దానితో వర్ధిల్లడానికి కోరుకుంటాను కాని ఆ భక్తిని విడచి బతుక లేనయ్యా!

రంజని రాగం

# ఎటుల పుట్టించితో

ఖండ చాపు తాళం

| | | | | | |
|---|---|---|---|---|---|
| ప‖a) | ; సె సా ని దా ; | మా; గమ గా సా | ; సా రి గా సా | స ని ధా సా ; ; | |
| | . ఎ టు ల పు . | ట్టిం. చి . తో . | . నీ . వె రు | గు . దు వు . . | |
| | ; రి గా మ దా ; | సా సని దమ దా ; | ; ద సా రిగస సా | సని దా సా; సా | |
| | . ఘ ట న ల . | న్ని యు. నీ . . . | . సం . క . . ల్ప | మే. . న . య్యా | |
| b) | ; సె సా ని దమ దా | సని దమ గమ గా సా | ; సారి గమ దమ | గమ గస నిధ సా ; | |
| | . ఎ టు ల పు . . | ట్టిం. . . చి . తో . | . నీ . వె . రు . | గు . దు . . . వు . | |
| | ; రి గా మ దా ; | సా సని దమ దా ; | ; దస రిగ మగ సా | సని దా సా; సా | |
| . | ఘ ట న ల . | న్ని యు. నీ . . . | . సం .క . . . ల్ప | మే. . న . య్యా | |
| చ‖ | ; దా దా; దా | రిస సని దమ దా దా | మద మగ సా సా సా | స ని ధా సా ; సా | |
| | . చచ్చే . వా | రి . ని . చూ. . చి | చా . . వు కు వె ర | తు . ను గా . న | |
| | ; సా రీ గా సా | సని ధస సా రీ ; | ; రీ గా మా దా | దరి సని దమదా | |
| | . రొచ్చుల సం | సా. .ర ముపై. | . రో . తు ను | గా. . . ని . . | |
| | ; సా సె ని దమదా | సా సా సా ; దరి | సా; సా; సా | సె ని దా సెరి <u>సరీ,</u> | |
| | . క చ్చు. పె . ట్టి | అ ది యే . కా. | లా . చే . తా | పె . న గ . గ . . | |
| | ; సా రీ గా సా | , ని దా సా, సా | | | |
| | . మచ్చికసే | . యు దు గా . ని | | | |
| a) | ; సా సె ని దమ దా | స ని దమ గా; సా | b) ; సా సని దమ దా | సని దని దమ గస రిగ | మద- |
| | . మాన . లే . . | న . . . య్యా . . | . మాన . లే . . | న . . . . . య్యా . . . | ఎటుల |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ‖ | ; దదా దా, దమ | దా సస ని దమ దదా | ; మదమ గసా ; | స ని ధా సా; సా | |
| | . బడ లే . వా . | . లి . ని జా . . చి | . బ డ . ల నో . | ప . ను గా . న | |
| | ; స రి గ సా సా | స ని ధా సా రి ; | ; రి గా మా, దా | దరి సని ద మ దా ; | |
| | . విడువ ని సం | ప . ద పై . . . | . వి సి గే . ను | గా . . . ని . . . | |
| | ; దరి సని దమదా | సా సా సా సా సా | ; స రి గ సా ; | సని దా సా రీ రీ | |
| | . పె . డ . వా . . | యక అ ది యే | . పెరు గుచూ. | రా . . గా . ను | |
| a) | ; సరీ <u>గమ</u> దమ గమ | గస నిద సా; సా | ; సా, ని దమదా | సని దమ గా ; ; | |
| | . బడి తి . రు . గు . | దు. ను . గా . ని | . పా . యతే . . | న . . . య్యా . . | |
| b) | ; సరీ గమ దమ గమ | గస నిద సా; సా | ; సా, ని దమదా | సని దనిదమ గసరిగ | ‖ మద |
| | . బడి తి . రు . గు . | దు. ను . గా . ని | . పా . యతే . . | న . . . . . య్యా . . . | ‖ . . ఎటుల ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ; దదా దా, దమ | దరి సని దమ దా దా | ; మద మగ సా స రి | రిస నిధ సా; సా |
| | . ములి గే . వా . | లి . ని . జా . . చి | . ములు . గ ను నో . | డు. దు. గా . న |
| | ; స రి గ సా, స | సని ధా సా సరి ; | ; రి గా మ దా దా | దరి సని దమదా ; |
| | . శిలుగు కో . రి | క . ల ను . . . | . కో . సి తి ని | గా . . . ని . . . |
| | ; సరి <u>సని</u> <u>దమ</u> దా ; | మ దా సా, సా సా | ; సరీ గ సా; | సని దా సా సరీ, |
| | . క . లి . మి . తో . | శ్రీ . వేం . . క ట | . నా . ధు నీ. | భ . . క్తి . . . |
| | ; ససారి గమ దమ | గమగస సనిదా సా | a) ; స సాని దమ దా | స ని దమ గా; |
| | . వెలయ కో . రు . | దు. ను . గా . . ని | . వి డువ లే . . | న . . . య్యా . . |
| b) | ; సా స ని దమదా | స నిదని ద మ గస రిగ | మద | |
| | . వి డువ లే . . | న . . . య్యా . . . . . | . . ఎటుల | |

## 13. ఎందరితో పెనగేను

ముఖారి రాగం (22వ.మే.ఖరహరప్రియ జన్యం) ఆది తాళం (తిస్రగతి)

ఆ:-స రి మ ప ద స / అ:- స ని ద ప మ గ రి స

చ.రి / శు.మ / ప / చ.ధై / సా.గాం (శు.ధై అన్యస్వరం)

ప|| ఎందరితో పెనగేను ఎక్కడని పొరలేను
కందర్ప జనక నీవే గతి గాక మాకు

చ|| నిక్కిన బలవంతాన నేనె గెలిచేనంటేను
ఒక్క పంచేంద్రియములకు ఓప గలనా
తక్కిన సంసార వారధి దాటగలనా మరి
దిక్కుల కర్మ బంధము తెంచివేయగలనా

చ|| పన్నుకొన్న పాయమున పరము సాధించె నంటేను
ఎన్న నీమాయకు ఉత్తరమీయగలనా
వన్నెల నామనసే వంచుకోగలనా మరి
కన్నట్టి ఈ ప్రపంచమే కడవగ గలనా ?

చ|| ఉల్లములో నిన్ను ధ్యానమొగి నేను చేసే నంటేను
తొల్లిటి అజ్ఞానమును తోయ గలనా
ఇల్లిదే శ్రీ వేంకటేశ ఎదుటనే నీకు మొక్కి
బల్లిదుడ నౌదును గాక పందనేను గాగలనా

## భావము

ఓ ప్రభూ ! నే నెంతమందితో తలపడగలను ? నీవు మాకు రక్షకుడివై మా దిక్కు కాకపోతే, మన్మథుని జనకుడా! నేనెక్కడికి పోగలను ?

అంతులేని గర్విష్ఠినై నాకున్న బలముతో నేనే గెలిచేద్దాం అనుకొంటే నాకున్న కళ్ళు,ముక్కు, నాలుక, చెవులు, చర్మం అనే ఐదు ఇంద్రియాలలో ఒక్కదానినన్నా గెలువగాలనా ? వాటి దాడిని సాహించగలనా? మాయతో గూడిన ఈ సంసార సాగరమును దాటే శక్తి నాకున్నదా ? అన్ని దిక్కులా వ్యాపించిన నా కర్మలవలన కలిగిన బంధనములు(తల్లి దండ్రులు, సతీసుతులు, బంధువులు) తెంచుకోగలనా ? తండ్రీ ! నాకది సాధ్యమా ?

వయసున్ననాడు మోక్షం సాధించాలనే ఆలోచనే కలుగలేదు. ఎట్లా కలుగుతుంది? సాటిలేని నీ మాయకు జవాబు చెప్పగల సామర్థ్యం నావద్ద ఏదీ ? రకరకములైన భ్రమలకు లొంగే నా మనసును వంచగలనా? అదినావల్లవుతుందా స్వామీ ?

ఏదో క్రమ క్రమముగా మనస్సు నిగ్రహించి నిన్ను ధ్యానం చేద్దాంలే అనుకొంటే, అనాదిగా వస్తున్న నా ఇదివరకటి అజ్ఞానాన్ని తోసిరాజనగలనా ? శ్రీ వేంకటేశ్వరా! ఇదిగో నీ ఎదుట జేరి నీకు మ్రొక్కగానే అంతులేని బలవంతుణ్ణి అవుదును గాక ! అటువంటి నేను పిరికివాడిని కాగలనా ? ఏ నాటికీ గాను. నేను తప్పక విజేతనవుతాను.

ముఖారి రాగం

# ఎందరితో పెనగేను

ఆది తాళం ( తిస్రగతి )

| | | | | |
|---|---|---|---|---|
| ప‖ | రిమ పదప పమపమ గరిగస | సారి నిధా | సరి మా మా | ‖ |
| | ఎందరితో. పె. న. గే.ను. | ఎక్క డని | పొర లే ను | ‖ |
| | రిమపా,ప పనినిదదమ | పద సరి సని | దప మగ రిస | ‖ |
| | కం. ద .ర్ప. జనక . . . | నీ . వే . గతి | గా. కమా.కు | ‖---ఎందరితో ‖ |
| చ‖ | పప దప పపపమ గరిగస | సరి మా గరి సరి | సని ధ సా సా | ‖ |
| | నిక్కినా. బలవం. తా.న. | నే . నె గెలి చే | నం . . టే ను | ‖ |
| | సారి మామ పని దప దమ | ; పదస రి | సని ద పా, | ‖ |
| | ఒక్క పంచే ద్రియముల కు . | . ఓ. . ప | గల నా . . | ‖ |
| | పానిద దమపా దసాస | ; దస రిస | రి పమ గరి సా | ‖ |
| | తక్కిన సంసార వారధి | . దా. . . ట | గ ల. నా. . . | ‖ (మరి) |
| (a) | దాసరి గరి సరి సని దప | రి మ పదసా,రి | సనిదా దమపా | ‖ |
| | దిక్కులక . ర్మ . బం. ధము | తెంచి వే . . . య | గల . నా. . | ‖ |
| (b) | పనిద పద మ పా ద సా స స | రి మ పదసా ని | దప మగరిసరీ | ‖ |
| | తక్కిన సం . . సార వా ర ధి | తెంచి వే . . య | గల నా . . . . | ‖--- ఎందరితో ‖ |

| | | | |
|---|---|---|---|
| చ॥ నీని నీ ని నినిదా మమమా | పపద సా రి | సనిదా , పాప | |
| పన్ను కొన్న పా. . యమున | పరము సాధిం | చె .నం . టేను | |
| రీమ పదీప పపమా గరిగసా | రిమ ప పామ | పద పద దీమపా; | |
| ఎన్న నీ. . మా. . య.కు. | ఉత్త ర మీయ | గల .నా . . . . | |
| పదసా నిద దమ పద సా ; | దాస రిపమ | గరి గసరీ స స | |
| వ . . న్నెల నా. మనసే . | వంచుకో . . | గల నా. . మరి | |
| దాసారీ సనిద పా దమ | పమపా , పదప | ప – పమగరి గస | |
| కన్నట్టి ఈ.ప్ర పం చ. | మే . . . కడవ | గ గల నా. . . | ---ఎందరితో ॥ |
| చ॥ పా పప దీప పప మ గరిరి | సరి సనినీ ధా | స సాసాస | |
| ఉ ల్లములో. ని . న్ను ధ్యా.న | మొగి నే. . చే | సె నంటేను | |
| సరి మ మ పా పని దీ పదీ మ | ; పదసరి | సని దా దీమ పా | |
| తొ. ల్లి టి అ జ్ఞా. న ము . ను | . తో . . య | గ . ల నా . . | |
| పనిద పదమ పాద సాస | దద సరీ, | రిసరి గారి | |
| ఇల్లిదే శ్రీ . . వేంక టేశ | ఎదుటనే. | నీ.కు మొక్కి | |
| దాసరిగ రీ సనిదాప | పరిమ పదీసా ని | దీప మగరిస | |
| బల్లిదుడ నౌ దునుగాక | పం.ద నే . . ను | గా. గలనా . | --ఎందరితో ॥ |

# 14. ఎన్నడు తెలిసేము

పూర్వి కల్యాణి రాగం (53గమనశ్రమ జన్యం) ఆదితాళం

ఆ:- స రి గ మ ప ద ప సి / అ:-సి ని ద ప మ గ రి స

శు.రి / అం.గాం / ప్ర.మ / చ.ధై / కా.ని

ప|| ఎన్నడు తెలిసేము ఎచ్చరిక ఎపుడో
ఇన్నియు కన్నవే యెఱిగి నెరగ

చ|| నిన్నటి ఆకలి నేడూ నున్నది
కన్నదినంబే కడచనెను
పన్ని నిదుర మాపటికి నున్నదదే
ఎన్నగ రాతిరి ఏందో పోయ

చ|| కాయపు సుఖములు గంపల నున్నవి
పాయమే కైవాలి పండెనదే
యీయెడ సంసారమింటనే ఉన్నది
చేయును నోరును చెనటై నిలిచె

చ|| విడువని జన్మములు వెంటనే వచ్చీ
తడవేటి మోక్షము దవ్వాయ
యెడపక శ్రీ వేంకటేశ నీ మఱుగు
పడిచొచ్చితి నా భారము నీది

# భావము

వేంకటేశా! మాకు ఎప్పటికి తెలుస్తుందయ్యా! మేము జాగ్రత్త పడేది ఎప్పుడు.? మెలుకొనేది ఎప్పుడు? ఇన్ని విషయాలు ( చరణాలలో చెప్పబోవు విషయాలు) అన్నీ చుస్తూవున్నవే. అన్నీ చూస్తూవున్నవే అన్ని తెసినవాడను నేనే, తెలియని వాడను నేనే.

నిన్న పుట్టిన ఆకలి ఈ రోజు కూడా ఉంది. నేను చూస్తున్న రోజు నా ఎదుటే నశిస్తున్నది.
నువ్వు కల్పించిన నిద్ర రాతిరి అయ్యే సరికి సిద్ధంగా ఉంటుంది.
ఈ రాత్రి ఎక్కడో కలిసిపోతుందని ఆలోచిస్తే అంతు పట్టడం లేదు.

ఈ శరీరానికి కావలసిన సుఖాలన్నీ సమకూరాయి. పండిన పైరు భూమిపై వ్రాలుతున్నట్లుగా నా వయస్సు పండిపోతున్నది.

ఈ సందర్భంగా ఈ సంసారమంతా నా శరీరమనే ఇంట్లోనే వున్నది. నా వయసు మీద పడుతున్న కొద్దీ నా వశములో లేక వ్యర్థముగా ఉన్నాయి.

నన్ను విడిచి పెట్టకుండా ఎన్నెన్నో జన్మలు వెంటవెంటనే వచ్చాయి. కానీ ఎంత వెదికినా మోక్షం మాత్రం దూరంగా ఉంది.
శ్రీ వేంకటేశ! ఎప్పుడు తల్లి చాటున పిల్లవాడు రక్షణ కోసం దాగి ఉన్నట్లుగా నీ చాటున నేను నీ శరణు కోరుతూ దాగి ఉన్నాను. నీ పాదముల త్రోవలో నిన్ను ఆశ్రయిస్తూ ప్రవేశించాను. యిక నీదే భారము.

## పూర్వికల్యాణి రాగం — ఎన్నడు తెలిసేము — ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప॥1) | ;,ధా సరీ గగా గా, గా | ;గా పపపమ | గమ గరి సనిదా | ॥ |
| | ..ఎన్నడు తెలిసేము | . ఎచ్చరిక . | ఎ . పు. డో.. | ॥ |
| 2) | ;ధసధ సరీ గగా రిస రిగ గా | ;గా దపపా | మదపమ గరిసా | ॥ |
| | .ఎ. . న్నడు తెలి సే. . . ము | .ఎచ్చరిక | ఎ. పు. డో... | ॥ |
| | ;,పా దపా సా ; రీసా | దనీ దపా | మదపమ గమగరి | ॥ |
| | . ఇన్నియుక . న్నవే | యెలిగీ. | నె . ర. గ.... | ॥ |
| సరి- | సనిధసరీ గగా గమ దప మగ , | ;గాద పపా | మదపమ గరిసా | ॥ |
| . . | ఎ .. న్నడు తెలి సే. . . ము. . | .ఎచ్చ రిక | ఎ . పు. డో. . | ॥ |
| సా, | ;,పా దపా సా ; రీసా | స ని దనీ దపప | నిదపమ గమ గరి | ॥ |
| | ..ఇ న్నియుక . న్నవే | ఎ . టి . గీ . . | నె. ర. గ . . . | ॥ సా ॥ |
| చ॥ | ;,పాప పా పా ; దని దపపా | ; నిదా పా, | పదపమ గరిగా | ॥ |
| | ..నిన్నటి ఆ . క . లి. . | . నే . డూ. | ను. . . న్న. ది | ॥ |
| | ;,పాప పమ రిగ మూపమ గరిసని | ధా- సరీ గమా | పమ దప పమమగ | ॥ |
| | ..కన్నది. నం. . . . . . .చే | . కడ చనె | ను. . . . . . . | ॥ |
| గా ,- | పా దపా సాసాసా ; | రీ సాసాసా | ;రిగ రిసాని దా | ॥ |
| . . | పన్నిని దురమా . | పటి కి ను | .న్న. ద. . దె | ॥ |
| | ;,దగరి సాసా,ని దపమా దా | ;గమ దసాని | నిదపమ గమగరి | ॥ సా -- |
| | ..ఎ. న్నగరా.. తి. . రి | .ఎం. దో . . | పో. . . య. . . | ॥ ------ఎన్నడు॥ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ;, పా ప పా  పా పా  పా పా | ; పదా  పపా | మద పమ  గరిగా | ‖ |
| | . . కాయపు సు ఖ ము లు | . గం.  ప ల | ను .  .  .  న్న . వి | ‖ |
| | ;, పాప   పా, మ గమ  గరి సని | ధా- సరీ గగా | గమ దప  పమ మగ | ‖ |
| | . . పాయమే. కై . . .  వా . . . | లి   పం. డెన | దే .   .  .  .  .  .  . | ‖ |
| గా, - | పా  ద  పా  సా, సా, సా | సా  రిగ  రీ సా | సా సని  దపమ  దా | ‖ |
| . . | యీయెడ సం. సా. ర | మిం. .  ట నే | ఉ  . .  న్న . .   ది | ‖ |
| a) | ; దాగ రిసా   సా,ని  దపమా  దా | ; గనీ  దపమ | నిదపమ గరిగా | ‖ |
| | . చే . యును నో . . రు . .   ను | . చెన  టై . | ని . లి .   చె . . | ‖ |
| . | | | | |
| b) | ; దాగ రిసా   సా,ని  దపామ  దా | ; గనీ  దపా | పదపమ గరిసా | ‖ |
| | . చే . యును నో . . రు . .   ను | . చెన  టై . | ని . లి .   చె . . | ‖  -- --- ఎన్నడు ‖ |
| చ‖ | ; పపా  పపా పా, పా ప  పా | ;, పా ద పా | పద పమ  గరిగా | ‖ |
| | .  విడు వని జ . న్న ములు | . .  వెంటనే | వ .   .  . ఛ్చీ .  . | ‖ |
| | గా ప పా పా మ  గమగరి  సా సని | ధా- సరీ గమా | పమదప  పమమగ | ‖ |
| | .   త డ  వే టి   మో . . . క్షము . | .   ద . వ్వా. | య.  .  .  .  .  .  . | ‖ |
| | ; పపా దపా  సా,  సా , సా | సా; సా  రిస | నిద-  సా రీ గా | ‖ |
| | . యెడ పక  శ్రీ .   వేం.క | టే . శ నీ . | . .   మఱుగు | ‖ |
| a) | ;గ రీ సా, సా  సని  దప  మగ  , | ; గ నీ ద పా | పద పమ  గరిసా | ‖ |
| | . పడి చొ.చ్చి  తి .  నా .   . . . | . భా . ర ము | నీ .  .  .  ది . . | ‖ |
| b) | ;గ రీ సా, సా  సని  దప  మగ  , | ; గ నీ ద పా | పద పమ  గమగరి | ‖ సరి- |
| | . పడి చొ.చ్చి  తి .  నా .   . . . | . భా . ర ము | నీ .  .  .  ది . . | ‖ . .  -----ఎన్నడు ‖ |

## 15. ఏమి సేయగల వాడను

నాటకురంజి రాగం (28వ.మే.హరికాంభోజి జన్యం) రూపక తాళం

ఆ:- సమగమ నిదని పదనిస / అ:-ఽసనిదమ గమప గరిస

శు.మ / అం.గాం / కై.ని / చ.ధై

ప|| ఏమి సేయగల వాడను ఇదివో నేను
నీ మఱగు చొచ్చితిని నీ చిత్తమికను

చ|| పుట్టిన వాడను నేను భోగించే వాడను నేను
గట్టిగా ఇప్పుడు నాకు కర్తవు నీవు
పట్టరాదు జవ్వనము పాయరాదు సంసారము
ఇట్టివెల్ల నీ మాయ యేమీ అనరాదు

చ|| కడు కాంక్షలు నాసొమ్ము కర్మములు నాసొమ్ము
నడుమ అంతర్యామివి నాకు నీవు
ఉడిపోవు కోరికలు ఒదుగదు కోపము
కడదాకా నీ మహిమ కాదనరాదు

చ|| భావించ లేనివాడను ప్రకృతిలోని వాడను
శ్రీ వేంకటేశ దయసేసితివి నీవు
తోవ తప్పదు జ్ఞానము తొలగదు వివేకము
దేవుడవు నీమర్మము తెలియగ రాదు

## భావము

ప్రభూ నేను నీ రక్షణను ఆశ్రయించాను. యిక నీ చిత్తము. నేను చేయగలిగినది ఇంకేమున్నది? ఇదిగో నేను నీ దాసుడను

నేను పుట్టాను. సుఖములు అనుభవిస్తూ వున్నా. ఇప్పుడు కర్తవు నీవని ధృడముగా నమ్ముతున్నా. నా యవ్వన దశలో దేనిని పట్టలేకపోయాను. సంసారము విడువలేక పోయాను. ఇటువంటివన్నీ నీ మాయలె కదా? యిక ఏమనగలను.

స్వామీ! అంతులేని కోలికలే నా ఆభరణములు. (సొమ్ము). వాటివల్ల ప్రాప్తించిన కర్మలన్నీ నాసొమ్ములు అయినాయి. వీటిమధ్యలో నా అంతరాత్మ గా నాకు నీవు వున్నావు. నాకోలికలు అంతులేనివి. ఒకదాని వెంట ఒకటి పుడుతూనే ఉంటాయి. యిక నాకోపము అణచివేయ లేనిది. చిట్ట చివరి దాకా (కడదాకా) నీ మహిమను ఎదురించుట, కాదనుట సాధ్యమా?

నేను ప్రకృతిలో జన్మించాను. కాబట్టి నాకు ఆలోచించగల సామర్ధ్యము లేదు. శ్రీ వెంకటేశ్వరా! అట్టి నాపై దయ చూపించితివి. నాకు నీ విచ్చిన జ్ఞానము నన్ను దారి తప్పనీ యదు. వివేకము విడి పోదు. కానీ నీవు భగవంతుడవు నీ మాయ ఎవ్వరికినీ తెలియదు. తెలిసికొనుట ఎవరికైనా సాధ్యమా? .

నాటకురంజి రాగం | ఏమిసేయగల వాడను | రూపక తాళం

| | | | | | |
|---|---|---|---|---|---|
| ప‖ | ; గపమ గసా ; సా | ‖ సా సని ని స నిధ నిపపా ‖ | ; ధా నీ సని సా; | ‖ నిగమగ మా ; ; ; | ‖ |
| | . ఏ . మి సే . . య | ‖ గ ల . వా . . . డ . ను ‖ | . ఇ ది వో . . . | ‖ నే . . . ను . . . | ‖ |
| | ; గామా నిద దానిప | ‖ దనిసా సా సని సా; ‖ | ; సనిరిస నీదా మా | ‖ మా మగ రిగమ పగ రిసా | ‖ |
| | . నీ . మ . రుగు . | ‖ చా . . చ్చి తి . ని . ‖ | . నీ . . . చి . త్త | ‖ మి క . ను . . . . . . | ‖ |
| చ‖ | ; దని సా సా సస నిద | ‖ పా దా నిస నిద దమమా ‖ | ; నీ ని ద ద మ మాగా | ‖ రిగా మప గరి సా; | ‖ |
| | . పు . ట్టి న వా . . . | ‖ డ ను నే . . . . . . ను ‖ | . భోగిం . చే . వా . | ‖ డను నే . . . ను . | ‖ |
| | ; సామా మగ సా సా | ‖ సా సా సని ధని సా; ‖ | ; సా మా మామ సస ని | ‖ నిద దా నీ ; నీ | ‖ |
| | . గ ట్టి గా . . ఇ | ‖ ప్పుడు నా . . . కు . ‖ | . క ర్త వు నీ . . . | ‖ . . . వు . . | ‖ |
| a) | ; మా మగ మసనిద నిప | ‖ దని సా సా సా సా ; ‖ | ; నీ సా సా రీ గా | ‖ మమ గా గసా, సా సా | ‖ |
| | . ప ట్ట . రా . . . దు | ‖ జ . . వ్వ న ము . ‖ | . పాయ రా . దు | ‖ సం . . సా . . ర ము | ‖ |
| b) | ; మా మగ మసనిద నిప | ‖ దని సా సా సని సా; ‖ | ; నీ సా సా రీ గా | ‖ మమ గా రిగ మా గా సా | ‖ |
| | . ప ట్ట . రా . . . దు | ‖ జ . . వ్వ న . ము . ‖ | . పాయ రా . దు | ‖ సం . . సా . . ర ము | ‖ |
| | ; సామా మగ సా సా | ‖ ససనిద నిప దని సా సా ‖ | సనిరిస నిదమా, మమగ | ‖ రిగా మపగరి సా ; | ‖ రిగ- |
| | . ఇ ట్టి వె . . ల్ల | ‖ నీ . . . . . మా . . య ‖ | యే . . . మీ . . . అన . . | ‖ రా . దు . . . . . | ‖ . . |

------ ఏమి ‖

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ‖ | ; నిసా సస నిద మా గా | రీ గా మపగరి సా; | ; మా గా గస సా; | సరిగా మా; మా; | |
| | . కడు కాం. . . క్షలు | నా. సా. . . మ్ము. | . క ర్మ ము. లు. | నా. . సా. మ్ము. | |
| | ; స మా మ మా, మా, | మా సా సా సస నిదని ప | దని సా సని దా నీ; | సా; ;; ;; | |
| | . న డు మ అం .త . | ర్యా. మి వి. . . . . | . నా. కు నీ. . . | వు. . . . . | |
| | ; నీ సా ససనిద నిప | దనిసా సా సని సరీ స | ; నీ సా స రి గా ; | రిగమా మగగస సా; | |
| | . ఉ డి పో. . . వు. | కో. . రి క. లు. . | . ఒ దు గ. దు. | కో. . ప . ము. . . | |
| | ; స మా మ మగ గసా , | ససనిద నిప దని సా ; | సనిరిస నీదా దమమమ | మగరిగ మపగరి సా ; | |
| | , క డ దా . . కా. . | నీ. . . మ. హి. మ. | . కా. . . దన రా. . . | దు . . . . . . . . . . | - ఏమి‖ |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ‖ | ; దని రిస నిద మా మగ | రీ; గా మప గ రి సా | ; సమా గసా ; సా | సస నిధ నిస రిగ మా ; | |
| | . భా . . . విం. . చ. | లే. ని వా. డ. ను | . ప్రకృ తిలో. ని | వా. . . . . డ. ను. | |
| | ; మా, గ మా నీ దా | దా; దానిస నిద నిప | ; దా నీ రి స నినిదా | దప దపదా నిసనిద దమ | |
| | . శ్రీ. . వేం. క | టే .శ . . . . . . | . ద య సే. . . . | సి. తి. వి నీ. . . వు. | |
| | ; సా సా ససనిద నిప | దనిసా సా సా ; ; | ; నిసా రిగా ; గా | రిగమా గా గస సా ; | |
| | . తో వ ద. ప్ప. దు. | జ్ఞా. . న ము. . | . తొల గదు . వి | వే. . క ము. . . | |
| | ; మా గా గస సా; | సనిదా నిప దని సా సా | సనిరిస నీ దా ద మా , | మగరిగ మప గరి సా ; | ‖రిగ |
| | . దే వు డ. వు. | నీ. . మ. . . ర్మ ము | తె. లి. యగ రా . . | దు. . . . . . . . . | . .- ఏమి‖ |

## 16. ఏమొకో నే మేమొకో

మాండ్ రాగం(హిందుస్తానీ రాగం) ఆది తాళం

అం.గాం / శు.మ / చ.రి / కా.ని

ప|| ఏమొకో నే మేమొకో
ఈ మోహము మానమేమొకో

చ|| కావలించినట్టి కాపురములలో
ఈవలావలయ్యే మేమొకో
దావతి సుఖముల దారి తెలిసియు
ఏవగించలేము ఏమొకో

చ|| కాలపు చిక్కుల కర్మపు తొడుసుల
యీల కరచేము ఏమొకో
తాలిమి చెలిచేటి ధనము మీది వాంఛ
యేలొ ఇంకా మానము ఏమొకో

చ|| వోడుపోయినట్టి వుంగిటి బతుకులు
యీడిగిలబడేము ఏమొకో
వేడుకతో శ్రీ వేంకట నాథుడు
యీడనే మము గాచెను ఏమొకో

## భావము

ఎందుచేతనో ? మరి ఎందుచేతనో ? ఈ మోహము మానుకోలేక పోతున్నాను. మదించిన (కావలించిన) కాపురములను చేస్తూ ఇటూ అటూ(ఈవల ఆవల)అణగారి పోతున్నాము. ఎందుకనో?

కాలానికి చిక్కి చేసిన కర్మముల ఫలితముగా పొందిన జన్మములలో ఊపిరి బిగబట్టి (ఈల కరచు) బదుకుటకు యత్నిస్తున్నాము. (తోడగు) ఎందుకనో.ఊర్పును (తాలిమి) నసింప జేసి (చెలిచేటి) ధనము మీద వ్యామోహము (వాంఛ) విడువలేక పోతున్నాము. ఎందుకనో?

భంగపడినట్టి (వోడు పోయిన ) కపటము (వుంగిటి ) బతుకులలో కూలబడి(ఈడిగిలబడు)పోతున్నాము. శ్రీ వేంకట నాథుడు సంతోషంగా (వేడుక) ఈతిరుమలలోనే ఉండి మామీద కరుణతో మమ్ము రక్షిస్తున్నాడు. ఎందుకనో?

| మాండ్ రాగం | ఏమొకో నేమొకో | | ఆది తాళం |
|---|---|---|---|
| ప‖a) ; ద నిసా సని దా మా ; గప \| | మమ- గరి సామా \| | గా ; ; ; | ‖ |
| . ఏ . . మొ. కో . . నే . \| | . . మే . . మొ \| | కో . . . | ‖ |
| ; ధ్నీ సమా మా మా ; మా \| | మా- దని సా స ని \| | దా మా ; ; | ‖ |
| . ఈ. మో . హ ము . మా \| | న ము ఏ . మొ . \| | కో . . . | ‖ |
| b) , దనిసా సని <u>దాసని</u> దప మమ గప \| | మమ గరి సా మా \| | గా ; ; ; | ‖ |
| . ఏ . . మొ. కో . . . . . . . నే . \| | . . మే . . మొ \| | కో . . . | ‖ |
| ; ధ్నీ సమా మా మా ; మా \| | మా- దని సా స ని \| | దా సని దపమమ | ‖ |
| . ఈ. మో . హ ము . మా \| | న ము ఏ . మొ . \| | కో . . . | ‖- ఏమొకో ‖ |
| చ‖ ; గా ; మా గరిరిస సా సా \| | ; ధా, ని సా \| | మా మా మా; | ‖ |
| . కా. వ రిం..చి న ట్టి \| | . కా. పుర \| | ము ల లో . | ‖ |
| ; సగా మదా ; దా దా ; \| | దా , దా, ద ప \| | ససనిద పమమా | ‖ |
| . ఈ. వ లా . వ . ల \| | య్యే. మే . మొ . \| | కో . . . . . . . | ‖ |
| ; మా , దనీ సా సా సా సా \| | సా; సా సా \| | సని రిస నిదా, | ‖ |
| . దా . వతి సు ఖ ముల \| | దా. రి తె \| | లి . సి . యు . . | ‖ |
| ; దాని సగ మ రీ ; సా ; \| | దా నిరిస స సని \| | దా సని దప మమ | ‖ |
| . ఏ వ గిం . చ లే . . . \| | ము ఏ . . . మొ . \| | కో . . . . . . . | ‖--- ఏమొకో ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ॥ | ; గా, మ పా గరిసా సా సా | ; ధా, ని సా | మా మా మా మా | ॥ |
| | . కా. ల పు చి . . క్కు ల | . క . ర్మ పు | తొ డు సు ల | ॥ |
| | ; స గా మ దా దా ; దా ; | ;,దా, ద ప | దా సని దపమమ | ॥ |
| | . . ఇ ల క ర చే . ము . | . . ఏ . మొ . | కో . . . . . . | ॥ |
| | ; మా, దనీ సా సా సా సా | ;ని సా స సా | ; సని రి స నిద | ॥ |
| | . తా . లి మి చె లి చె టి | . ధ న ము మీ | . ది . వాం. ఛ . | ॥ |
| | ; ద నీ సగమ, రీ; సనిదా | దని సా స ని దా | సా, ని దపమమ | ॥ |
| | .యే . లో . . . ఇం. కా . . | మా. . న . ము | ఏ . మొ కో . . . | ॥---ఏ మొకో ॥ |

| | | | | |
|---|---|---|---|---|
| చ॥ | ; గా, మ గగరిస సా సా సా | ; ధా, ని సా | మా మా మా మా | ॥ |
| | . వో . డు పో . . . యి న ట్టి | . వుం .గి టి | బ తు కు ల | ॥ |
| | ; సా, గగ మ దా దా, దా | ;,దా, ద ప | దని సని దపమా | ॥ |
| | . . యా.డిగి ల బ డే . ము | . . ఏ . మొ. | కో. . . . . . . | ॥ |
| | ; మా దదా దనిసా సా; సా ; | ;, సా స సా | సనిరిస నిదదా | ॥ |
| | . వే డుక తో . . . . . . శ్రీ . | . . వేంక ట | నా . . . ధు . డు | ॥ |
| | ;, దాని సగమా గరి సా సా | సని- దని <u>రిససా</u> సని | సా,ని దపమమ | ॥ |
| | . . యాడ నే. . మ. ము గా | చె . ను . . . . . . . | ఏ . మొ కో . . . | ॥---ఏ మొకో ॥ |

# 17. కమ్మంటే కావా

సింధుభైరవి రాగం(హిందూస్తానీరాగం/8వ.మే.తోడి వలే ఉంటుంది)

ఆ:- సరిగమపదనిస / అ:- సనిదపమగరిస / ఆదితాళం

శు.రి / సా.గాం / శు.మ / పం / చ.ధై / కై.ని

ప|| కమ్మంటే కావా కాగలవన్నియు
చిమ్ముల మాయలు సేయగ నేలా

చ|| సరసిజాక్ష నీ సంకల్ప మాత్రము
అరుదగు ఘన బ్రహ్మాండమిది
అరయగ ధరలో అల్పపు పనులకు
హరిఅవతారం బందితి వేలా

చ|| సతత సురాసుర జనన మరణములు
మరి నీ హుంకార మాత్రములు
గతియై అమృతము కల్పించు కొరకును
తతి ఘోర జలధి తచ్చితివేలా

చ|| ఇహ వైకుంఠము ఈ శేషగిరే
మహి నీ దర్శనమాత్రమిది
విహరింపగ శ్రీ వేంకటేశ ఇటు
బహులోకపు కల్పనలు అవియేలా.

# భావము

స్వామీ నీవు సంకల్పించిన పనులన్నీ నీవు కమ్మంటే కావా? దీని కోసం నీవు అవతారాలెత్తి అంత శ్రమ పడాలా? నీవు విస్త రించిన మాయలు చేయాలా ఎందుకయ్యా ఇవన్నీ?

ఓ కమలనయనా ! నీ సంకల్పమాత్రం చేత అరుదైన ఆవి ర్భవించిన ఘనమైన బ్రహ్మాండము యిది. ఓ హరీ నీవు ఈ భూమిపైని అల్పమైన పనులకు ఇన్ని అవతారాలెత్తి అన్ని కష్టాలు పడ్డావు దేనికి? ఎందుకని అంత శ్రమ పడ్డావు.?

ఓ ప్రభూ నీవు మనస్సులో హుంకరించితే చాలు నిత్యం జరిగే ఈ దేవతల రాక్షసుల జనన మరణాలు జరిగేవే కదా? అమృతము దేవతల కిప్పించుటకొరకు కూర్మమువై, స్త్రీవై అంత శ్రమ పడవలెనా? ఘోర సముద్రాన్ని మధించవలెనా? అంత శ్రమ దేనికి ?

నీకై ఈ భూమిమీద నీ వైకుంఠమే , ఈ శేషగిరిగా అవ తరించినది. నీ దర్శన మాత్రముచేత మా కోరికలన్నీ నెరవేరు తున్నాయి. నీవు విహరించని చోటేదయ్యా? విహరించడానికి అనేక లోకముల రూపకల్పనలు దేనికి? వాటి అవసరము వున్నదా?

సింధుభైరవి రాగం　　　　　　　　కమ్మంటే కావా　　　　　　　　ఆది తాళం

చ.రి, చ.దై అన్యస్వరాలు

| | | | |
|---|---|---|---|
| ప\|\| ;, సా గా మ దదపమ గరిరీ | సా-రీరిస ని దప దా | సరిగా రీ గా | \|\| |
| . . కమ్మంటే కా . . . వా . . | . కా. . . గ . ల | వ . . న్నియు | \|\| |
| ;, సా గ మా పా; దా పా | ;, నీ దనీ | పనిసని దదపమ | \|\| గా--- |
| . .చిమ్ముల మాయలు | . . సేయగ | నే . . . లా . . . | \|\| . |
| చ\|\| ; ప పా పపా; పా మగగా సా | ; సగా - మా ప | పనిసని దా పా | \|\| |
| . సర సిజా . క్ష నీ . . . | . సం . క ల్ప | మా. . . త్రము | \|\| |
| ; ప దాపదా ద మ పామగగస | ; స గా మ పా | పా పా నిదదా పా | \|\| |
| . అరుదగు ఘు . న . . . . | . బ్ర . హ్మం . | . డ మి . . ది | \|\| |
| ; గమా దనీ సా సా రిరి సా | ;, గా రి గా | గస సా రీ సా | \|\| |
| . అర యగ ధ ర లో . . | . . అ ల్ప ఫు | ప . నులకు | \|\| |
| ; ని నీ స సా రిరి సని దద పమ | గా-గ పా దనీ | నిద మగ రీసా | \|\| |
| . హరి అ వ తా . . . రం. . . | . బం. దితి | వే . . . లా . | \|\| కమ్మంటే---- |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ ; పపా ప పా పా; నిదదా పా | ; దపా మగ మా | పాపా నిదదా పా | ‖ | |
| . సత తసు రా. సు . . ర | . జన న . మ | ర ణ ము. . లు | ‖ | |
| ; దదా దా, దా; దద పమ | గస-సా మగపమ | పా పా నిదదా పా | ‖ | |
| . మరి నీ . హుం. కా. . . | ర . మా . . . . | . త్ర ము . . లు | ‖ | |
| ; గమా దనీ సా సా రీ సా | ;, గా రీ గ | గ స సా రీ సా | ‖ | |
| . గతి యై. అమృతము | . . కల్పించు | కొ . ర కు ను | ‖ | |
| ; ని నీ సా, సని రీ సా నిదదా | పా-గపా దనీ | నిదమగ రీ సా | ‖ | |
| . తతి ఘో. ర . జ ల ధి . . | . త . చ్ఛితి | వే . . . లా . | ‖ | కమ్మంటే --- |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ ; ప పా పా, పా, నిదదా పా | ; నీ దా నీ | పాపని దా పా | ‖ | |
| . ఇ హ వై. కుం. ఠ . . ము | . ఈ . శే | . ష . గి రే | ‖ | |
| ; ద దా దా మ మపమమ గరి సా | సా-నిసా గమా | పనిసని దదపా | ‖ | |
| . మహి నీ ద . . . . . ర్మ . న | . మా. త్రమి | ది . . . . . . | ‖ | |
| ; గమా దనీ సా సా సా; | సా; సా నిదపా | పా దా సా సా | ‖ | |
| . విహ రిం. ప గ శ్రీ . | వేం.క టే . . | . శ ఇటు | ‖ | |
| ; దసా దసరిగ, గా గా సరిసని | దాపా మగగా | దద పమ గరిసా | ‖ | |
| . బహు లో . . . క పు క . . . | ల్ప న ల . వి | యే. . . లా . . | ‖ | కమ్మంటే --- |

# 18. కస్తూరి వాట్లన్

పహాడి రాగం (హిందూస్తానీ రాగం) కర్ణాటక సంప్రదాయంలోని బిలహరి రాగ స్వరాలను మధ్యమ శృతి లో పాడితే పహాడి లా ఉంటాయి.) ఆది తాళం

ఆ:- ఫ ధ స రి గ ప ద స̇ / అ:- స̇ ని ద ప మ గ రి స

చ.రి / అం.గాం / ప / చ.ధై / కా.ని/కై.ని.

ప|| కస్తూరి వాట్లన్ కరగేవు మై
కస్తూరి నాతనిన్ కమ్మంగ రాదా

చ|| నీరు వసంతం నీపై జల్లిన
మారుకు మారు రమణీ నీవు
సారపు నీరతి జవ్వాది చమటల
నీరాతనిపై నించగ రాదా

చ|| పూవులు నీపై పొలుపుగా పోసిన
నెవ్వగ తీరగ నీ వతనీ
రవ్వగు నీ ఉపరతుల గూడి తల
పూవు లతనిదిగా పోయగ రాదా

చ|| పంకజమున తా పైకొన జేరి
వేంకటపతి నిను వేయగను
కొంకక నిరతిం గూడి నీవు ముఖ
పంకజ మాతని పై కొనరాదా

# భావము

దేవీ!నీవు స్వామి శరీరం పైనుండి వచ్చే కస్తూరి పరిమళానికి కరిగిపోతున్నావు. కాని నీ మేని కస్తూరి పరిమళంతో స్వామిని అలుముకొనరాదా (కమ్మగరాదా)

ఓ రమణీ ! అతను నీపై వసంతపు నీటిని చల్లితే తిరిగి నీవు అతనిపై వసంతము చల్లి బదులు తీర్చుకోమ్మా. రతి వేగమున నీ మేనిపై పట్టిన చమట జవ్వాది పరిమళంతో నిండిపోగా, అతనిని నీ పరిమిళ భరితమైన స్వేదజలముతో నింపివేయవమ్మా.

ఆతను నీపై పుష్కలంగా పువ్వులు కురిపిస్తే, కరువు (నెవ్వ) తీర నీవుకూడా అతనిపై పువ్వులు కురిపించవమ్మా. నీవు ఉపరతి జరుపునపుడు నీ తలలోని పూవులు, అతనిని ఓడించిన సంకేతంగా ఆతనిపై దిగబోయవచ్చు కదా!

శ్రీ వేంకటేశ్వరుడు పద్మశాలలో(పంకజమున) నిన్ను కూడుటకు ప్రయత్నించి (పైకొని), నీ చేంత చేరినపుడు నీవు ఏమాత్రము సంకోచించక (కొంకక) నిరతి సమయమున అతని ముఖ పద్మమును నీ ముఖ పంకజముతో కప్పివేయరాదా !
(నీకు అడ్డేమున్నది తల్లీ !)

పహాడి రాగం (కై. ని. అన్య స్వరం) — కస్తూరి వాట్లన్ — ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప ‖ | ;, ఫా నీ సగ స గా, ; మగగా | రీ,- రిగ సరి , సని | సా ; రిస నిపనీ | ‖ |
| | . . క స్తూ రి . వా . . . ట్లం . . | . కర గే. . వు . | నీ . వు . మై . . | ‖ |
| | ;, ఫాధాసరి రీ ;, రి రిగసరి | గపా- మగ సరి స | సా ; సస నీ | ‖ ఫా ‖ |
| | . . కస్తూరి . నా. . త ని . . . | . . క . మ్మం గ | రా . . . దా | ‖ . ‖ |
| చ ‖ | ;, పా ప పా పా ; పాదని దప | ; మమగ రిసరి | రీగప మమ, మ మా | ‖ |
| | . . నీరు వసం . తం. . . . | . నీ . . పై. . | జ . . . . . ల్లి న | ‖ |
| | ;, గా గ గా గా, ప పదనిద | పమ- మగా గరిరిస , | సా; ; సా | ‖ |
| | . . మారుకు మా. . రు . . . | . . రమ ణీ. . . . | నీ . . వు | ‖ |
| | ;, ఫానీ సా సాగా , గా మగగా | రీ- రిగా సరి , స | సా సా సా రిససా | ‖ |
| | . . సారపు నీ . . ర తి . . | . జ . వ్వా. . ది | చె మ ట ల . . | ‖ |
| నీ,- | ఫా , ధాస రీరీ గరిసరిగపా, | ; మగా సరి , స | సా ; స స నీ | ‖ ఫా - |
| . .- | నీ . రా . తని పై . . . . . | . నిం . చం. . గ | రా . . .దా | ‖ . -కస్తూరి ‖ |
| చ ‖ ;, | పా, పా పా ; పాదని దప | ; మగా రిస సా | సరి గపపమ మ మ మా | ‖ |
| | పూ. లు నీ . పై . . . . | . పొలు పు . గా | పో . . . . . . సి న | ‖ |
| | ;, గా గ గా గా, ప పద నిద | పమ- మగా సరి , స | సా సా రిససా నీ | ‖ |
| | . . నె వ్వ గ తీ . . ర . గ . | నీ . . . . . . . | వ త నీ . . . | ‖ |
| | ;, ఫానీ సా సగా , గా గా | గ రి - రిగా సరి , స | సా ; సా నిఫ | ‖ |
| | . . ర వ్వ గు నీ . . . ఉ | ప . రతు ల . . . | గు . డి త . | ‖ |
| నీ,- | ఫా ధ సా రీ రీ రీ రి గ | పా- మగా సరి సా | సా ; స స నీ | ‖ ఫా - |
| ల . - | పూవుల త ని ది గా . | .- పో . యం . గ | రా . . . దా | ‖ . --కస్తూరి ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ;, పాప పా పా పా పద పదనిద | పా- మమ గ రిస సా | రీగప మమ ; మా | ‖ |
| | . . పంకజము న తా .  . . . . | .  పై . . కొ . ని | చే . .  . . . . రి | ‖ |
| | ;, గా గ గా గాగాగప పాదని | దపమా- మమగ సరి , స | సా సా రిససనీ ; | ‖ |
| | . . వేంక ట పతిని .  ను . . | . . .  వే .  .  . . . . . | య గ ను . . . . | ‖ |
| | ;, ఫా నీ సా గా గా మగగా , రి | ; రి గా రిస రీ | సనీసా ; సా నీఫ | ‖ |
| | . . కొంక క ని ర తిం . . . .  . | . గు .  డి .  . | నీ . .  . వు ము . | ‖ |
| నీ- | ఫా, ధ సా రీ ;, రి గరిసరి | గప- మ గా సరి సా | సా ; సస నీ | ‖ |
| ఖ | పం. కజ మా . .త ని . . . | . .  పై .  కొ . న | రా .  . . దా | ‖--కస్తూరి ‖ |

## 19. చెప్పరాదు నీ

సురటి రాగం, 28వ.మే హరికాంభోజి జన్యం. ఆది తాళం

చ.రి / అం.గాం / శు.మ / చ.ధై / కై.ని

ప|| చెప్పరాదు నీ సిగ్గరి తనము
ముప్పిరిగొంటే మోపెడు కాదా

చ|| ఆశపడి నిన్నంటి చెనగి తే
దోసమా మమ్ము దూరగ జూచేవు
వేసాలింతేగాక వెలదులు నీ మేలు
చేసిన చేతలు చేటడు కావా

చ|| నగుతా నిన్ను ఆటగ తిట్టగ
తగవా ఏమి తప్పగ జూచేవు
బిగిసేవు గాక ప్రియురాండ్లు నిన్ను
ఒగరులాడేది ఓ దెడు కావా

చ|| గారవించి రతి కాలు చాచితే
నేరమా ఇది నీ వనేవు గాక
ఈ రీతి శ్రీ వేంకటేశ నెల్లురిలో
కోరిన సతులు కోట్లు గాదా

## భావము

ఓ స్వామీ సిగ్గులు ముంచెత్తే నీ చేష్టల గురించి చెప్పుట సాధ్యం కాదు. పూనుకొని చెబితే మోపెడు ఔతాయి.

ఆశపడి నిన్ను అంటుకొని స్పృశిస్తే తప్పయిందా? మమ్మల్ని ఎందుకు నిందిస్తావు. ఇవి వేషాలు కాక మరిఏమిటి ? తరుణులు నీ శరీరం పై చేసిన పనులు చేటనిండా (చేటడు) వున్నాయి. కాదని చెప్పు?

నవ్వుతూ నిన్ను పొడిస్తే ( ఆటగ ) అంతలా తిట్టిపోయాలా? ( దిట్టగ) తగవు దేనికి? ఎందుకు అంత తీక్షణంగా చూస్తావు? అంత బిగిసేవు (బిగుసుకుపోవడం) దేనికి? ప్రియురాళ్ళు నిన్ను దురుసు ( ఒగరు ) మాటలంటే ఆ మాటలు, పోగులు, కుప్పలు, (ఓది) కావా చెప్పు?

నీ మీద గౌరవంతో మాబోటి వారు రతికి సిద్ధపడితే, అది నేరమా? పైగా ఆ మాట నీ వంటావా? నెల్లూరులో వెలసిన ఓ శ్రీ వెంకటేశ్వరా ! ఈ విధముగా నిన్ను కూడిన సతులు కోట్లకు మించిన సంఖ్యలో నుండరా?

సురటి రాగం — చెప్పరాదు — ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప‖1 | ;, రీ మ పానీ దా మారిమ | సా,రీ మ మా | పా పా పా; | |
| | .. చెప్ప రా. దు నీ ... | ... సిగ్గ రి | త న ము . | |
| | ;, రీ మ పా నిసనిద దనిసా | ; నిసా నిదా | పా, నిదమ పా | |
| | .. ముప్పిరి గొం... టే .. | . మో . పెడు | కా . . . . దు | |
| 2) | ;, రీ మ పసనీనిద పామగ | రిమస రీమమా | పస నిదపా; | |
| | .. చెప్ప రా. . . . దు మీ . | . . . సిగ్గ రి | త . న . ము . | |
| | ;, రీ మ పా నినీద దనిసా | ; నిరిస నినిద | నిసనిద పదదమ | పా; + |
| | .. ముప్పిరి గొం. . టే .. | . మో. . పెడు . | కా . . . దా . . . | . . చెప్పరాదు నీ .. |
| చ‖1 | ;, మామమామా మామగ రిమ | సా రీ మరి మా | పసనిదపా; | |
| | .. ఆ శ ప డి ని న్నం . టి . | . చె న . గి | తే . . . . . | |
| | ;, రీమ పానీ నీనీ నిద | ; నిసా నిదా | పా ,ని నిమపా | |
| | .. దోస మా. మ . మ్ము . | . దూ. రగ | జా . . చే . వు | |
| | ;, నిసా నీద పా, నిమాపా | ; మపాని దా | నీనీ సా సా | |
| | .. వే . సాలిం.తే . గా . క | . వెలదులు | నీ . మే లు | |
| | ;, నీనిదాదానీ సరిగసా | , నిసానిదా | పా,మ రిమపని | దని + |
| | .. చేసినచే . త .. లు | . చేటడు . | కా . . వా . . . | . . చెప్పరాదు నీ |

| | | | |
|---|---|---|---|
| చ‖2)1 ;, మమామా, మా; మగరిమ | సా రిమరి మపా | పా; పాపా | |
| .. న గుతా . ని . న్ను . . . | . ఆ . . ట గ | తి . ట్టగ | |
| ; మమామా, మపనిద దపమగ | రిమస రీమమా | పా; పాపా | |
| . న గు తా . ని . . . న్ను . . . | . . . ఆ ట గ | తి . ట్టగ | |
| ; రిమా పనీనీ; నీనిద | ;, దా ని సా | నిదప దమా పా | |
| . త గ వా . . . ఏ . మి | . . త ప్ప గ | జా . . చే . వు | |
| ; , నిసా నీద పా,ని మాపా | ; మ పా నీ ద | నీ; సా; | |
| .. బిగి సేవుగా. . క | . ప్రియురాండ్లు | ని , న్ను . | |
| ;, నినీ నినీ నీదా నిసరిమ | రిసే నిసా నిదా | పారీ రిమపని | దని + |
| . . ఒగరులా డే. ది . . . | . . ఓ . దెడు | కా . వా . . . | . . చెప్పరాదు |

| | | | |
|---|---|---|---|
| చ‖3)1 ;, మామమా; మామగ రిమ | సా, రీమ పా | పానీ మాపా | |
| .. గా ర విం. చి ర . తి . | . . కాలుచా . | .. చి తే | |
| ;, రిమాపనీ; నినీనీ, | నిద దనిసాసా | నిసనినిదప నిమ | |
| .. నేర మా. . ఇదినీ . | వ . నే . . వు | గా . . . . . క . | |
| 2) పా,+ మామ పసనిద పా మగ రిమ | సా రిమరి మ పా | ప సే నిద పా | |
| గా ర విం.. . చి ర . తి . | . కా . . లుచా | . . చి . తే | |
| ; రీమ పని ని నీ నీ, నిద | నిదని సా నిదా | పా,ని నిమపా, | |
| . నే ర మా . ఇ ది నీ . వ . | నే . . . . వు . | గా . . . . . క . | |
| ; నిసా నీ ద పా,నిమా పా | పమపా నీ దా | దాసని సా సా | |
| . ఈ . రీ తి శ్రీ . వేం. క | టే . . శ నె | ల్లూ . . రి లో | |
| ; నీనినీ నీనిద దనిసా | ; నిరిస నిదా | పా; రి మపని | దని + |
| . కోరిన సతు . లు . . | . కో . . ట్లు . | గా . . దా . . . | . . చెప్పరాదు నీ సిగ్గరితనము |
| ; సానిద పసనిద పమగరి మస | | | |
| . చెప్ప . రా . . . దు . నీ . . . | | | |

## 20. తుదిలేని బంధము

సావేరి రాగం, ఆది తాళం, 15 వ మే. మాయామాళవగౌళ జన్యం

స రి మ ప ని స / స ని ద ప మ గ రి స

శు.రి / శు.మ / ప / శు.ధై / కా.ని / అం.గాం

ప|| తుదిలేని బంధము తోడు నీడై నేను
వదలినా నన్ను వదలదు ఏమి సేతు

చ|| గులిమి కొలుచున్ తీరక కుడువ నియ్యక కొత్త
కొలుచు మీద మీద కొలవగా
కలసిన కర్మపు కలిమిచేత తృష్ణ
వెలితిగాక యిల్లు వెడల దేమిసేతు

చ|| అన్నియు నొక్కమాటే అనుభవింపగ జేసి
కొన్ని వెచ్చములు బనగూడించి
ఇన్నిటా తిరు వేంకటేశ నిర్మలునిగా
నన్ను జేసి నీవు నాకు కలుగ వయ్యా

,,

## భావము

వేంకటేశా ! ఎన్ని జన్మల నుండియో అంతములేని ఈ బంధము తోడునీడగానా వెంట పడి వస్తున్నది. నేను వదిలినా ఆ బంధం నన్ను వదలటం లేదు. నేను ఏమి చేయాలి అయ్యా! నువ్వే నన్ను రక్షించు.

వేంకటేశా ఈ బంధము ప్రతి జన్మలోనూ నా గులిమిని కొలుస్తోంది. (జన్మంటూ ఉన్నాక శరీరం తప్పదు. శరీరమంటూ ఉన్నాక ( చెవి ) శ్రవణేంద్రియం తప్పదు. శ్రవణేంద్రియం అంటూ ఉన్నాక దానిలో గులిమి తప్పదు. అనగా మలము తప్పదు. ఇక్కడ గులిమి(చెవి మలం) పాపానికి ప్రతీక. ప్రతిజన్మలోనూ నాబంధము పాపాలను కొలుస్తున్నదని భావం)

తీరా-ఆ పాపాలని అనుభవించి ఆజన్మలోనే వాటిని అంతంచేద్దాం అనుకుంటే ఆ పాప ఫలాన్ని నా బంధం పూర్తిగా నివ్వదు. మళ్లీ కొత్త పాపాలని ఆజన్మలోని బంధం కొలుస్తుంటుంది(పాపాలను నా బంధం చేయిస్తున్నదని ఆవేదన)

వేంకటేశా ! పుణ్య పాపకర్మములు అన్నింటినీ ఒకేసారి నా చేత అనుభవింప చేసి మోక్షాన్ని ప్రసాదించవయ్యా ప్రతి జన్మలోను గృహోపకరణార్థం చేసేఋణాలను(వెచ్చములు) సిద్ధింప చేయవలసినదిగా (బన గూడించి ) మనవి .(అనగా ఋణవిముక్తి కలిగించమని ప్రార్థన)

అన్నింటిలోనూ నన్ను నిర్మలునిగా చేసి - బంధం నుండి విముక్తి చేసి- నువ్వునాకు కలిగేటట్లుగా- అనగా నువ్వే నేను అయ్యేటట్లుగా నాకు మోక్షాన్ని కలగ చేయవయ్య!

## సావేరి రాగం      తుదిలేని బంధము      ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప‖ | ; ప <u>దమ</u> , గారి సా ; రిగరిస | నిధ - సారిమా , | పా మద పా దా | ‖ |
| | . తు ది . . లేని బం. ధ. ము. | . . తో డునీ . | డై . నే . ను . | ‖ |
| 1) | ; పదాస సారిగ రిసని పదా | ; ప ద ని ద మా | దద పమ గరి సరి | ‖ |
| | . వద లి నా. . న . . . . న్ను | . వ ద . ల దు | ఏ . మి. సే . తు. | ‖ |
| 2) | మా- ప దమ గారి <u>సారిప</u> మగ రిగ రిస | నిధ సారి మా, | పద పద దమ పా | ‖ |
| | . తు ది . లేని బం . . . . ధ . ము. | . . తోడు నీ . | డై . . . . . . . | ‖ |
| చ‖ | ; సరీమ పాపా పా పాపా | పా- మపాద దప | మగరీ మా మా | ‖ |
| | . గులిమి కొలుచు దీ ర | క కుడువ ని . | య్యక కొ త్త | ‖ |
| | ; రిమాప దదపమ గరి గరిసా | ; సా రీ మా | పద పద దమ పా | ‖ |
| | . కొలుచు మీ . . . ద . మీ. ద | . కొ ల వ | గా . . . . . . . | ‖ |
| | ; ప మా పదాసా ; రీసా | ; సరీ గసా | రీ సని రిస నిద | ‖ |
| | . క ల సిన క . ర్మపు | . కలి మేచే | . త . తృ . ష్ణ . | ‖ |
| | ; దరీ సససని దాదా పమపద | సా- రిమా పదద | పమ గరి సరిమా | ‖ |
| | . వెలి తిగా. . క ఇ . . . | ల్లు వెడ లదే . | . . మి. సే . తు | ‖ -----తుది ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ\|\| | ; స రీ గ రీ  స ని దా సా, సా | ; సరీ మమా | ప మా ద పా దా | \|\| |
| | . అ .న్నియు నొ .  క మా. టే | . అను భవిం | ప గ  జే .  సి | \|\| |
| | ; పాపాపమ దదపమ  గరి  సని | దా -  సరి మా ; | పద పద దమ పా | \|\| |
| | . కొ న్నివె .  చ్చ. ము.  లు.  ఒ . | న    గూ. .   . | డిం. . .  చి .  . | \|\| |
| | ; దపమ ప దాస సాసా,సా | సా రీ గాసా | రీ సా సని దా | \|\| |
| | . ఇ . .  న్నిటాతిరువేం.క | టే  . శ ని | ర్మలు ని.  గా | \|\| |
| | , పదా  ససా సనిపా  దా; | మపదరిసా దద | పమ గరి సధ సరి | \|\| మా |
| | . న న్ను  జేసి నీ . .   వు . | నా. . .  .కు క . | లు . గ . వ. య్యు. | \|\| . -  తుదిలేని \|\| |

## 21. తనవారని ఆశ

సామ రాగం, 28 వ.మే. హరి కాంభోజి జన్యం, ఆది తాళం
సరి మప దస / సదపమ గరిస
చ.రి / అం.గాం / శు.మ / చ.ద్వై .

ప|| తనవారని ఆశ తగిలి భ్రమయ నేల
తనువు ప్రాణుల కంటే తగు లేది

చ|| తనువు ప్రాణులు రెండు తగిలి గర్భమందు
వొనరనేకమై ఉదయించి
దినములు చెల్లిన తివిరియా ప్రాణులు
తనువు విడచిపోయి దయ లేక

చ|| ప్రాణికై దేహము పాప పుణ్యము సేయు
ప్రాణి వెంటనే బొంది పాసి వుండదు
ప్రాణి ఎచ్చటైనను బాధల బడకుండ
ప్రాణి రక్షించు బొంది బడితా బోయన

చ|| యెరవుల దేహాలు ఇవి నిజమని నమ్మి
యెరిగీనీ ఎరుగలేరు ఇదియ యేలా
అరయ పరమునకు ఆదిపురుషుడై
పరగు శ్రీవేంకటపతి కలిగి ఉండగా

## భావము

(అన్నమయ్య ఈ కీర్తన లో"జీవుడు"బదులుగా ప్రాణుడు అని విశేష ప్రయోగం చేసాడు).

ప్రాణునికి తనువు కంటే అనుబంధం ఉంటుందా? తనవారని ఆశపడి, తగిలి(మాలిమియై) భయపడుట ఎందుకు?చింతించుట ఎందుకు?ఈ ప్రాణుడు యెంత దయమాలిన వాడో.

తల్లి గర్భములో ఈ జీవునికి ముందు శరీరం వస్తుంది. ఆ తరువాత ప్రాణం వస్తుంది. ఈ రెండూ కలిశాకనే వాడు జన్మిస్తాడు. వానికర్మ వానికేన్ని దినములు ఆయువుని ఇస్తే అన్నినాళ్ళు వుండి కాలము తీరిన తరువాత క్షణం కూడా ఉండక తోసి రాజంటాడు.

ప్రాణి నిమిత్తమాత్రుడు. వాడి శరీరమే పాపపుణ్యాలు చేస్తుంది. ప్రాణి శరీరాన్ని విడిచిన తక్షణమే శరీరం కుళ్ళిపోవడం ప్రారంభిస్తుంది. ప్రాణి ఎక్కడవున్నా బాధలు లేకుండా ఉంటాడు. బొంది ఉన్నంతకాలం ప్రాణుడు దానిని రక్షించుకొనే ప్రయత్నం చేస్తూనే ఉంటాడు.

ఈ దేహాలన్నీ ఎరువు తెచ్చుకొన్నవే. యిది శాశ్వతం కాదని తెలిసినా శాశ్వతం అనే భ్రమ కలుగుతుంటుంది. ఎందుకనో మరి?

వరమునిచ్చే ఆది పురుషుడు శ్రీ వేంకటేశ్వరుడు అని తెలిసినా ఇదంతా ఎందుకంటే అదే వాడి మాయ.

స్వామిని ధ్యానం చేసిన కొద్దీ అంతరంగములో(మనసులో) ఆత్మజ్ఞానము కలుగుతుంది. బయట ఈలౌకిక ప్రపంచములో మనకు ఆత్మ జ్ఞానం రాకుండా అడ్డుపడే తుచ్ఛమైన మాయలు (పెడమాయ) స్వామి ధ్యానములో ఆశ్చర్యముగా తొలగిపోతాయి. భక్తులను రక్షిచే విషయంలో శ్రీవేంకటేశుడు ప్రసిద్ధి పొందాడు. (మంతుకెక్కి) ఓజీవుడా! ఇంకా స్వామిని కొలవడానికి సోమరితనములు ఎందుకు. (మతకములేల) స్వామిని శ్రద్ధగా కొలవమని అర్థము.

సామ రాగం      **తనవారని ఆస**      ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప\|\| | ; స ధా సరీ మమా మా,మా | ; మ పా ద మా | మగరిస రీ రీ | \|\| |
| | . తన వా . ర ని ఆ . స | . త గి లి భ్ర | మ . య . నే ల | \|\| |
| | ; ప పా మ దా ద దా సా, సా | ; ద సా ద పా | మమ గరి సరి మమ | \|\| |
| | . త ను వు ప్రాణు ల కం. టె | . తగు లే . | ది . . . . . . . | \|\| |
| గరి- | సధా సరీ మ మా మా, మా | ; మ సిద , ప ప మ | గారి స రీ రీ | \|\| |
| . . | తన వా . ర ని ఆ . స | . త గి . . లి భ్ర . | మ . య నే ల | \|\| |
| | ; ప పా మ దా ద దా పదసా , సా | ; ద రిసి , దపా | మమగరి సారిప మమ | \|\| గరి- |
| | . త ను వు ప్రాణు ల కం. . . టె | . త గు . లే . | ది . . . . . . . . | \|\| . . తనవారని |

| | | | | |
|---|---|---|---|---|
| చ\|\| | ; ప పాప పా ప పా పమ దప పమమా | ; మ గా గ రీ | స రీ గ రీ రీ | \|\| |
| | . తనువు ప్రాణులు రెం . . . డు . . | . త గి లి గ | ర్భము నం . దు | \|\| |
| | ; రిమా మ మమ గ రి సా సా రి ధ | ; స రీ మ పా | పా ద సే దా పా | \|\| |
| | . వొన ర నే . . . క మై . . | . ఉ ద యిం . | చి . . . . | \|\| |
| | ; మ పా ప ప మ దా; సా సా | ; ద సా రి రీ | సిరిమా మగరీ రీ రీ | \|\| |
| | . ది న ము లు . చె . ల్లి న | . తి వి రి యా | ప్రా . . . . . ణుడు | \|\| |
| 1) | ; ద రీ సి సా సిద రిసి ద ప పా | ; ప ద సి ద పా | మ మ గ గ రి స రీ | \|\| |
| | . తనువు వి డి . చి . పో . యి | . ద య లే . | క . . . . . . | \|\| |
| 2) | ; ద రీ సి సా సి ద రి సి దప దప | మా- పద సి దపా | మమగరి సరిమమ | \|\| గరి- |
| | . తనువు వి డి . చి . పో . యి . | . దయ . లే . | క . . . . . . . | \|\| . . తనవారని |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ;, పా ప పా పాదస్ దప పమమా | ; , మా గ గ రి | రి సా రి గ రి రీ | ‖ |
| | . . ప్రా ణి కై దే . . . . హ . ము | . . పా ప పు . | ణ్యము సే . . యు | ‖ |
| | ;. మా గ గ రి రిసా రి ధా సా | ; సరీ మ పా | పా ద స దా పా | ‖ |
| | .. ప్రా ణి వెం . టనే బొం. బి | . పా . సి ఉం | డ . . దు . | ‖ |
| | ;. పాప పమ ద దా సా , సా | ; ద సా రి రీ | రి రీ సరి మమ గరి | ‖ |
| | .. ప్రాణి యె .చ్చ ట నై . న | . బా . ధ ల | బ డ కుం . . డ . | ‖ |
| | ;, రీ స సా సద రిస దప మా | మా- పదస దపా | మ మ గ గ రి స రీ | ‖ |
| | . ప్రాణి ర క్షిం. చు . . . బొం | బి బడి. తా . | బో . . . య . నా | ‖ --- తనవారని ‖ |
| చ‖ | ; ప పా పా పా పమదప , మా మమమ | గరి-స రీ గ గ స | సా రీ రీ; | ‖ |
| | . యెరవు ల దే . . . . హో లు ఇవి | . . నిజ మ ని. | న . మ్మి . | ‖ |
| | ; మ మా మా, మమ గగ రిస రిధ | సా- సరీ మ పా | పా ద స దా పా | ‖ |
| | . యె రి గీ . ఎ . రు . గ . లే . | రు ఇదియే . | లా . . . . | ‖ |
| | ; ప పా మ దా దా సా సా సా | ; ద సా రి రీ | రిస రీపమ మమ గరి | ‖ |
| | . అర య ప ర ము న కు | . ఆ . బి పు | రు . షు . . డై . . . | ‖ |
| | ; దరీ స సా స ద రిస దప పమ | మా- పదస దపప | మమ గగ రి స రీ | ‖ |
| | . పర గు శ్రీ వేం. క . ట . ప . | తి కలిగి ఉం.డ | గా . . . . . . | ‖-- తనవారని ‖ |

## 22. తన వారలు

సారంగ రాగం(65వ.మే.మేచకల్యాణి జన్యం) రూపక తాళం

ఆ:-స రి గ మ ప ద ని సే / అ:- సే ని ద ప మ రి గ మ రి స

చ.రి / అం.గాం / ప్ర.మ / చ.ధై / కౌ.ని / (శు.మ.అన్యస్వరం)

ప॥ తనవారలు పెరవారలు తొననియెడి వాడెవ్వడు
తను గుణముల దిగ విడచిన ధన్యుండాతడెపో

చ॥ తెగబడి మదన సముద్రము దేహము తోడనే దాటిన
విగత భయుండత డెవ్వడు వీరుండెవ్వడొకొ
పగగొని పంచేంద్రియముల ప్రాణముతోడనె పతికి
జగదేక ప్రీతుండగు చతురుండాతడె పో

చ॥ ఏచిన పరితాపాగ్నుల ఏమియు నవ్వక వెడలిన
ధీ చతురుండత డెవ్వడు ధీరుండెవ్వడ కో
చూచిన మోహపు చూపుల చురు చూండ్ల కెడమియ్యని
రాచరికపు నెర జాణుడు రసికుండాతడే పో

చ॥ చావుకు సరియగు ద్రవ్య విచారపు తగుటల బాసిన
పావను డెవ్వడు బహుజన బాంధవు డెవ్వడెకో
శ్రీ వెంకటగిరి నాధుని చిత్తము లోపల నిలిపిన
దేవ సమానుడాతడే ధీరుడు అతడె పో

## భావము

తనవాళ్ళని పరాయివాళ్ళనే విభేదము(గుణాతీతునికి) వుండదు. అందరూ తనవారనే భావిస్తాడు. అతడు గుణము లన్నిటినీ దిగవిడచిన ధన్యుడు.

అతడు భయము విడనాడినవాడు. మన్మథుడను సముద్ర మధనం జరిగే దేహము వానికున్నా ఆ సముద్రాన్ని దాటగల వీరుడు ఇంకెవరున్నాడు? (ఎవ్వడొకో)

పగతో పంచేంద్రియాలు పీడించే ప్రాణంతో వుండినా, వాటిని జయించగల జగదేకప్రీతుడు అయిన అతడే గొప్ప చతురడు.

విజృంభించిన(ఏచిన) దుఃఖాగ్నుల చేత ఏ మాత్రము బాధింపబడనట్టి (నొవ్వక) చతురుడు ధీశాలి,(ధీరుడు), ఎవ్వరు. మోహపు చూపులు తనపై బడుటకు ఆస్కారమివ్వని రాజఠీవిగల నెఱజాణుడు, రసికుడు అతడే (అతడెపో) మరి యొకడు లేడని భావం.

డబ్బుపై వ్యామోహము చావుతో సరిసమానమైనది. దానికి తగులుకొనక, విడనాడి పుణ్యాత్ముడై ఎవ్వడుంటాడో అతడే జనులందరికీ బంధువు అనవచ్చును. శ్రీ వేంకటేశ్వరుని మనస్సులో(చిత్తములొ)ప్రతిష్టించుకో గలిగినవాడే నిజముగా విద్వాంసుడు, ధైర్యముగలవాడు,స్వాతంత్రము గలవాడు (ధీరుడు) దైవ సమానుడు గాక మరి ఎవ్వరు ఔతారు?

సారంగ రాగం

# తనవారలు

రూపక తాళం

| | | | | | |
|---|---|---|---|---|---|
| ప\|\| | ; స సా రి సా సా సా | పా పా పమదప పమమా | ; మ పా ద పా పా పా | పమరిగ గమారి రీ సా | |
| | . త న వా . ర లు | పె ర వా. . . ర . లు | . తా . న ని యెడి | వా. . . డె. . వ్వడు | |
| | ; మ పా ద నీ సా సా | సా సా సనిదని దపపా పా | ; సా, స నిద పా; | పమరిగ గమారి రీ సా | |
| | . త ను గుణ ముల | విగ వి .డి . చి. . న | . ధ . న్యం . . డా . | త . డె . పో . . . . | |
| చ\|\| | ; ప పా ప పా పా పా | పా పా పమ దప పమ మా | ; మ పా దపా పా, ద | పమరిగ గమారి రీసా | |
| | . తె గ బ డి మ ద | న స ము . . . ద్ర . ము | . దే . హము తో . . | డ . నె . దా . . టిన | |
| | ; దపాద పా పా, ద | పమరిగ గమారి రీ సా | ; పా, పామ పదనీ | సా సని దా సని దపపా | |
| | . వి గత భ యుం. . | డ . త . డె . . వ్వడో | . వీ . రుం . డె . . | . వ్వ . డో . . కో . . | |
| | ; మపా దపా పదనీ | సా; స ద నీ సా సా | ; సా, స సా సా; | రిసని దపమ పద నీ సా | |
| | . ప గ గొని పం . . | చేం.ద్రి . య ము ల | . ప్రా . ణముతో . | డ . . నె . . ప . తి కి | |
| a) | ; సా సా సనిగరి సని | దా దా దరిసని దా పా | ; ప సా సా ని దపపా | పా పా పమ పదా, పా | |
| | . జ గ దే . . . క . | ప్రీ . తుం . . . డ గు | . చతు రుం . డా . . | త డె పో . . . . . | |
| b) | ; సా సా సనిగరి సని | దా దా దరిసని దా పా | ; ప సా సా ని దపపా | రిసని దపమ రిగమమ రిస | |
| | . జ గ దే . . . క . | ప్రీ . తుం . . . డ గు | . చతు రం . డా . . | త . . డె . . పో . . . . | - తనవారలు |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ॥ | ; పా, ప పా పా పా | పా; పమదప పమమా | ; మ పా ద పా ; పా | పా పమ రిగమ*రి రీ సా | |
| | . ఏ . చి న ప రి | తా. పా . . . గ్ను . ల | . ఏ . మియు . న | వ్వ క . వె . డ . లి న | |
| | ; సా, రి సా సా; | పా పా పమదప పమ మా | ; మ పా ద నీ సా; | స ద సా సని దప పా; | |
| | . ధీ . చ తు రుం . | డ త డె . . . వ్వ . డు | . ధీ . రుం. డె . | వ్వ . డో . . కో . . . | |
| | ; సా, ని దా పా ; | పాదనీ సా; సా సా | ; సా సా సా రీ సా | దా దా దరిసని దా పా | |
| | . చూ. చి న మో . | హ . పు జా పు ల | . చు రు చూండ్ల | కె డ మి. . . య్యని | |
| a) | ; పా పదనీ సా సా | సద సని దపపా పా పా | ; ప సా సనిద పా; | పా పా పా పమ పదాప | |
| | . రాచ . రి క పు | నె . ర . జా. . ణ డు | . ర సి కుం. . డా . | త . డె పో . . . | |
| b) | ; పా పదనీ సా సా | సద సని దపపా పా పా | ; ప సా సా ని దపపా | రిసె నిదపమ రిగమ మరిస | |
| | . రాచ . రి క పు | నె . ర . జా. . ణ డు | . ర సి కుం . డా . . . | . . . త . . డె . . పో . . | -తనవారలు |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ॥ | ; సా రీ సా సా సా | పా పా పమదప పమ పా | పా; దా పా, ప పా | పా పమ రిగమ*రి రీ సా | |
| | . చావుకు స రి | యగు ద్ర . . . వ్య . వి | చా. ర పు . త గు | లు ల . బా . . . సిన | |
| | ; సా, రిసా పా; | పా పా మపనిద సని దప | మా- మ పా దనీ సా; | సద దరిసని దపపా ; | |
| | . పా . వ ను డె. | వ్వడు బ . హు . జ . న . | . . బాం. ధవు డె . | వ్వ . డో . . . కో . . . | |
| | ; సా, సనిద పా పమ | పదనీ సా; సా సా | ; సా సా సని సరీ స | సా సని దా సని ద ప పా | |
| | . శ్రీ . వేం. . క ట . | గి . రి నా . ధు ని | . చి త్త ము. లో . . | ప ల . ని లి . పి . న | |
| a) | ; పా పా పమ ప దనీ | సా సని దా సని దపపా | ; మపనిద సని దపపా | పా ; పాపా పమ పదాప | |
| | . దే వ స . మా . . | ను డా . . త . డె . . | . ధీ . . . రు . డు . . | నా . త . డె . పో . . | |
| a) | ; పా పా పమ ప దనీ | సా సని దా సని దపపా | ; మపనిద సని దపపా | రిసని దపమ రిగమ రిసని | |
| . | . దే వ స . మా . . | ను డా . . త . డె . . | . ధీ . . . రు . డు . . | నా . . త . . డె . .పో . . | -తనవారలు |

----

## 23. దైవమా ఓ దైవమా

అభోగి రాగం 22.వ.మే.ఖరహరప్రియ జన్యం.ఆది తాళం

ఆ:- స రి గ మ ద స / అ :- స ద మ గ రి స

చ.రి / సా.గాం / శు.మ / చ.దై

ప|| దైవమా ఓ దైవమా నన్ను
దయ చూడ తగదా దైవమా

చ|| చవి గొంటి నెత్తురెల్లా చను బాలనుచు నేను
భువి తొల్లె నోచితిని పుట్టే నంటాను
ఈవల కడుపులోన హేయమౌతా కూడౌతా
నివిరి నన్నెరగను నిన్నెరిగేనా దైవమా

చ|| మొగి చావుకు వెరతు ముందరగా నను నేను
వెగటు లంపట మైతే వేసారు కొందును
వగపును నగవును వడినొక్క మొకమంటే
తగులైన వాడ నీపై తలపు నాకున్నదా

చ|| మతి భ్రమసితిని కొంత మన్ను నాకు రాజ్యమని
సతులంతా సుతులంటా సంసారి నైతిని
గతియై శ్రీ వేంకటేశ కాచితి వింతటిలోనే
ఇతరుడను ఇంతే నీకు ఏమి భాతి నేను

## భావము

దైవమా!నన్ను దయజూడరాదా? పోనీ నేను వెఱ్ఱివాడిని అనుకొందాము. మరి ఏరికోరి నన్ను సృష్టించిన నీవంత వెర్రి వాడివా?

మా అమ్మ నెత్తురును చనుబాలని త్రాగాను. నేను ఏమి నోచానోగానీ యెంత హేయమైన బ్రతుకు గడిపాను. నా మల మూత్రాలలోనే పడి ఆ కంపు భరిస్తూ ఎవరో శుభ్రపరిస్తే గానీ వీలులేని స్థితిలో బ్రతికాను. ఇంతా చేసి నే నెవరినో ఎక్కడ నుంచి వచ్చానో తెలియదు. యిక నిన్నెట్లాఎరుగుదును దేవా!

పుట్టుక తెలియని నాకు చావు అంటే తగని భయం. కానీ నేను పెట్టుకొన్న లంపటాలైన నా స్నేహితులను, నాఆప్తులను, నా బంధువులను విడువలేను. ఆ లంపటాలకోసం శ్రమపడతాను. (వేసారుకొందు). అదేమీ వింతయోగానీ వున్న ఒక్క మొగము తోనే ఏడుపూ ప్రదర్శిస్తాను. నవ్వూ ప్రదర్శిస్తాను. అనేక విషయాలపై తగులుకుంటాను. నీ గురించి ఆలోచన నాకున్నదా?లేదు దేవా! లేదు.

మతి భ్రమించినవాడిలా నీవు సృష్టించి ఇచ్చిన ఈ భూమిలో కొంత నా రాజ్యము అనుకొంటుంటాను. సతులు, సుతులు అనుకొంటూ సంసారసాగరంలో మునిగిపోయాను. అంత్య కాలంలో శ్రీ వెంకటేశుడే నాకు గతియై కాచినవాడు. కానీ నీవే నేనని గ్రహించలేకున్నాను. ఏమి భ్రాంతిని(భ్రాంతి) పెట్టావు ప్రభూ !

అభోగి రాగం | దైవమా ఓ దైవమా | ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప॥ | ; దాసా సద దామా మగరిస | ధా, - సరీ గా | మా ; ; ; | |
| | . దై . వ . మా . ఓ . . . | . . దై . . వ | మా . . . | |
| 2 | ; మదరిస సద దామా మగరిస | ధసధ - సరీగా | మా; మా మా | |
| | . దై . . . వ . మా . ఓ . . . | . . . దై . వ | మా . న న్ను | |
| | ; గమా దాద దారిస దామా | ; గమదా దా | సా ; ; ; | |
| | . దయ చూడ తగ . దా . | . దై . . వ | మా . . . | |
| | ; దసా రిరీ గగరిస గరిసద | మా మదమ గరి గ | మా; దమగరి | గా-॥ |
| | . నే . వెత్రి వా . . డ నై . . తే | . నీ . వు . వె . ర్రి | వా . . . . . | . ॥---దైవమా ॥ |
| చ॥ | ; దసా దామ మరి గా గరి సా | రిధా సా,సా | రిగా మా, మా | |
| | . చ వి గొంటి నె . త్తు రె . ల్లా | చన్ను బా.ల | నుచు నే . ను | |
| | ; గమా దదా దా, <u>రిస</u> దామా | రీగా మరి గా | గరిరీ సా ; | |
| | . భువి తొల్లె నో. చి . తి ని | పుట్టే . . నం | టూ. . ను . | |
| | ; దమా దసా సిసారి దాసా | దాస రీ , రీ | రిసరిగ గరిరీ | |
| | . ఈ . వ ల కడుపు లో న | హేయమౌ. తా | కూ..డౌ.తా. . | ---దైవమా ॥ |
| a) | ; రిగామమా మరిగా గరిసా | ;, దా మదా | సా, దసా; | |
| | . ని వి రి న న్నె . ర గ . ను | .. ని న్నె రి | గే . . నా. | |
| | ; దమా దసా సిసారి దాసా | దాస రీ , రీ | రిసరిగ గరిరీ | |
| | . ఈ . వలకడుపు లోన | హేయమౌ. తా | కూ..డౌ.తా. . | |
| b) | ; రిగామమా మరిగా గరిసా | ;, దా మదా | సరిగా గరిరీ | సా-సద రిసద మా ॥ |
| | . ని వి రి న న్నె . ర గ . ను | .. ని న్నె రి | గే . . నా. | . దై . . . వ . మా ॥ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖2) | ; దసా దామ మరి గా గరి సా | ; దా స రిరీ | గ సా రీ గ మా ‖ | |
| | . మొగి చావు కు . వె ర . తు | . ముందరగా | నను నే . ను ‖ | |
| | ; గమా ద దా దారిస దమదా | ; దసాదమా | మరిగా గరిసా ‖ | |
| | . వెగ టులం పట . మై . తే | . వే . సరు | కొం.. దు.రు ‖ | |
| | ; దమా దస సా <u>సారి</u> ద సా | ; దసా రీరి | రిగా <u>గరిరీ</u> , రీ ‖ | |
| | . వ గ పు . ను నగ వును | . వ డి నొక్క | మొక మం . . దే ‖ | |
| | ; రిగా మామ మరీగ గరిసా | ; ద రిస దమా | మగ మా దమదా ‖ | |
| | . తగు లైన వా . డ నీ .పై | . త ల . పు నా | కు . న్న దా . . ‖ | దైవమా ‖ |
| చ‖3) | దసా దమామా <u>మరి</u> గా <u>గరి</u> రీ సా | ; రి దా సా స | రీ, గమామా ‖ | |
| | మతి భ్రమ సి తి . ని కొం. . త | . మన్ను నాకు | రా. జ్యమని ‖ | |
| | గమా దా, దా ద <u>రిస</u> , దమా దా | ; ద సా దామ | మరిగా గరిసా ‖ | |
| | సతు లం. టాసు తు . లం . టా | .సం . సారి | నై . . తి . ని ‖ | |
| | దసాదమా దా సాససా, సా | దసా రి రీ రీ | రిగా <u>గరి</u> రీ రీ ‖ | |
| | గతియై . శ్రీ వేంకటే. శ | కా . చి తి విం | తటి లో . . నే ‖ | |
| | ; రిగా మమా మరిగా గరిరీ | ; దమ ద సాస | సరిగా గరిరీ ‖ | సా |
| | . ఇత రుడ ను . . ఇంతే | . నీ . కు ఏమి | బా.తి నే . ను ‖ | . - దైవమా ‖ |

# 24. దేహంబొకటే

సూర్యకాంతం (17వ.మే)రాగం, ఆది తాళం
స రి గ మ ప ద ని స / స ని ద ప మ గ రి స
శు.రి / అం.గాం / శు.మ / ప / చ.ధై /కా.ని

ప|| దేహంబొకటే దేహియు నొకడే
దాహం బెంతట తనియునో తలపు

చ|| వినుకలి వెంట వెడలీ తలపు
కనికలివెంట కదలీ తలపు
కొన నాలుక మది కూడీ తలపు
తునిగిన యెన్నెన్ని తునకలో తలపు

చ|| నయమగు చోటను నవ్వీ తలపు
భయమగు చోటను బడలీ తలపు
లయమై నిద్రల లవమౌ తలపు
క్రియ నెందరి పంగెనయో తలపు

చ|| భావించిన గతి పారీ తలపు
వేవేలు గతుల వెలసీ తలపు
శ్రీవేంకటపతి చిత్తము లోపల
నీవే తెలుపగ నినుగనె తలపు

# భావము

వేంకటేశా! దేహం కలవాడు (దేహి, ఆత్మ, వేంకటేశుడు), దేహం (శరీరము) ఒకటే. నిన్ను చూడాలనే నా ఆలోచనకు దాహం తీరి ఎప్పుడు తృప్తి పడునో!

వేంకటేశా! విన్న ప్రతి దాని వెంట నా ఆలోచన పరిగెడుతుంది. అలాగే చూసిన ప్రతి దాని వెంట నా ఆలోచన పరుగులు తీస్తుంది. నాకు చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. నాలుక చివరతో మరియు మనస్సుతో నా ఆలోచన కలిసి ఉంటుంది. ఒక్కొక్కసారి అది తుని గి పోతుంది. ఆ తునిగిన సందర్భంలో ఆ ఆలోచన ఎన్నెన్నితునకలు అవుతుందో చెప్పలేకపోతున్నాను.

వేంకటేశా! కొంత ప్రయత్నం చేస్తే చాలు కొన్ని పరిస్థితులు చక్కబడతాయి. కానీ అదేమిటో తెలియదు కానీ ఎంతప్రయత్నం చేసినా చిన్నపాటి పరిస్థితి కూడా చక్కబడని సందర్భంలో నా ఆలోచన నన్ను చూసినవ్వుతుంది.భయం కొలిపే సంసార పరిస్థి తులు ఉన్నచోట విముక్తి కోసం ప్రయత్నం చేయకుండా నా ఆలో చన అలసట పొందుతుంటుంది .. అలాగే ఎప్పటికప్పుడు నాశన మవుతుంటుంది. నిద్రను పొందుతూ అతి సూక్ష్మంగా మారుతుం టుంది . పనిచేసే సమయంలో ఈ ఆలోచన ఎంత మోసం చేస్తూ ఉంటుందో చెప్పలేనయ్యా!

వేంకటేశా ! ఒక్కొక్కసారి ఈ ఆలోచన నేను ఎలా భావిస్తానో - ఆ మార్గం వెంబడి పరిగెడుతుంది. ఇంకొకసారి నా వశంలో లే కుండా వేలవేల మార్గాలలో ప్రయాణం చేస్తుంటుంది. వేంకటేశా! నీ అనుగ్రహం కలిగింది. నా మనస్సు లోపల నీవు తెలుపగా-నిన్ను నాలో చూసే అదృష్టాన్ని ఈ ఆలోచన కలుగచేసింది. నిన్ను సంద ర్శించి నా ఆలోచనకు కు దాహం తీరి తృప్తి పడింది. ( పల్లవిలోని ప్రశ్నకు చివరి చరణంలో కవి జవాబిచ్చాడు)

సూర్యకాంతం రాగం — దేహంబొకటే — ఆదితాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప\|\| | ; ని ధా ని సా రీ రీ రీ ; | ; రి గా మగ రీ రి | సా సా సా ; | \|\| |
| | . దే . హం . బొ క టే . | . దే . .హి . యు . | నొ క డే . | \|\| |
| | ; సా రి గా, మా ; మా మా | ; మ పా ద ద ప | ప మ - గ ప మ గ రిరి | \|\| సా ----- |
| | . దా హం . బెం . త ట | . త ని యు నో . | . . త . ల . పు . | \|\|-----దేహం\|\| |
| చ\|\| | ; ద దా ద దా ప ద ద ప పమమా మా | ; గ మ గ రి స రి | గా గా మా ; | \|\| |
| | . వి ను క లి వెం . . . . . . ట | ; వె డ . లీ . . | త ల పు . | \|\| |
| | ; గ మా ప దా దా ; ద ద ప మ | ; ద దా దా ప | ద ని సం ని ద ద ప మ | \|\| |
| | . క ను క లి వెం . ట . . . | . క ద లీ . | త . ల . పు . . . | \|\| |
| | ; మ మా ద నీ సాం సాం సాం సాం | ; సాం సాం , ని | రీం రిం సం సాం ; | \|\| |
| | . కొ న నా . లు క మ ది | . కూ డీ . . | త ల . పు . | \|\| |
| | ; ని నీ ని నీ ని ద సం ని ద ప మా | ; మ మా ప దానిద | ప మ - గ ప మ గ రి రి | \|\| సా ----- |
| | . తు ని గి న యె . న్నె . . . న్ని | . తు న క లో . . | . . త . ల . పు . | \|\| -----దేహం\|\| |
| చ\|\| | ; ద దా ద దా సం ని ద ప మ మ మా | , గాపమ గ రి స రి | గా గా మా ; | \|\| |
| . | . న య మ గు చో . . . . ట ను | న . . . వ్వీ . . | త ల పు . | \|\| |
| | ; గ మా ప దా దా ; దా దా | ; ద దా దా ప | ద ని సం ని ద ద ప మ | \|\| |
| | . భ య మ గు చో . ట ను | . బ డ లీ . | త . ల . పు . . . | \|\| |
| | ; మ మా ద నీ సాం ; సాం సాం | ; సం సాం సాం ని | రీం రిం సం సాం ; | \|\| |
| | . ల య మై . ని ద్ర ల | . ల వ మౌ . | త ల . పు . | \|\| |
| | ; ని నీ నీ , నీ ని ద సం ని ద ప | మా - మా మ ప గ ప | మ గ రి రి సా సా | \|\| |
| | . క్రి య నెం ద రి . పం . . . | . గె న . యో . | . . త . ల పు | \|\| ---దేహం\|\| |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ;దా ,దా ,దా దా సని దప | మ మ - గాపమ గరిసరి | గా గా మా ; | ‖ |
| | .భా విం చి న గ. తి. | . . పా . . . రీ. | త ల పు . | ‖ |
| | ;గా ,మా ప గప మగ రిరిసా | ;స రీ గ మా | పా దా ద ప ప మ | ‖ |
| | .వే . వే లు గ . తు . ల. . | . వె ల సీ. | త ల పు. . . | ‖ |
| | ;మా ,ద నీ సా సా సా సా | ; , సా స స ని | రీ రి స సా సా | ‖ |
| | . శ్రీ వెం. క ట ప తి | చి త్త ము . | లో . . ప ల | ‖ |
| | ;నీ నీ , నీ ని ద స ని దప | మా - గ గా మ పా | గప మ గ రి రి సా | ‖ |
| | . నీ వే . తె లు . ప. గ . | . ని ను గ నె | త. ల . పు. . | ‖ ---దేహం‖ |

# 25. నాకు నీవు కలవు

రేవతి రాగం(14వ.మే.వకులాభరణ జన్యం).ఆది తాళం
స రి మ ప ని స / స ని ప మ రి స
శు.రి / శు.మ / ప / కై.ని

ప|| నాకు నీవు కలవు హరి నాలోపల నుండి
పైకొని ఇన్నియు బదుకనీ వయ్యా

చ|| పసిగొని ఋణాను బంధము కొలదే
పసులును పడతులు బహు సుతులు
వసముగావు తమ వంతులు దీరిన
పసగా అవియే బదుకనీవయ్యా

చ|| పెనగొని భటులకు పెట్టిన కొలదియు
పనులును కీర్తులు పంతములు
అనువులు తప్పను అవి కడమైతే
పనివడి ఇవియే బదుకనీవయ్యా

చ|| కడు సంపదలును కాలము కొలదే
బడిబడి చవులై ఫలియించును
యెడపక శ్రీవేంకటేశుడిచ్చెనివే
పడసితి ఇవియును బదుకనీవయ్యా

# భావము

ఓ శ్రీహరీ ! నీవు నీలోనే అంతరాత్మగా వుండి నాకు గలవు. పూనుగొని మేము ఎట్లా బతగాలనుకొంటున్నామో మా భావనలను చెప్పనీయ వయ్యా.

ఋణానుబంధము వలన పశువులు, భార్య, సంతానము జీవికి ప్రాప్తిస్తుంది. పనివేళ వీరంతా ఒకరికొకరు వాసమై కొన్నాళ్ళు కలిసివుండి అకస్మాత్తు గా తమవంతు తీరగానే విడిపోతుంటారు. మమ్మల్ని ఇలాగే బతగానీయవయ్యా

నాకోసము నియమించబడిన భటులు, నేను సేవించిన దొరలూ, వారికి చేసిన సేవలు, నాకు లభించిన కీర్తి, నేను పట్టిన పంతాలు ఎన్నో వున్నాయి. అవన్నీ తొలగిపోయి కొన్నాళ్ళకు అనువుగాక వాటంతట అవే వెళ్లి పోతాయి. మమ్మల్ని ఇలాగే బతుగానీయవయ్యా.

జీవులకు వారివారి కర్మానుసారము అన్ని సంపదలు ఆయా కాలములో వచ్చి పోతూ ఉంటాయి రుచిగా ఫలప్రదాయినులుగా ఉంటాయి కూడా. ఏ జీవిని విడువక ఇవన్నీ శ్రీ వేంకటేశుడు ఇచ్చినవే గదా ! ఇందునా గొప్పదన మేమున్నది. అన్న స్పృహతోనే మమ్ము బదుకనీయ వయ్యా .

రేవతి రాగము

# నాకు నీవు కలవు

ఆది తాళము

| | | | | |
|---|---|---|---|---|
| ప‖ | ; రీ మ పనీ నీ పమమా రీ రి స | రి సా ని పా నీ | స సా రీ, సా | ‖ |
| | . నాకు నీ . వు క . . ల వు . | హరి నా . లో | ప ల నుం . డి | ‖ |
| | ; సరీ మమా పా పా నిని పమ | ; మ పాని పనిసా | ; సని పమ రిరి | ‖ సా- |
| | . పై . కొని ఇ న్ని యు . . . | . బ దు క నీ . . | . వ . . . య్యా . | ‖ . |
| చ‖ | ; రిమా మమా మాప పమ మా | రిస నీ సా సా | రీ సా సా ; | ‖ |
| | . పసి గొ ని ఋణా . . ను | బం . . ధ ము | కొల దే . | ‖ |
| | ; రి రీ రి రీ ; రిరీ మమా | ; రీ మా పా | పా పని నిప పమ | ‖ |
| | . పసులును . పడ తులు | . బ హు సు | తులు. . . . . | ‖ |
| 1) | ; మపానిసా; సా రీ సా | ; , సా స సా | సా; సా రిరి | ‖ |
| | . వ స ముగా. వు త మ | . . వంతులు | దీ . ల న . | ‖ |
| 2) | | | | |
| సని | మ పా ని సా; సా రీ సా | ; , సా స సా | ని సరీ, స సా | ‖ |
| . . | వ శ ముగా. వు తమ | . . వంతులు | దీ . . . లి న . | ‖ |
| | ; పనీ పనిసా రి రి రిసని పపమా | ; రిమా ప నీ | ; సనిపమ రిరి | ‖ సా- |
| | . పస గా . . . . అవి . యే . . | . బదు క నీ | . వ . . . య్యా . | ‖ . ------------------- నాకు నీవు ‖ |

చ|| ; రిమా మమా మా పానిప మరిసా | ;, సా నిపప నీ | సా సా రీ సా ||
. పెన గొని భ టు . . . లకు | . . పెట్టి . న | కొలదియు ||
; సరీ మమా రిమ పా పా ని ని | పమ- రీమాపా | పని సని నీ ; ||
. పను లను కీ . . ర్తు లు . | . . పంతము | లు . . . . . ||
; నిసా నిప నీసా ; రీ సా | ; నిసా సిసా | సా ; రిరి సని ||
. అను వు . లు త .ప్పు ను | . అవి కడ | మై . తే . . . ||
; పనీ సరీ ; సని పమ మా | ; రిమా పనీ | ; సనిపమ రిరి || సా -
. పని వడి . యివి యే . . | . బదు కనీ | . వ . . . య్యా . || . ------------------- నాకు నీవు ||

చ|| ; మమామా, ప ని నిపామ రీ సా | ; నిసా నిపప నీ | సా సా రీ సా ||
. క డు సం. ప . ద . . లు ను | . కా . ల . ము | కొ ల దే . ||
; సరీ మమా పా పా పని నిప | పమ- రిమాపా , | పని సని నీ ; ||
. . బడి బడి చ వు లై . . . | . . ఫలియిం . | చు . . . . . ||
; నిసా నిప నీ సా, సా, సా | రిరి సా సా సా | సా సా రిరి సని ||
. యెడ ప . క శ్రీ . వేం . క | టే . . శుడి | చ్చెని వే . . . ||
; పనీ సరీ రిరి సని పమ మా | ; రి మామ పని | నీ సనిపమ రిరి || సా
. పడ సితి ఇ . వి . యు . ను | . బ దు క నీ . | . . వ . . య్యా . || . ------------------- నాకు నీవు ||
.

## ౨౬. నిరంతరంబు నీ మాయే

హంసానంది రాగం.53 వ.మే.గమనశ్రమ జన్యం. ఆది తాళం

ఆ:- సరిగమ దనిస / అ:- సనిదమ గరిస

చ.రి / అం.గాం / ప్ర.మ / చ.ధై / కై.ని

ప|| నిరంతరంబును నీ మాయే పరం
పరములాయ పాపవే నీ మాయ

చ|| మును తల్లి గర్భమున ముంచెను నీ మాయ
వెనుక జనించినట్టే వెలసె నీ మాయ
అనుగు కౌమార బాల్యయవ్వనము నీ మాయ
జనులకు దాటరాని జలధి నీ మాయ

చ|| ఆస నీమాయ అంగము నీ మాయ
ఈసున కామ క్రోధములు ఇవి నీ మాయ
దాసులను సంసారమున వలచెట్టే నీ మాయ
గాసిబడి యిక నెట్టు గడచేను నీ మాయ

చ|| ఎదురెల్ల నీ మాయ ఇహమెల్ల నీ మాయ
పొదలి స్వర్గ నరక భోగము నీ మాయ
అదన శ్రీ వేంకటేశ అంతరాత్మవు నీవే
ఇదే నీకే శరణంటి ఇకనేల మాయ

## భావము

స్వామీ నీ మాయే ఎల్లప్పుడూ(నిరంతరం) వరుసగా ఒకదాని తరువాత ఒకటిగా(పరంపర) వస్తూనే ఉంటాయి. అట్టి నీమాయ ను విడిపించ రాదా ?బాపవే

పూర్వం(మును)నేను నాతల్లి గర్భమున వున్నపుడు నీమాయ నన్నుముంచివేసినది. వెనుక జన్మ గుర్తులేకుండా చేసింది. నీ మాయ శిశు,బాల్య,యవ్వనములలో నన్ను చుట్టివేసినది. నాలాంటి సామాన్య జనులకు నీ మాయా సముద్రాన్ని (జలధి) దాట రానిది కదా .

మాకు నీవే ఆశ అనే మాయని అంటగట్టావు. శరీరము (అంగము) అనే మరొక మాయను దానికి జత గట్టేవు. ఈర్ష్య, కామ, క్రోధాలనే మాయలో ముంచి గొప్ప మాయ చేసావు. యిక ఈ సంసారములో నీమాయ మమ్మల్ని వలపట్టి పీడిస్తూనే వుంటుంది. ఈ సంసార సాగరంలో ఈది ఈది అలసిపోతున్నాము. (గాసిబడి). యిక నీమాయను ఎట్లు దాటగలము ? (గడచు)

మా ఎదుట(ఎదరెల్ల) నున్నదంతా నీమాయే. ఇహలోకమంతా నీ మాయే. స్వర్గ భోగాలు, నరక యాతనలు అన్నీ నీ మాయయే. ఓ శ్రీ వేంకటేశ్వరా ! నా అంతరాత్మలో నున్నది నీవే. యిక నేను నిన్నే శరణు అంటున్నాను. ఇంకా నీ మాయ నా కెందుకు?

హంసానంది రాగం

# నిరంతరంబును నీమాయే

ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప‖1) | సా సా; సా స సనిద మగ గా | ; గమద గమ గ | రి రి సా సా సా | ‖ |
| | ని రం . త రం . . . బు . ను | . నీ . . మా . . | యే . . ప రం | ‖ |
| సరి - | గగామ దని సని దమా మ దా | నీ సా ; సా | సని గ రి రిససా ; | ‖ |
| . . | పరము లా . . . య. బా . | ప వే . నీ | మా . . . య . . . | ‖ |
| 2) | సా సా ; సా స స నిద సని దమ | గా- గమ ద గ మగ | రిరి సా సా సా | ‖ |
| | ని రం . త రం . . . బు. ను . | . నీ . . మా . . | యే . . ప రం | ‖ |
| సరి - | గగామ దని సని దమా మ దా | నీ సా ; సా | సని గ రి రిససా ; | ‖ |
| . . | పరము లా . . . య. బా . | ప వే . నీ | మా . . . య . . . | ‖ |
| చ‖ | గ గా గా, గా మదమ గరి గా గా | ;, గా మ దా | గమగ రిరి స సా | ‖ |
| | మునుత. ల్లి గ . . ర్భ . మున | . . ముంచెను | నీ . . మా . . య | ‖ |
| | ; నిగారి సా సని దమ దనిసా | ; స రి గ మా | స స నిద మా గా | ‖ |
| | . వె న క జ నిం . చి . న . ట్టే | . వె ల సె నీ | మా . . . య . | ‖ |
| | ; స నీ దమా దని సని రిసి సా | ; సా రి గ గ గ | మ మ గ రి రి స సా | ‖ |
| | . అనుగు కా మా . . ర బా . ల్య | . య వ్వ న ము లు | నీ . . మా . . య | ‖ |
| 1) | ; నిగారిసా సా, ని దమదా | ; మ దా ని సా | నీ, ద మా దా | ‖ |
| | . జనులకు దా. ట రా. ని | . జ ల ధి . | నీ . మా . య | ‖ |
| 2) | ; నిగారిసా సా, ని దమదా | ; మ దా ని సా | సనిద మగమ దని | ‖ |
| | . జనులకు దా. ట రా. ని | . జ ల ధి . | నీ . . మా . . య . | ‖ --నిరంతరంబు ‖ |

చ||

| | | | |
|---|---|---|---|
| ; గామా దా దమగ రిరిస సా | ; , సా రి గా | మ రీ గా, గా | |
| . ఆ . స నీ . . మా . . య | . . అం గ ము | నీ . మా. య | |
| ; గా మ ద దా దా, దా, దా | ద మ దా , ని సా | రిసని దనిద దా | |
| . ఈ సున కామ , క్రో . ధ | ములు . . ఇ వి | నీ . . మా . . య | |
| సా ని ద మా దని సా, ని రిససా | స రీ గా, గా | మమగ రిరిస సా | |
| దాసుల ను సం . సా. ర ము . న | వ ల చె . ట్టి | నీ . . మా . . య | |
| ని గా రి సా సా ని రి సని దమ దా దా | ; స నీ దమద | సనిద మగమ దని | |
| గా . సి బ డి యి . క . నె . . ట్టు | . గ డ చే . ను | నీ . . మా . . య . | --నిరంతరంబు |

చ||

| | | | |
|---|---|---|---|
| గ గా గా, గా మమ గ రిరిస సా | స రీ గా, గా | మరీ గా, గా | |
| యెదురె . ల్ల నీ . . . మా . . య | ఇహ మె. ల్ల | నీ . మా . య | |
| ; గ మా ద దా దా దా దా దా | ; మ దా ని రిసే | నిదా నిమా దా | |
| . పొ ద లి స్వ ర్గ . న ర క | . భో . గ ము . . | నీ. మా . య | |
| ; సనీదమా దని సని రీసా | ; సా రి గా, | గ గా మమ గ రిరి | |
| . అదన శ్రీ వేం . క . టేశ | .అం త రా. | త్మవు నీ . . . వే . | |
| సా ని గా రిసని రీసని ద మదా | గ మా దని సా సా | సని దమ గమ దని | |
| . ఇ దె నీ . కే శ . ర . ఇం . టి | ఇక నే . . ల | మా . . . య . . . | --నిరంతరంబు |

## 27. నీయందు కడమా

మధువంతి రాగం. 59వ.మే ధర్మవతి జన్యం. ఆది తాళం

ఆ:- సగమ పని దసే / అ:- సని దప మగరిస

సా.గాం / ప్ర.మ / కా.ని / చ.ధై / చ.రి

ప|| నీయందు కడమా నిండు దొరవు నీవు
యీ నాయము లోకపు నడవదే కదరా

చ|| సగము చీకటియు సగము వెలుంగును
జిగియొక దినమున చెలగీనటా
నిగిడినీ గుణములు నిజమును కల్లయు
ఒగి నీకు కలుగుట ఉచితమే కదరా

చ|| చేదు కాకరను చెరకున తీపును
పోదితో ఇట్టే పొడమీనటా
నేదల మతి నొలసియు నొల్లమియును
యీదెస నీ కిది ఇటు తగు కదరా

చ|| శ్రీ వేంకటేశ్వర చిగురును చే గయు
ఓ వల ఒక మాన నుండీ నట
నీ వల వినయము నిటు రాజసము
తావాయ నీ రతి తగు తగు పదరా

## భావము

స్వామీ నీ యందు దోషముంటుందా ? ( కడమా ) నీవు పరిపూర్ణుడవైన దొరవు. ఈ లోకంలో నీ చరిత్రే(నడవడి) కదరా న్యాయమైనది.

ఒక్క దినములో సగము చీకటి, సగము వెలుగుల (జిగి)పగలు వున్నట్లు ప్రకాశిస్తూ(చెలగు) ఉంటాయి కదా, అలాగే పాటించు (నిగిడి) నీ గుణములలోను నిజము, అబద్ధము వుంటుంది. పూనికతో అవి నీకు కలుగుట అతి సహజమే. అవి నీకు యోగ్యమైనవే(ఉచితమే ) కదా.

కాకర కాయ చేదుగా ఉండుట, చెఱకు తీపిగా ఉండుట వాటికి సహజముగా పుట్టుకతో(పొడమి) వచ్చిన రుచులట. చిత్ర గతులున్న మనస్సుకు స్వీకార తిరస్కారములు సహజమే కదా? ఈ విధముగా నీకు స్వీకార తిరస్కారములు సహజమే. అవి నీకు తగినవే (తగు) కదరా.

ఓ శ్రీ వేంకటేశ్వరా ! చెట్టు కొమ్మలలో చిగురు వుంటుంది చేవగల (చేగ) కొమ్మలు ఉంటాయి. ఒక చెట్టులోనే ఇలాంటి భిన్నమైనవి ఉండటం సహజమే కదా ?

మధువంతి రాగం

# నీయందు కడమా

ఆది తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప\|\| | ; సగా మా దప మగగా రిసరీ సా | ; సగరి సని ధా | సా రిసరి రీ రీ | |
| | . నీ . యందు. క . డ మా . . . | . నిం.డు దొర | వు నీ . . వుయీ | |
| | ; స గా మ పా పనినీ రిసెసా నీ | ; నిసా రి నిరి | సని దప మగ మా | సా- |
| | . నా . యము లో. . క . . వు | . నడ వ డే . | . . క . ద . రా | . - నీయందు - |
| చ\|\| | ; మగామ పా; పా పా పా | ; సగామ దపపా | మగా, రిసరీ | |
| | . స గ ము చీ . క టియు | . సగము వె . . | లుం . . గు . ను | |
| | ; మ పా ని దా సా సని దపపా మా | ; పమదప మగ | ; మా పా; | |
| | . జిగి యొక బి న . ము. . న | . చె . ల. గీ . | . న టా . | |
| | ; సనీ దపా ; సనా సనా | ; పనీ సగా | రిసనీ సా రీ | |
| | . నిగి డినీ . గుణములు | . నిజమును | క . . ల్లయు | |
| | రిగాసా, రీ నిరిసని దా దపపా | ; పనీ దపా | ; దప మగగా రీ | |
| | ఒగి నీ . కు కలు . . గు ట . . | . ఉచితమే | . క . ద . . రా | నీయందు -- |
| చ\|\| | ; మపాద మదపమ గారి రీ | ; రి గా రి గా | రిసనా ; సా సా | |
| | . చే . దు కా . . . క ర ను | . చె ర కు న | తీ . . . వు ను | |
| | ; స గా మ పా, మ ద ప మా ; | ; పనీ దనిస | సనిద పా పా | |
| | . పో . ది తో. . ఇ . ట్టే . | . పొడ మీ. . | . . . . న టా | |
| | ; పనీ సరీ నీరిసె నినీ నినీ | నీ- నిరిసస నిద | నీ సా సా ; | |
| | . నే . దల మతి . నొల సి . | యు నొ . . . ల్ల . | మియు ను . | |
| | ; సగా రిసా నీ సరి నిద పా | ; సనీ దపా | మపసని దపమగా | |
| | . యీ. దెస నీ . . కి . బి | . ఇటు తగు | క . ద . రా . . . | -- నీయందు |

| | | | | |
|---|---|---|---|---|
| చ॥ | ; మపాగామ పా; పా పా | ; మ పా ని దా | మదపమ గారీ | ॥ |
| | . శ్రీ . వేంక టే. శ్వ ర | . చి గు రు ను | చే . . . గయు | ॥ |
| | ; రీగ రిగా స రీగరి రిసస్సా, నీ | ; నిసా గగా | ; మా పా; | ॥ |
| | . ఓ . వల ఒ క . . మా. . . న | . నుం . డీ . | . న ట . | ॥ |
| | ; నీరిస్స నిద పా సా సా సా సా | ; ప నీ స గా | రీ రీ రీ ; | ॥ |
| | . నీ . . .వ ల వి న య ము | . ని టురా . | జ స ము . | ॥ |
| | నీ, సా, రీ నిరిసని దా పా | ; సనీ దపా | సని దపమా గా రీ | ॥ |
| | తా. వా. య నీ . . . ర తి | . తగు తగు | ప . ద . . రా . | ॥ -- నీయందు |

## 28. నీవెంత నే నెంత

శివరంజని(హిందూస్థానీ)రాగం, రూపక తాళం

స రి గ ప ద స / స ద ప గ రి స

చ.రి / సా.గాం / చ.ధై / శు.ధై

ప|| నీ వెంత నేనెంత నీకు నాకు నెంత దవ్వు
దైవమా సిగ్గు పడక తగిలేను నేనుగాక

చ|| చెంది నీకు బ్రహ్మాదులు సేవలు సేయగాను
ఇందు మాసేవలు నీకు ఏడకు వచ్చును
పొంది వశిష్ఠాదులు అట్టే పూజలు సేయగాను
సందడి మా పూజలు సరకా నీకు

చ|| సనకాది యోగులు సారె నిన్ను తలచగాను
ఎనసి మా తలపు నీకు ఏడ కెక్కును
నునుపుగా శేషాదులు నుతులు నిన్ను చేయగాను
పనివడి మా నుతులు బాతి ఆయేనా నీకు

చ|| కిట్టి నారదాదులు నీ కింకరులై ఉండగాను
ఇట్టే నీదాసుడ ననుట ఎంత కెంత
ఒట్టి శ్రీ వేంకటేశ మాకొక ఉపాయము కద్దు
పట్టి నీ దాసుల బంటు బంట అయ్యేనికను

# భావము

నువ్వెక్కడ? నేనెక్కడ? నీకు నాకు ఎంతో దూరం ఉంది. అయినా నిన్ను ఆసక్తితో భక్తితో తెలుసుకోవాలని సిగ్గు లేకుండా నీ దగ్గరకు వచ్చాను. ఎంత పిచ్చి వాడినో కదా! (తనకు సాధ్యంకాని పనులు చేయటం మొదలుపెడితే, తప్పు జరిగితే నలుగురు నవ్వుతారు. అప్పుడు సిగ్గుతో తల దించుకోవలసి వస్తుంది. ఇది తెలిసి కూడా సిగ్గుపడవలసి వస్తుందని తెలిసి కూడా నీదగ్గరకు చేరానని నైచ్యానుసంధానం)

వేంకటేశా ! అక్కడ ఆ లోకాలలో ఆ బ్రహ్మ మొదలైన వారు నిన్ను మనస్సులో పొంది నీకు సేవలు చేస్తుంటే - ఇక్కడ మేము చేసే సేవలు నీకు లెక్కకు వస్తాయా? ( వారి సేవల ముందు నా సేవ దిగదుడుపని భావం) ఆ వసిష్ఠుడు మొదలైన మహర్షులు నిన్ను మనస్సులో పొంది- నీకు అధికంగా (అట్టే) పూజలు చేస్తుండగా ఇక్కడ మా బోటివాళ్ళు సందడిగా చేసే పూజలు నీకులెక్కకు వస్తాయా? ( రావని భావం)

వేంకటేశా !ఆ సనకుడు మొదలైన యోగాభ్యాసముచేయు మహోన్నతులు మాటిమాటికి నిన్ను తలుస్తూ ఉండగా- మా తలపులు ఆలోచనలు నీకు అసలు మనస్సులోకి ఎక్కుతాయా? చక్కగా ఆ ఆదిశేషుడు మొదలైనవారు పదివేల నోళ్లతో ఎప్పటికప్పుడు నిన్ను కొత్తగా పొగుడుతూ ఉండగా కావలెనని, ప్రయత్నపూర్వకముగా (పనివడి) మేము చేసే పొగడ్తలు నీకు పాతపడిపోతాయి కదా!

నిన్ను సమీపించి ( కిట్టి) ఆ నారదుడు మొదలైన గొప్పవారు నీకు సేవకులయి ఉండగా, ఏమాత్రం ఆలోచించకుండా అర్హత లేని నేను-నీ దాసుడిని అనివెంటనే, (ఇట్టె) చెప్పటం తగినట్లుగా ( ఎంతకెంత) ఉంటుందా? (ఉండదని భావం) నీపై భక్తి కలిగిన ( వొట్టి) నామనస్సుకు ఒక ఉపాయం తోచింది. నీ సేవకుని సేవకుని సేవకునిగా మారటాన్ని ఒక అలవాటుగా ప్రారంభించి (పట్టి) ఇక నా జన్మ సార్థకం చేసుకొంటాను. (త్వద్భృత్య భృత్య పరిచారక భృత్య భృత్య భృత్యస్య భృత్య ఇతి మాంస్మర లోకనాథ ) అను కులశేఖరాళ్వారు పద్ధతిని అన్నమయ్య ఇక్కడ జ్ఞప్తి చేస్తున్నాడు.

శివరంజని రాగం

# నీవెంత నేనెంత

రూపక తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప\|\| a | ; దసరిస దా పా పా | ; పదప పగగా , రీ ; | ; సా, రి గా దా దా | ; సద పగ పా; పా |
| | . నీ . . . వెం . త | . నే . . నెం. . . త . | . నీ. కు నా . కు | ; నెం. త . ద . వ్వు |
| | ; పా దా సరి గగ రిస | ; సా రిస దప దా దా | సా సప దా, స దపగరి | సా- సారీ గపా, దపద |
| | . దైవ మా. . . . . | . సి గ్గు. ప . డ క | త గి . లే. . ను . . . | . నేను గా .. క . . |
| b) | ; దసరిస దా పా పా | ; పాదస దప పగగా ; రీ | ; సా, రి గా దా దా | ; సద పగ పా; పా |
| | . నీ . . . వెం . త | . నే . . . . నెం. . . త | . నీ. కు నా . కు | ; నెం. త . ద . వ్వు |
| | ; పా దా సరి గగ రిస | ; సా రిస దప దా దా | సా సప దా, స దపగరి | సా- సారీ గపా, దపద |
| | . దైవ మా. . . . . | . సి గ్గు . ప . డ క | త గి . లే. . ను . . . | . నేను గా .. క . . |
| చ\|\| | ; పా పా పా; పా | ; పాదస దప ప గగా | ; రిగ పా గరి సరిగరి | సధ -సరి గా పా ; పా |
| | . చెంది నీ . కు | . బ్ర హ్మ. . . దు . లు | . సే . . వ . లు . . . | . . సే . యగా . ను |
| | ; గాపా దప దా దా | , ద దా దసరిస దా పా | ప ద సా దప గగరిస ; | గ రి రీ గప గప పా; |
| | . ఇందు మా . . సే | . వ లు నీ . . . కు . | ఏ . . డ . కు . . . . | వ . . చ్చు. ను . . . |
| | ; గా పా దా సా ; | సరిగా గరిసద సా సా | దసరిస దప దప గా; | ; గ పా ద సా ; సా |
| | . పొంది వ శి . | ష్టా. . దు.లు. అ ట్టే | పూ. . . జ . లు. . . | . సే . య గా . ను |
| | సరి గా రిస సా; దస | రీగరి సద పా దప దా; | ; గా పా ద స రిగరిస | రీగరి సద సదసా ; ; |
| | సం. . ద . డి . మా . | పూ . . . . జ లు . . . | . స ర కా . . . . . | నీ . . . . కు . . . . |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ; పపాపా, పాపా | , పపా దస దా పగపా | ; దా దప గరి సా రీ | గాపదాస పదా పపా |
| | . సనకా.దియో | . గులుసా. . రె. . | . నిన్ను. త. లచ | గా. . . ను. . . |
| | ; గగా పదపదా; | దదా ద దసరిస దా పా | ; దస దప గరిరీ గప | గపా , ; ; ; ; |
| | . ఎనసిమా. . . | తల పునీ... కు . | . ఏ. డ. కె. . క్కు. | ను.. .. .. |
| | ; దసాసె దదపా ; | ; గపా దసా సాసా | ; దసారి గగరిస దద | పా- పాదా సరి గారీ |
| | . నునుపుగా. . . | . శే. షా. దులు | . నుతులు ని... న్ను. | . చేయగా. . ను |
| | ; రిగారిసా గగరిస | దా- రిస దప దపదా ; | ; గపాద గగరిస దప | ససదప పగగా పదపద |
| | . పనివడి మా... | . ను. తు. లు.... | . బా. తిఆ... యే. | నా... . . . నీ. కు. |

– నీ వెంత

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ; పాపాగపాపపా | ; పా దస పాదస దపగా | ; రిగా రిగా దదా, | ; సద పగపా; పా |
| | . కిట్టినా. రదా | . దులు. నీ. . . . . | . కిం. కరు లై. . | . ఉం. డ. గా. ను |
| | ; గాపా దా, దా, | దాసా పాదస దపగా; | ; పాదా సరిగగరిస | దాపా దాసా ; ; |
| | . ఇట్టే నీదా. | సుడన.. ను. ట. | . ఎంత కెం..... | . . త . . . |
| | ; సాసాదసదాపా | ; పాదా సదసాసా | సరిగా రిస సా; రిస | దా; సారీ రీరీ |
| | . ఒట్టి శ్రీ . . . | . వేంక టే. . శ | మా. . కొ. క . ఉ. | పా. యము కద్దు |
| | ; దాసాసా; దస | రిగ రీ సద పాదా; | ; గాపా దసరిస దప | దసదప గరిసరి గపదా |
| | . పట్టి నీ. దా. | సు. ల బం. . టు. | . బంటను. . . అ. | య్యే... ని. క. ను.. |

– నీవెంత

## 29. నీవే నేరవు గాని

దేశ్ రాగం(హిందుస్తానీ రాగం)రూపక తాళం

స రి మ ప ని స / స ని ప ద మ గ స

చ.రి/అ.గాం /శు.మ / చ.ధై / కా.ని

ప|| నీవే నేరవుగాని నిన్ను పండించేము నేము
దైవమా నీకంటే నీ దాసులే నేర్పరులు

చ|| వట్టి భక్తి నీమీద వళుకు వేసి నిన్ను
పట్టితెచ్చి మతిలోన పెట్టుకొంటిమి
పట్టెడు తులసి నీ పాదములపై పెట్టి
జట్టిగొనిరి మోక్షము జాణలు నీ దాసులు

చ|| నీవు నిర్మించినవే నీకే సమర్పణ సేసి
సోవల నీ కృప ఎల్ల చూర గొంటిమి
భావించి ఒకమొక్కు మొక్కి భారము నీ పైవేసిరి
పావనపు నీ దాసులే పంతపు చతురులు

చ|| చెరువుల నీరు తెచ్చి చేరడు నీపై చల్లి
వరము వడసితిమి వలసినట్లు
ఇరవై శ్రీ వేంకటేశ ఇటువంటి విద్యలనే
దరిచేరి మించిరి నీ దాసులేపో ఘనులు

## భావము

స్వామీ! నీవు నేర్పరివే కాదనను. కానీ నీ దాసులమైన మేము నీ కంటే నేర్పరులమే. ఏ రీతిని అంటావా?

నన్ను చూడు. కేవలం భక్తి అనే మాట( వళుకు ) నీమీదవేసి నిన్ను నా మనసు (మతి) లలో బంధించివేశాను.

నీ పాదాలపై పట్టెడు తులసి దళాలు వేసి పుట్టెడు మోక్షాన్ని వశపరచుకోవాలని అనుకొంటున్నారు(జట్టిగొను) మరి నీ దాసులు నేర్పరులు (జాణలు) కారా?

నీవు సృష్టించిన  పుష్ప పత్ర ఫలాలను నీకే సమర్పించి ఫలితాన్ని ప్రయత్నపూర్వకంగా పొందుతున్నాము.(చూర గొను) నిన్ను మనసులో తలచుకొని ( భావించి) ఒక్కమొక్కు నీకు మొక్కి మా భారమంతా నీపై వేసి హాయిగా బతుకుతున్నాము. మరి పావనమైన నీదాసులు వారి పంతము తీర్చుకొనే చతురులు కారా.

నీవు ఏర్పరచిన చెరువులో నుండి చారెడు నీళ్ళను తెచ్చి నీపై జల్లి నీ దాసులు కోరిన (వలసిన) వరములను వడిసి పట్టు కొంటారు. సుస్థిరమైన(ఇరవు) ఓ వేంకటేశుడా ఇన్ని విద్యలు నేర్పిన నీ దాసులు నీ చెంత చేరి నీవారమై నిశ్చింతగా వున్నాము. మరి నీ దాసులే నీ కంటే ఘనులు కాదంటావా స్వామీ?

దేశ్ రాగం

# నీవే నేరవు గాని

రూపక తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప‖a) | ; రిమపని సని పనీ దప | మామా మగపమ గరీ, | ; రిమ గరి సా సా; | సని ధా ధా నిసరీ రీ |
| | . నీ . వే . . . నే . . . | ర వు గా . . . ని . . | . ని . న్ను . పండిం . | చే . . ము నే . . ము |
| | ; రీ మా పానీ ; | నీ; నిద సని దపా , | ; మపా నిసరీ , రీ రీ | సనినీ సా సా సా ; |
| | . దై వ మా . . | నీ .కం. . . టే . . | . నీ . దా . . . సు లే | నే . . ర్వ రు లు . |
| b) | ; రిమ పనిసని పనిదప | మా మా మగపమ గరీ , | ; రిమగరి సా సని ధా | నిసరిరీ సరిపమ మమ |
| | . నీ . వే . . . నే . . . | ర వు గా . . . ని . . . | . ని . న్ను . పం . డిం . | చే . .ము నే . . . ము . |
| | గరి– రీమా పనిసని నీ | నీ; నిదసని దపా, | ; మాపా నిసరీ రీ రీ | రిమగరి సా నీ సా; |
| | . . దై వ మా . . . . | నీ . కం. . . టే . . | . నీ . దా . . . సు లే | నే . . . ర్వ రు లు . |
| చ‖1) | ; రీ మా పా; పా | పా; పా; పా; | ; పనీద పమమా ; మా | మగపమ గరీ , ; ; |
| | . వ ట్టి భ . క్తి | నీ . మీ . ద . | . వళుకు వే . . . సి | ని . . . న్ను . . . |
| | . మామా మా; మా | మగగరి రిమగరి రిససా ; | ; రీ మా పా; పా | మపసని నిద పదాపపా |
| | . ప ట్టి తె . చ్చి | మ . తి . లో. . . న . . . | . పెట్టు కొం.టి | మి . . . . . . . . . |
| | ; రీ మా పా, ని నీ | నీ సా; సా; సా | నీసారీ ; రిమగరి | సనినీ సా ; ; ; |
| | . ప ట్టె డు తు ల | సి నీ . పా . ద | ములపై. . . . . | పె . . ట్టి . . . |
| | ; పా రీ సా సా సని | పా సని రిస నిని దపా, | ; రిమా పనీ సా, ని | పనీదప మామగ పమగరి |
| | . జ ట్టి గొ ని రి . | మో . . క్ష . ము . . . . | . జా . ణ లు నీ . . | దా . . . సు లు . . . . . |

---- నీవే ‖

| | | | | |
|---|---|---|---|---|
| చ‖2) ; రిమరిమ పా పా; | పా పా పనిమప ; ; | ; రిమ పని సని పద పని | దప- మామా మగపమ గరి | |
| . నీ . . వు ని ర్మిం. | చిన వే . . . . . | . నీ . కే . . . స . మ. | . . ర్ప ణ సే . . . . సి | |
| ; మా మా మా, మా, | మామగ రిమగరి రిసస ; | ; రీ, మ పా; పా | మపనిస నినీని దపా, | |
| . సో వ ల . నీ . | కృప . ఎ . . . ల్ల . . . | . చూ ర గొం. టి | మి . . . . . . . . . | |
| ; రీ మా ప నీ, నీ | ని నీ స నీ సా; సా | ; పనీ స రీ రీ ; | రిమగరి సనినీ సా సా | |
| . భా. విం . చి | ఒ క మొక్కు మొ . క్కి | . భా . ర ము నీ . | పై . . . వే . . సి రి | |
| ; పరీ ససాసా, ప | నిసరీ సనినీ ; నిద దప | ; రిమా పనీ సా సని | పనిదప మగపమ గరీ, | |
| . పా . వనపు . . | నీ . . దా . . . సు . లే . | . పం . తపు చ తు . | రు . . . లు . . . . . . | -- నీవే ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖3) ; రిమరిమ పా; పా | పా; పా పా ని మపా | ; సా సా సని పనిదప | మా; మగపమ గరీ , | |
| . చె . ఱు . వె . ల్ల | నీ . రు తె . . . చ్చి | . చే రె డు. నీ . . . | పై . చ . . . ల్లి . . | |
| ; మా మా మా, మ మా | మగపమ గారిమ గరిసా | ; రీ రీ మా పా పని | మపనిస ని నీ ద పా; | |
| . వ ర ము. వ డ | సి . తి . మి . . . . . . | . వ ల సి న ట్లు . | . . . . . . . . . . | |
| ; రీమా ప నీ నీ, | నీ; నీ సా; సా | ; ని నీ సా;, రీ | నిరిసస నీ నీ నిని దప | |
| . ఇర వై . శ్రీ . | వేం.క టే.శ | . ఇ టు వం .. టి | వి . . . ద్యల నే . . . | |
| ; మా పా నిసరీ మరి | స నినీ సా సా ; ; | ; రిమ పని సా సా సని | పనిదప మగపమ గరీ, | |
| . ద రి చే . . రి . | మిం . . చి రి . . | . నీ . దా . . సు లే . | పో . . . ఘ . ను . లు . . | -- నీవే‖ |

# 30. నెలత భాగ్యము

జంఝూటి రాగం,(28వ.మే.హరికాంభోజి జన్యం),ఆది తాళం

చ.రి / అం.గాం / శు.మ / ప / చ.ధై / కై ని.(సా.గాం అన్యస్వరం)

ప|| నెలత భాగ్యముగాక నీకేమయ్యా
నెలకొక్క వరుసయిన నీకేమయ్యా

చ|| చెలియ కాకలముంచి చిరునవ్వు నవ్వేవు
నెలకొన్న విటుడవు నీకే మయ్యా
చలిమి దూతికలతో జాణతనాలాడేవు
నిలువుకప్పు దొరవు నీకే మయ్యా

చ|| ప్రేమము చెలియకిచ్చి పిలిచిన పలుకవు
నేమే కూళలమింతే నీ కేమయ్యా
బూమెల మాటలను యిట్టే పొద్దు గడపేవు నీ
నేమపు పంతము చెల్లె నీకేమయ్యా

చ|| మచ్చిక మా అలమేలుమంగ కౌగలించేవు
నిచ్చలు శ్రీ వేంకటేశ నీకేమయ్యా
అచ్చలపు తత్తరాన అలసి సొలసి నిన్ను
నెచ్చెలుల మేమనో నీకేమయ్యా

# భావము

మహానుభావా! నీకేమయ్యా ఎంతైనా నీకు చెల్లుతుంది. కాని యిది సిరుల నెలత భాగ్యము గాక మరిఏమిటి? నీకు చుట్టరికము(వరుస)నెలకొనినది. నీకేమయ్యా నీవు శృంగార పురుషుడవు.

ఈ చెలియను విరహతాపమునకు గురిచేసి నీవు చిరు నగవులు ఒలకబోయుచున్నావు. ఈమె యెదలో నెలకొనిన వలపుకాడవు (విటుడవు) నీవేనయ్యా ! నీవద్దనున్న చెలికత్తె లతో(దూతికలతో)సరసములాడెదవు. నిలువెత్తు నల్లనియేలికవు. (నిలువుగప్పుదొరవు). నీకేమయ్యా?

ప్రేమంతా ఆ దేవిదే నంటావు. కాని ఆమె నిన్ను పిలిచినచో పలుకవు. పోనీలే మేమే దుర్మార్గులము సరేనా. నీకేమయ్యా? నీవు వచించు ముచ్చట్లు(బూమెలమాటల) తో పొద్దు గడిపేస్తావు . వీగనిపంతపు చెలికాడవు. ఇటువంటివి నీకే చెల్లును. నీకేమయ్యా?

ప్రభూ ! నీవు ప్రతినిత్యము(నిచ్చలు) అనురక్తి(మచ్చిక) తో మా అలమేలుమంగను కౌగలించే శ్రీవేంకటేశ్వరుడవు. నీకేమయ్యా? ఉత్సాహంతో కూడిన అలసటతో సొలసి తత్తరపడు నిన్నుజూచి నెచ్చెలుమైన మేమన్నామంటే నీకేమయ్యా? మేమూ నీ నెచ్చలులమే కదా!

| జంఝూటి రాగం | నెలత భాగ్యము | | ఖండచాపు తాళం | |
|---|---|---|---|---|
| ప\|\|a) ; గ మా గ రిససా ; | రిప మగ రిస సస నిధ | నిప-పా ధా సా రీ | సరి గమ మరి గా ; | |
| . నె ల త భా . . . | గ్య . ము . గా . . . క . | . . నీ . కే . | మ . . . య్యా . . . | |
| ; స రీ మా, మా | మ గ గ మ పా ; పా | ; గ మ పాదస ని ద పా | గ ప దప మమ గరిసధ | |
| . నె ల కొ . క్క | వ . రు . పై . న | . నీ . కే . . . . . | మ . . . య్యా . . . . . | |
| b)సరి- గ మా గ రిససా ; | రిప మగ రిస రిస నిధ | నిప పా ధా సా రీ | సరిగమ పద పమమా గా | |
| . . నె ల త భా . . . | గ్య . ము . గా . . . క . | . . నీ . కే . | మ . . . . . య్యా . . . | |
| ; స రీ మా, మా | మగ గమ మాపాపా | ; గ మ పాదస ని ద పా | గ ప దప మమ గరిసధ | సరి - |
| . నె ల కొ . క్క | వ . రు . పై . న | . నీ . కే . . . . . | మ . . . య్యా . . . . . | . . |

---నెలత భాగ్యము

| | | | |
|---|---|---|---|
| చ\|\|1a); రి పా ప ప మ *గరి | సా సా సా ; సా | ; *గరీ సనిధ నీ | రీ ; స రి గా రీ |
| . చె లి య . కా . . | క ల ముం . చి | . చిరు న . . వ్వు | న . వ్వే . . వు |
| ; రి*గా రీ , *గస | *గ*గే రిస నిధ నిప ; | ; పా ధా సా రీ | సరిగమ మరిగా ; |
| . నె ల కొ . న్న . | వి . టు . డ . వు . . | . నీ . కే . | మ . . . య్యా . . . |
| b) ; రి పా ప గ మ దప | మ గ రి స సా ; సా | సరి-మ*గ రీ సనినిద , నీ | పప మగ రీ*గా రీ |
| . చెలి యన్ కా . . . | క . ల . ముం . చి . | . . చి . రు న . . . . వ్వు | న . . . వ్వే . వు |
| ; రి*గా రీ, *గ స | సా సగ గరిస నిధపా , | ; పా ధా సా రీ | సరి గమ పద పమమా గా |
| . నె ల కొ . న్న . | వి టు . డ . . వు . . . | . నీ . కే . | మ . . . . . య్యా . . . |
| ; మ గా మ పా ; | పా పా పమ పమపా | ; ప దా ని దా పని | దప మా, మా, మా |
| . చె లి మి దూ . | తి క ల . తో . . | . జా . ణ త నా . | . . లా . డే . వు |
| ; గ గా గ గా గ రి | మమ గరి సస నిధ పా | ; ధా నీ సరి గాపమ | *గరి మ*గ*గా రి*గ సరి ; |
| . ని లు వు క ష్టు . | దొ . ర . వు . . . . | . నీ . కే . . . . | మ . . . . య్యా . . . . |

---నెలత భాగ్యము

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ‖2) | ; రిపపా పాపమ | గరి సాసా ; సా | ; రిగారి సనినిధ ; | ధని- రిరీ గరీ ; | |
| | . ప్రే . మ ము చె . | లి . యకి . చ్చి . | . పిలిచి న . . . . | . . పలు కవు . | |
| | ; గారీ ; గస | గగ రిస నిధ నిఫ ఫా | ; ఫా ధా సారీ | సరిగమ మరిగా ; | |
| | . నీ మే . కూ . | ళ . ల . మిం . . తే | . నీ . కే . | మ . . . య్యా . . . | |
| | ; మగమా పా పా | పాపమ పమ పాపా | ; పా దా సనినీ దా | పనిదప పమమా ; మా | |
| | . బూ . మెలమా | టల . ను . ఇట్టే | . పొద్దు గ . . డ | పే . . . వు . . . నీ | |
| | ; గాగా గాగా | మమగరి ససనిధ నిఫ | ; ధానీ సరి గాపమ | గరి మగగా రిగసరి ; | |
| | . నేమపుపం | త . ము . చె . . . ల్లె . | . నీ . కే . . . . . | మ . . . . . య్యా . . . . | నెలత |
| చ‖3a) | ; రీ పాపాపమ | గరి ససాసా , సా | సరి మగగా రీ సనినిధ , నీ | రీ ; సరి గారీ | |
| | . మచ్చికమా . | . . అల మే . లు | మం . . గ . . కౌ . . . . గి | లిం . చే . . వు | |
| | ; రీగా రీగస | గగ రిస నిధ నిఫ ఫా | ; ఫా ధా సారీ | సరిగమ మరిగా ; | |
| | . నిచ్చలు శ్రీ . | వేం . . క టే . . . శ | . నీ . కే . | మ . . . య్యా . . . | |
| b) | ; రీ పాపాపమ | గరి ససాసా , సా | సరి మగ , రి సనినిధ , నీ | రీ ; సరి గారీ | |
| | . మచ్చికమా . | . . అల మే . లు | మం . . గ . న్ కౌ . . . . గి | లిం . చే . . వు | |
| | రీ- రీగారీగస | గగరిస నిదనిప పా | ; ఫా ధా సారీ | సరిగమ పద పమమా గా | |
| | . నిచ్చలు శ్రీ . | వేం . . క టే . . . శ | . నీ . కే . | మ . . . . . . య్యా . . . | |
| | ; గామాపాపా | పా పమ పమ పా పా | ; పదానిదాదా | దపాని దప మా ; మా | |
| | . అచ్చలపు | త త్త . రా . . న | . అలసి సొల | సి . . . . ని . న్ను | |
| | ; గాగాగా గరి | మమగరి సస నిధ నిప | ; ధానీ సరి గాపమ | గరి మగగా రిగ సరి ; | |
| | . నిచ్చెలు ల . | మే . . . . మనా . . . | . నీ . కే . . . . . | మ . . . . య్యా . . . . | .నెలత |

## 31. నేరుపే నిధానము

శుద్ధ సారంగ, ఆది తాళం (తిస్రగతి ) ( హిందుస్తానీ రాగం )
స రి మ ప ని సే / సే ని ద మ రి స
చ.రి / ప్ర.మ / కా.ని / చ.ధై.(అన్యస్వరం సు. మ)

ప|| నేరుపే నిధానము నెలతలకు
తారుకాణ నామాట తలచుకోవే

చ|| వినయములే సేసి వేడుక పుట్టించితే
మనసు కరగు నిట్టే మగవానికి
ఎనయ కొలువు సేసి ఇచ్చకమే నెరపితే
ననుపులు సమకూరును నాయకునికి

చ|| చెప్పినట్టెల్లా చేసి చేరిపాయ కుండితే
కప్పుకొనును తమకము కాంతునికి
ఒప్పుగా మాటలాడి ఓరిమితో మెలగితే
చిప్పిల కళలు రేగును చెలువునికి

చ|| చతురత నవ్వునవ్వి సరసము లాడితే
రతుల కాంక్షలు పుట్టును రమణునికి
సతమై శ్రీవెంకటేశు సతివైతివి ఇట్లైతే
ఇతవు లౌ అన్నియును ఇతనికిని

## భావము

(ఇందు అన్నమయ్య చెలికత్తెగా మారిపోయి,
మగనిపట్ల ఏ విదంగా మసలుకోవాలో చెలికి హితబోధ చేస్తున్నారు)

దేవీ నా మాట ప్రామాణముగా (తారుకాణ) జ్ఞప్తియందుంచుకో. నామాటగా తలచుకో. స్త్రీలకు నేర్పు వుండాలి ఆనేర్పుకూడా నిక్షేపమై (నిధానము) వుండాలి

మగవానికి మనసు కరగాలంటే, వినయముతో అతనికి వేడుక పుట్టించాలి. అప్పుడే మగవానికి ఇట్టే మనసు కరుగుతుంది. నీ నాయకునికి సరిపోయే ( ఎనయు) విధంగా సేవచేసి (కొలువు) ప్రియ సంభాషణ (యిచ్చకము) చేస్తే అతని తోడు (అనపు) నీకు సమకూరుతుంది.

ఆయన చెప్పినట్లా చేసి, ఆయనికి చేరువై (చేరి) విడవకుండా (పాయక) ఉంటే, నీ కాంతునికి నీపై ప్రేమతన్వయత్నము కప్పుకొని వుంటుంది. చక్కగా (వొప్పుగా) మాటలాడి, ఓర్పుగా (ఓరిమి) మెలగితే, నీ ప్రియునికి (చెలువునికి) కామ కళలు పెల్లుబుకుతాయి (చిప్పిలు)

చాతుర్యంతో (చతురత) చిరునవ్వులొలికిస్తూ సరసాలాడితే, మగనికి రమణునికి) రతిమీద కోరిక (కాంక్ష) లు పుట్టుకొస్తాయి. నీవు శ్రీ వేంకటేశ్వరునికి శాశ్వతమైన (సతమై) ధర్మపత్నివి. అందువల్ల నీ వేమి చేసినా అతనికి హితవుగానే వుంటుంది సుమా !

శుద్ధ సారంగ రాగం

# నేరుపే నిధానము

ఆది తాళం ( తిస్రగతి )

| | | | | |
|---|---|---|---|---|
| ప‖ 1 | రి పమదప మరిమే రిససా ,; స | నిపప నిసరీ , | మరిమే రిస రీ | ‖ |
| | నే . . రు . పే . . . . . . . ని | ధా. న ము. . . | నె లత ల . కు | |
| | నీ స రి పమపద మా, మామ | రిరిమ పనినీ ద | పా,ప రిమామే రీ | |
| | తారుకా . . . ణ నా . మాట | తలచు కో. . . | వే . . . . . . . | ‖ |
| చ‖ | పమ దప మరి రిరీ రిమమా, పా, | రీమ ప నిద | నీ రిస నీ, | ‖ |
| | వి . న . య. ములే సే . . . సి | వేడు క పు . | ట్టించి . తే. | |
| | ని సరి నిరి సని దపపా , ; , | పా పమదప మరి | మప మపా, | |
| | మనసు క . రగు ని . . . . . | . ట్టే . . మ గ . | వా . ని కి . | |
| | రిరిమ ప ని ని సా,సా, | సారిరి రిస నీ | సరిసరీ, | |
| | ఎనయ కొలువు సే.సి . | ఇచ్చక మే. . | నెరపితే | |
| | మరి సస నిరిసా నీ ద పా, | ; మపనిస, ని | దప పమదప మరీ | |
| | ననుపులు స .మ కూరును. | . నా . . . . . | య. కు . ని . కి . | ‖ నేరుపే ‖ |
| చ‖ | పాప మరిమే రిసపా , సాస | నిరి సని పప | నిసరీ స రీ , | ‖ |
| | చెప్పి నట్టె . ల్లా . . . చే సి | చే . రిపా.య | కుం. . డి తే . | |
| | నీస రిమ మ మపమపా , | ; మ ప ని రిస | నీ దపా , | |
| | కప్పు కొను ను తమకము . | . కాం. తు ని . | కి . . . | |
| | సాని దపపా , నిసని సాస | నిరిస మమరి | స ని రిస నీ , | |
| | ఒప్పు గా. . , మా. ట లాడి | ఒరిమి తో . . | మె ల గి. తే . | |
| | నీ సరి నిరిస సని దపా | ; నిస నిద | పా,ప రిమామే రీ | |
| | చిప్పిల కళలు రే . గును | . చెలువుని | కి . . . . . . | ‖ నేరుపే ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ; మపమప మేరిమే రిసపా స | ; నిరిసస నిప | నిసరీ సరీ , ‖ | |
| | . చతురత న .వ్వు న . . వ్వి | . స . ర . సము | లా. . డితే . ‖ | |
| | నినిస రిమపా, పప పాప ప | ; మపని రిస | నీ దపా , ‖ | |
| | రతుల కాం. .. క్షలు పుట్టును | . రమణు ని . | కి . . . . ‖ | |
| | సని దపపా నిని సాస సాస | పని సరి రిరి | సా నిరిసా నీ ‖ | |
| | సత మై. . శ్రీ . వేంక టేశు | సతి వై . తివి | ఇ ట్లై . . తే ‖ | |
| | ని ని ని సరీ నీరిస ని ద పా | ; నిసనిద | పా,ప రిమామ రీ ‖ | |
| | ఇంతవు లౌ. అ . . న్నియును | . ఇత నికి | ని . . . . . . ‖ | నేరుపే ‖ |

## 32. మఱవకు మీ

రీతిగౌళ రాగం, 22వ. మే.ఖరహరప్రియ జన్యం., ఖండచాపు తాళం

సగరి గమ నినిస/సనిదమ గమపమ గరిస

ప|| మఱవకు మీ మాట మతిలో నను
జఱసి నీ వేమని నా సమ్మతించే దానను

చ|| చింత దీరె నీవు నాపై చేయి వేసిన యపుడే
మంతనాన బుజ్జగించ మఱవలె నా
వింత దాననా నేను విభుడవు నీవు నన్ను
ఎంతసేసినా అట్టే యియ్యకొందు గాక

చ|| తనివి బొందెను నీవు దగ్గరైన యపుడే
మనసు రంజింప జేయ మఱవలె నా
నను నీ వెఱగవా నమ్మి కిచ్చిన వాడవు
పనిగొన్న యందుకెల్లా పంపు సేతు గాక

చ|| మెచ్చితిని నీవు నన్ను మేకొని కూడి నప్పుడే
మచ్చికలు పచరింప మఱవలె నా
యిచ్చకుండ శ్రీ వేంకటేశ నీ ఇల్లాలను
తచ్చివేసి నట్టు నిన్ను తగిలుందు గాక

## భావము

(ఈ కీర్తన లో నాయిక స్వామికి విన్నపముచేస్తున్నది)

ప్రియా ! నాకు దగ్గరై నన్ను నీవేమనినా నాకు సమ్మతమే. ఈ మాటలతో నీమతిలోన మరువబోకుము.

ప్రభూ ఆపైన నీవు నన్ను బుజ్జగించి మంతనాలాడవలసిన నీవు నాపై చెయ్యి వేయగానే నాచింతలన్నీ పటాపంచలైపోతాయి. నీవు నావిభుడవు నీకు కొత్త దాననా? నీవు నాకు ఇంత ఉపకారము చేస్తే నీకు నన్ను నేను సమర్పించుకోలేనా?

ఓ ప్రియతమా నీవు నాకు దగ్గరైనంతనే తృప్తిజెందితిని ఆపైననీవు నా మనస్సును రంజింపజేయ వలసిన పనేమి? నన్ను నీవెరుగవా? నీవునాకు నమ్మిక నిచ్చిన వాడవు గదా ? నీకే అవసరమొచ్చినా నన్ను ఆజ్ఞాపించే హక్కు నీకున్నది కదా?.

ప్రియా ! నీవు నన్ను ఆక్రమించి కూడినప్పుడే నీవు నా మెప్పు పొందావు. నాపై ఇంత మచ్చిక ప్రసరించవలసిన పనేమి? నా మనోభీష్టమునెరిగిన ఓ వేంకటేశ్వరా ! నేను నీ ఇల్లాలిని. సానబట్టిన రత్నమువలె నిన్ను తగిలి యుందును గాక.

రీతిగౌళ రాగం | మరవకుమీ | ఖండచాపు తాళం

| | | | | | |
|---|---|---|---|---|---|
| ప‖a) | ; నిద మా మా మా | మగపమ గరి సా సా | ; సన్నినీ పా నీ నీ | సా నీ సా ; ; | |
| | . మ. ఱ వ కు | మీ . . . మా . . ట | . మ . . తి లో . | . న ను . . | |
| | ; నిసా మా, మా | మా ; పమగరి గా | ; గా మా మనినీ | సా, నిరిస నిద గ మ | |
| | . జఱ సి . నీ | వే . మ . ని . నా | . స మ్మతిం . . | చే . . దా. న . ను . | |
| b) | నిని-సస నిద దమ మా | గమనిద దమగరి సమ | గరి- సన్నినీ పా నీ నీ | సా సమ గ రి సా; | |
| | . . మ. ఱ . వ . కు | మీ. . . మా . . . ట . | . . మ. . తి లో . | . న . ను . . . | |
| చ‖1a) | ; మా మా మా మా | మగ పమ గ రి సా సా | b); మా మా మా మా | గమ పాదప పమ గ రి సా | |
| | . చింత దీ రె | నీ . వు . నా . . పై | . చింత దీ రె | నీ . వు . . నా . . . పై | |
| | ; నిసా గ రి సన్నినీ పా | పని నీ సా సా సా | ; నీ సా గా రీ | ; గా గా గా గా | |
| | . చే . యి . వే . . . | సి . న యప్పు డే | . మంత నా న | . బు జ్జ గించ | |
| | ; గా మా నీ నిద | పద నిస నిని దా మా | ; గా మా నీ నీ | సా, ని సని సా సా | |
| | . మ ఱి వ లె . | నా . . . . . . . . | . వింత దా న | నా . . నే . . ను . | |
| | ; నీ సా గరి సరి | సనినీ పా నీ సా సా | ; నీ నీ సా, ని | రిసనిద దా మా మా | |
| | . విభు డ . వు. | నీ . . వు న . న్ను | . ఎంత సే . సి | నా . . . . అ ట్టే | |
| 1) | ; మగ మా నిదమా | పమగరి గా ; గా | 2); మగ మా నిదమా | పమగరి గమ నిని సా | |
| | . యి. య్య కొం. . | . . దు. గా. క | . యి. య్య కొం. . | . . దు. గా . . . క | - మఱవకు |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ‖2) | ; మమామ మా; | మగ పమ గరిసా సా | ; నిసా గరి సనినీ పా | పని నీ సా సా సా | |
| | . తని వి బొం. | దె . ను . నీ . . వు | . ద . గ్గ . రై . . . | . . న యపు డే | |
| | ; ని నీ సా, సా | పమగరి గా; గా | : మగ మా నీ దా | పదనిసే నిని దా మా | |
| | . మనసు .రం | జిం. .ప జే . య | . మ . ఱి వ లె | నా . . . . . . . . | |
| | ; రిగమా మనినీ | సా సా సని సనిసా | ; నీ సా గరిసరి | సనినీ నిపనిసా ససా | |
| | . న . ను నీ . . | వె ఱగ . వా . . | . న మ్మికి . . . | చ్చి. . న . వా . డవు | |
| a) | ; నినీ సా,సా | సని రి స నిదమా మా | ; గా మా నిదమా | పమ గరి గా; గా | |
| | . పని గొ.న్న | యం. . దు కె . . ల్లా | . పంపు సే . . | . . తు. గా . క | |
| b) | ; నినీ సా,సా | సని రి స నిదమా మా | ; గా మా నిదమా | పమగరి గమనిని సని | గరి - |
| | .. పని గొ.న్న | యం. . దు కె . . ల్లా | . పంపు సే . . | . . తు. గా . . . క . | -- మఱవకు |
| చ‖3) | ; మా మా మా మా | మగపమ గరిసా సా | ; నీసా గరి సరి | సనినీ పా నీ నీ సా | |
| | . మె చ్చి తి ని | నీ . వు . న . . న్ను | . మే . కొ . ని . | కూ . . డి న ప్పు డే | |
| | ; నీ సా గా రీ | ; గ గా గా, గా | ; గామా నీ దా | పదనిసే నిని దా మా | |
| | . మచ్చిక లు | . పచ రిం.చ | . మ ఱి వ లె | నా . . . . . . . . | |
| | ; గా మా మనినీ | సా, ని సనిసా సా | నీ; సా సగారి | ; మగ పమ గరి సా | |
| | . యిచ్చ కుం.డ | శ్రీ . వేం . . క | టే . శ నీ . . | . ఇ . ల్లా . ల . ను | |
| | ; నీ నీ సా సా | సనిరిస నిద మా మా | ; గమా నిదమా మా | పమగరి గా ; ; | |
| | . తచ్చివే సి | న . ట్టు. ని . . న్ను | . తగి లుం. . దు | గా . . . క . . | |
| | ; నీ నీ సా సా | సనిరిస నిద మా మా | ; గమా నిదమ మా | పమగరి గమనిని సని | గరి - |
| | . తచ్చివే సి | న . ట్టు. ని . . న్ను | . తగి లుం. . దు | గా . . . . . . . . క . | . . మఱవకు |

## 33. మాకేల వెరపు

65వ మే. (మేచ) కల్యాణి రాగం, ఆది తాళం
స రి గ మ ప ద ని స / స ని ద ప మ గ రి స
చ.రి / అం.గాం / ప్ర.మ / చ.ధై / కై.ని

ప|| మాకేల వెఱపు మగడవు నీ వుండగా
ఏ కొలదికాకొలది ఎడసేము గాకా

చ|| హత్తి నీవేమి సేసినా అటువూర కుండగ
చిత్తరువు వ్రాసిన చెలుల మా
మత్తిలి నీ మాటలకు మారుమాటాడ కుండగ
పుత్తడి చేసినట్టి బొమ్మలమా

చ| మెలుపున నీ విట్టె మెలగినట్లా మెలగి
నిలుచుండగ నీ తోడి నీడల మా
అలరి పెరసతులను అంతగా నివ్వెర గంధ
బలువైన గోడ చేర్పు ప్రతిమలమా ?

చ|| అంచెల చెనక గానే మట్టే సిగ్గుపడ నీవు
కంచున కట్టిపోసిన కరుగుల మా
కొంచక శ్రీవెంకటేశ కూడిన నన్ను నవ్వించేవు
పొంచి ప్రాణము పోసిన బొమ్మల మా ?

## భావము

(అన్నమయ్య, ప్రియ సఖిగా మారి స్వామితో యిలా అంటున్నాడు)

స్వామీ నీవు మగడివై మా అండ వుండగా మాకు భయము (వెఱపు) ఎందుకు? ఏ స్థితికాస్థితికే (ఏకొలదికాకొలది) అతిశయించేము (యెడసేము) కదా.

నీవు ఎంత ఎక్కువ(హత్తి) చేసినా వూరకే వుండుటకు మేము చిత్రలేఖనం(చిత్తరువు)లోని స్త్రీలమా ?(చెలులమా) అంతమాత్రాన మేమైనా బంగారం పోత పోసిన బొమ్మలని అనుకుంటున్నావా ?

నీవు ఉల్లాసంగా, చురుకుగా అతిసులువుగా కదిలి పోతుంటే నీతో కదిలి, ఆగితే ఆగిపోవడానికి మేము నీ నీడలమా. నీవు అతిశయించి పరస్త్రీలతో(పెరసతుల) చనువుగా పూసుకొని తిరుగుతూ వుంటే, వూరక చూస్తూవుండడానికి మేము గోడకు పెట్టిన విగ్రహాలమా?(ప్రతిమలమా)

నీవు సున్నితంగా మమ్ము స్పృశిస్తే మేము సిగ్గుపడతాము. అలాకాకుండా నిగ్రహించుట మా వశమా? మేమేమైనా కంచుతో పోత పోసిన యచ్చు(కరుగు)లమా ?(విగ్రహాలమా) జంకులేని (కొంచక) శ్రీ వెంకటేశ్వరా ! నన్ను నీవు కూడి నవ్వించేవు. నేనూ నీవు సమయంచూసి(పొంచి) ప్రాణము పోసిన బొమ్మనే కదా?

| కళ్యాణి రాగం | మాకేల వెరపు | ఆది తాళం |
|---|---|---|

| | | | |
|---|---|---|---|
| ప‖1) | మా , సనిదపమగరిగరిగ రిససా | ; ని రిగరి | నిధానీ రిగా ‖ |
| | మా కే . . ల . వె . ఱ . . పు . . . | . మగడవు | నీ . వుండగా ‖ |
| | మగామదా నీసని దపపమ , దపాపా | స సా సానిద ప | పసనిదపమగరి ‖ |
| | ఏ . కొ లది . . కా . . . . కొ ల ది | యెడసే . ము . | . గా . . . కా . . ‖ |
| 2) | మారి సనిదపమ గరిగా మగరి ససా | ; ని రిగరి | నిధానీ రిగా ‖ |
| | మా . కే . . ల . వె . . ఱ . . పు . | . మగడవు | నీ . వుండగా ‖ |
| చ‖1) | పాపపాపాప మదపమగరిగా | ; గదా పా ద | ప మగరిగరిసా ‖ |
| | హత్తినీ వేమిసే . . . సి . నా | . అటువూర | కుం . . . డ . గ ‖ |
| | ; నిరి గమగ రిసనిధ నిద నిరీ | ; ని రీ గమాదపప | మా ; ; ; ‖ |
| | . చి . త్తరువు . వ్రా . . సి . న . | . చెలుల . . . . | మా . . . ‖ |
| | ; ప మదపమగమదాద నిమదా | మదమద నిదనిరి | సా నిద నిదపా ‖ |
| | . మ . త్తిలినీ . మా . టల . కు | మా . . రు . . మా . | టాడకుం . డగ ‖ |
| a) | ; సా ససస నిదనీ దపపా , పమ | గా - గ నీద పా | మదపమగరిగా ‖ |
| | . పుత్తడిచే . సినయ . . ట్టి . | . బొ . మ్మల | మా . . . . . . ‖ |
| b) | ; సా ససస నిదనీ దపపా , పమ | గా - గ నీద పా | సనిదపమగా, ‖ |
| | . పుత్తడిచే . సిన య . . ట్టి . | . బొ . మ్మల | మా . . . . . . ‖ --------- మాకేల‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ॥2) | ;ప పా ప పామదపమగరిగా | ;గ దా పదా | ప మగరిగ రిసా | ॥ |
| | . మెలుపున నీ . . . వి . ట్టె | . మెలగిన | ట్లొ . . . మెలగి | ॥ |
| | ;ని̣రి గమగరి సని̣ధ̣ని̣ రీ రీ | ;ని̣రీ గమా దపప | మా ; ; ; | ॥ |
| | . నిలుచుం . డగ నీ . . . . తోడి | . నీ . డ . ల . . | మా . . . | ॥ |
| 2) | ;ప పా పపాపసానిదపపామగ | ;గదాపదా | ప మగరిగ రిసా | ॥ |
| | . మెలుపున నీ . . . వి . . ట్టె . | . మెలగిన | ట్లొ . . . మెలగి | ॥ |
| | ;ని̣రి గ మగరి సని̣ధ̣ని̣ రీ రీ | ;ని̣రీ గమా దపప | మా ; ; ; | ॥ |
| | . నిలుచుం . డగ నీ . . . . తోడి | . నీ . డ . ల . . | మా . . . | ॥ |
| | పమ దపపా మగామదదా దానిమదా | మా దమదనిస̇ , స̇ని | ద నినిదప మపా | ॥ |
| | అ . ల . . రి . పెరసతుల . ను | అంటగా . . ని . | వ్వే . . రగం . ద | ॥ |
| | ;స̇సా̇ సా̇నిదస̇ని దపమగ , గా | ;గనీద పా | మదపమగరిగా | ॥ |
| | . బలువైనగో . డ చే . . . ర్పు | . ప్రతిమల | మా . . . . . . | ॥ |
| | ;స̇సా̇ సా̇నిదస̇ని దపమ గా | ;గనీద పమ | స̇ నిదపమగా, | ॥ |
| | . బలువైనగో . డచే . . ర్పు | . ప్రతిమల . | మా . . . . . . | ॥ --------- మాకేల॥ |

## 34. మానదు మతిమరపు

లతాంగి, ౬3వ.మే.రాగం. ఆది తాళం

స రి గ మ ప ద ని స / స ని ద ప మ గ రి స

చ.రి / అం.గాం / ప్ర.మ / ప / శు.ధై / కా.ని

ప|| మానదు మతిమరపును తెలివియు
ఏనింక దైవమా యేమి సేయుదును

చ|| సకల పురాణాలు శాస్త్రాలు విని విని
ఒకవేళ సుజ్ఞాన మొదవును
వికటమై అంతలో విషయ సుఖము గని
అకటా క్రమ్మర బుద్ధిని అవే కతలు

చ|| పలు దుఃఖమూల బాధపడువారిని పొడగని
పలికి సంసారము పై రోసును
నలువంక సిరులలో నటియించు వారిని చూచి
తలచి ఆసల వెంట తగులు నంతటను

చ|| ఎడపక అలమేల్మంగ ఈ రీతి నిన్ను నే
బడి బడి అలసి తిట్టెపై పై నింక
చిడుముడి నీమీద శ్రీవేంకటేశ్వర
తడవి ఇట్ల దయ తలచ కుండి నను

## భావము

మనిషికి యెంత తెలివి యున్ననూ మతిమరపూ సహజమే. ఈ బుద్ధి ఆ అవలక్షణము మానుకోవడం లేదు ఓ దైవమా. యేమి సేయుదునయ్యా (నేనింక) ఏనింక? నాకేమి పాలుపోవడం లేదు స్వామీ.

యిక నా పరిస్థితి నీకెలా వర్ణించమంటావు? నేను పురాణ శాస్త్రాలు చదివాను. విన్నాను. అందువల్ల ఒకొక్కప్పుడు తత్వ జ్ఞానంతో విలసిల్లుతుంటాను. కానీ అంతలోనే బుద్ధి వికటించి, విషయ సుఖాలవైపు మరలుతుంటుంది. ఆపై నాబుద్ధి విషయ సుఖాలు కథలు చెప్పి ఆడిస్తుంది.

నా చుట్టూ అనేక రకాలైన దుఃఖములను అనుభవిస్తున్న వారిని చూచి కలతచెంది ఈ సంసారమంటే రోత కలుగుతుంది. కానీ అది ఎంతోసేపు నిలవదు.

నా చుట్టూ సిరిసంపదలతో పరవశించి గడుపుతున్న వారిని చూచి వాటినే తలచుకొని నేనూ ఆసల వెంట పరుగులు పెడుతు న్నాను.

ఎన్నడూ దేవి అలమేలుమంగను విడిపోని నీవు కాస్త రోష పడాలని తిట్టానయ్యా అంతే స్వామీ. కొద్దిగా చిడుముడి(కోపము) నీపై చూపించాను. నీవు నన్ను దయతలచలేదని నీపై అలిగాను.

| లతాంగి రాగం | మానదు మతిమరుపును | | ఆది తాళం | |
|---|---|---|---|---|
| ప\|\| | ; రిస నిదపా పా పా పగమా | పా పా ; పా | పా పా పమపద | \|\| |
| 1) | . మా. . నదు మతిమ . ర | పును . తె | లివియు . . . | \|\| |
| 2) | సని రిసని దపా; పపాగమా | పా పా ; దా | పాదని <u>దపపా</u> ; | \|\| |
| | మా . . . . నదు . మతిమర | పును తె | లివి . యు . . . | \|\| |
| | ; పదా నిదా నిసరీ, రి రీ | ; సరీ గగరి | రీ స నిదప దని | \|\| |
| | . యే . నిం. క . దై .వ మా | . యే . మిసే . | . యు . దు . ను . | \|\| మానదు .. |
| చ\|\| | ; పపాపపా పా , ప దా పా | ; , పా పాప | మదపమగరిగా | \|\| |
| | . సకల పురా ణా . లు | . . శాస్త్రాలు | వి . ని . వి . ని | \|\| |
| | ; గదా పాపపా పమగరిగరి | సా - సారీగా | మపదనిదపపా | \|\| |
| | . ఒక వే ళసుజ్ఞా . . . . | న మొదవు | ను . . . . . . | \|\| |
| 1) | ; పదానిసాసా ; రిగరిస | సా - సరీ గ గా | గరిగ రిసాసా | \|\| |
| | . వికటమై అంత . లో . | . విషయసు | ఖ . ము . గని | \|\| |
| 2) | ; ససాదనీసా ; రీ <u>సరిగా</u> | గరి - సరీగ గా | గరిగ రిసాసా | \|\| |
| | . వికటమై అంతలో . . | . . విషయసు | ఖ . ము . గని | \|\| |
| | ; నిసారిసాసాసనిదపదా | నిస - రిసనిదపప | పాపమపదనీ | \|\| |
| | . అక టకమ్మర . బు . ద్ధి | ని . అ . . వే . . | కత . లు . . | \|\| |

| | | | | |
|---|---|---|---|---|
| చ॥ | ;పపాగామప పాప దాపా | పదానీసిసా | సనిదనినిదపా | ॥ |
| | .పలు దుఃఖముల బా. ధ | పడువారిని | పొ. డ. గ. ని | ॥ |
| | నిదాపపాపాపమగ రిరీసా | ;సరిగామా | పదనిదదపపా | ॥ |
| | పలికి సంసార. ము. పై. | .రో. . సు | ను. . . . . . . | ॥ |
| | ;సిసాదానిసాసాసిరిరిసి | సా-సిరీగ గా | గరిగరి సి నిసా | ॥ |
| | .నలువంకసిరుల. లో. | . నటియించు | వా. రిని చూ . చి | ॥ |
| | ;సిరీసిసాసినిదానిసిరీ | ;సిరీసి సి ని | దపపా పమగమపద | ॥ |
| | .తలచిఆస. ల వెం.ట | .తగులునం. | త . .ట . ను. . . | ॥ ----మానదు॥ |
| | | | | |
| చ॥ | ;పపాగ మాపపాపా,పా | పా-పదాదనిసి | సినిదనిదపపా | ॥ |
| | .ఎ డ ప క అలమేల్మం | గ ఈ.రీ. తి | ని. న్ను.నే. . | ॥ |
| | ;పదాప పాపమగరిగరిసా | ;సారిగామ | పా,ప దాపా | ॥ |
| | .బడి బ డి అ. ల. సి. . | . తిట్టెపై . | పై నిం . క | ॥ |
| | ;సిసా ద నీ సా, <u>నిసిరీ</u> ,రీ | సిరీగా,గరి | రిసిసారీసా | ॥ |
| | .చిడుముడి నీ మీ. . ద | శ్రీ .వేం క . | టే. . శ్వర | ॥ |
| a) | ;సిరీసిసాసి నిదానిసిరీ | ;సిసాసి సి ని | దనినిదపమపా | ॥ |
| | .తడవిఇట్ల . . ద. య | .తలచ కుం. | డి. . . న . ను | ॥ |
| | | | | |
| b) | ;సిరీసిసాసి నిదానిసిరీ | గరిసినిరిసిని ద | సినిదపమపద ని | ॥ |
| | .తడవిఇట్ల . . ద. య | త. ల . చ. కుం . | డి. . . న . ను. | ॥ ---మానదు మతిమరపు |

## 35. మీ ఇద్దరి విభవాలు

శుద్ధ సావేరి, రూపక తాళం 29వ.మే ధీర శంకరాభరణ జన్యం
స రి మ ప ద సే / సే ద ప మ రి స
చ.రి / శు.మ / ప చ.ధై

ప|| మీ ఇద్దరి విభవాలు మేము చూడవలదా ?
యీ యెడ మమ్ము మన్నించి యింత సేయ వయ్యా

చ|| తలమోచి ఎవ్వరైన తమవారయిన వారి
పిలవక తాము తామే పెండ్లాడేరా
అలరి శ్రీ వెంకటేశ ఆడకు మమ్ము రప్పించి
వలసినట్టు గరుడధ్వజ మెత్తవయ్యా ?

చ|| చెంది ఊడిగపు వారు సేవ సేయ కెవ్వరైన
అందముగ నేగు పెండ్లికి అంగవించేరా
అందపు శ్రీ వేంకటేశ ఆడకు మమ్ము రప్పించి
విందులతో నిట్టే తిరువీధు లేగవయ్యా ?

చ|| పేరుకొని తమ వద్ద పేరంటాండ్లు పాడగాను
సారెకు పెండ్లాడకున్న సంతస మౌనా ?
యీ రీతి శ్రీ వేంకటేశ ఇద్దరు మమ్ము రప్పించి
ఆరితేరి బువ్వములు అవధరింపవయ్యా..?

## భావము

స్వామీ! మీ ఇద్దరి వైభవములను మేము చూడవలదా ? చూచి తీర వలసినదే ఇప్పుడు మమ్మల్ని అనుగ్రహించి ఇంత కరుణ చూపించ వయ్యా .

ఎవరైనా తలెత్తుకొని తమవారినెవ్వరిని పిలువక తమకుతామే పెండ్లి చేసు కొంటారా? ఓ శ్రీ వేంకటేశ్వరా! మేము ఉన్న చోటు నుంచి ఇక్కడకు మమ్ము రప్పించినావు. ఇప్పుడు నీ గరుడ ధ్వజారోహణ వైభవాన్ని దర్శించవయ్యా.

మాబోటి భృత్యులు సేవ చేయకుండా ఎవ్వరైనా పెండ్లికి సిద్ధపడతారా? అందమైన వేంకటేశ్వరా ! ఇంత దూరం మమ్ము రప్పించి విందులకు వెళ్ళినట్లు తిరువీధులలో ఊరేగవయ్యా !

నిన్ను కీర్తించుచూ పేరంటాండ్లు మంగళగీతాలు పాడగా నీవు పెండ్లాడకపోతే యిక సంతోషమేముంటుంది.? ఈ విధంగా ఓ శ్రీ వేంకటేశ్వరా ! ఇక్కడకు మమ్ము రప్పించి వైభవంగా విందు ఆరగించవయ్యా. !

దుర్గ రాగం

# మీ ఇద్దరి

రూపక తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప | ; దా, రీ, సా సా | దా సా దపమమ మా; | మపదస సద పమమా రీ సా | మరి పమ దపదా ; ; |
| | . మీ. ఇ. ద్దరి | విభ వా . . . లు . | మే . . . ము. చూ. . . డ | వ . ల . దా . . . . |
| | ; స రీ ప పా; పా | పా పద దపపమ మా; | ; మా పా దసరిమ మమ | రిససా దాసా, స దపమమ |
| | . యీ. ఎ డ . మ | మ్ముమ. న్నిం. . . చి . | . యింత సే . . . య . | వ . . య్యా. . . . . . |
| చ | ; పా పా పా; దపపా | మా- మా పాదప మరిమస సా | ; ధ సా రిమా మా, మ | రిససా ధా సరీ, రీ, |
| | ; త లమో .చి . . | . యెవ్వ . . రై . . . న | . తమ వా . ర . యి | . . . న వా. . రి . |
| | ; సరీ ప పా పా; | పా-పా, దదప మ పమా | ; మా మా; పాదప పమ | పద సారిస సిదా, ; ; |
| | . పిలువ క తా . | ము తా . మే . . . . | . పెం డ్లా . డే . . . . | రా . . . . . . . . . |
| | ; మ మా ప దసా ;, | సస రీమరి సద సా; సా | ; దసా రిమా; మా | మమ- రిససా దా సరి సరీ, |
| | ; అ ల రి శ్రీ . . . | వేం. . . . క . టే . శ | . ఆ. డకు . మ | మ్ము. ర . . ప్పిం. . చి . . |
| | ; దరీ సరీ దా దా | ; సా ససి దపమా మా | మా-మా పా దస రీ; | రిససా దా పమమా , మరీసా |
| | . వల సిన . ట్టు | . గ రు . డ . . ధ్వ | జ మె త్తవ . . . | య్యా.. . . . . . . . . . |

-- మీ ఇద్దరి

| | | | | |
|---|---|---|---|---|
| చ\|\| | ; పా పా పా; పా | పమ పాదప మరిమస సా; | ; ధాసారీ మా మ మ | రిససా ధా సరి సా రీ రీ |
| | . చెంది ఊ. డి | గ. పు. . వా. . . రు. | . సేవసే. య. | కె. . . వ్వ. రై. న |
| | ; సా రీ పా పా; | పా; పా పా పా దపపా | మా-మామా మా పాదప మా | పద సారిస సదా, ; ; |
| | . అందముగ. | నే. గు పెండ్లి కి. . | . అంగ విం చే . . . | రా. . . . . . . . . |
| | ; మా పా దా సా; | సస రీమరి సద సా; సా | ; ద సా రిమా ; మా | మమ- రిససా దా సరి సరీ, |
| | . అం ద పు శ్రీ. | వేం. . . . క. టే. శ | . ఆ. డ కు. మ | మ్ము. ర. . . ప్పిం. చి. . |
| | ; దరీ స సా రీ దా | ; దా దసా, దప మమ | ; మా పా దస రీ రీ | రిససా దా దా పమమా ; రీ |
| | . విం.దుల తో. | . ని ట్టే. . . . . . | . తి రు వీ. . ధు | లే. . . గ వ . . . య్యా |

---- మీ ఇద్దరి

| | | | | |
|---|---|---|---|---|
| చ\|\| | ; పా, ప పా దపపా మా | ; మ పాదప మరిమ రిససా ; | ; ధ సా రి మా మా; | మమ-రిససా ధ సరి సా రీ రీ |
| | . పే. రు కొ ని . . . | . త మ. . వ . . ద్ద. . . | . పే. రం. టాం. | డ్లు. పా. . . డ. గా. ను |
| | ; సరీ పపా; పా | పా; పా దప మా మా | ; మా మా మా పాదప పమ | పద సారిస సదా, ; ; |
| | . సా. రెకు. పెం | డ్లా. డ కు. . న్న | . సం త స మౌ. . . . | నా. . . . . . . . . |
| | ; మ పాద సా సా సా | సస రీమరి సద సా; సా | ; ద సా రి మా; మా | మమ-రిససా దా సరి సరీ, |
| | . యూ. రీ. తి శ్రీ | వేం. . . . క. టే. శ | . యి. ద్ద రు. మ | మ్ము. ర. . . ప్పిం. .చి. |
| | ; ద రీ స రీ దా దా | ; సా సా సస దప మమ | ; మమా పద స రీ రీ | రిససా దా పమమా , మరీసా |
| | . ఆ. రి తే . రి | . బు వ్వ ము.లు. . . | . అ వ ధరిం. . చ | ర. . . య్యా. . . . . . |

---- మీ ఇద్దరి

## ౩౯. మొక్కవే పాదాలకు

నీలాంబరి రాగం, ఆది తాళం (తిశ్ర గతి)౨౯వ.మే. ధీరశంకరాభరణ
జన్యం.- స రి గ మ ప ని స / స ని ప మ గ రి గ స
చ.రి / అం.గాం / శు.మ / ప / కా.ని ( కై.ని అన్యస్వరం )

ప|| మొక్కవే పాదాలకు మొనసి నీవు
మిక్కిలి నీ నాయకుడు మేలు వాడే నీకు

చ|| చెక్కున పెట్టిన చెయ్యి సెలవుల నీ నవ్వు
నిక్కి చూచి మోహించెనే నీ రమణుడు
ముక్కుపై పెట్టిన వేలు మించిన నీ నివ్వెరగు
తక్కక పొగడి నిఇదే తమితోడ ఇపుడు

చ|| పడతులపై ఒరగు పాదముపై పాదము
చిడుముడితో తలపోసెను చిత్తము లోన
అడియాస మాటలు అట్టి పైకొనేజో కలు
తడ యక సంతోసించె తన్ను తానె ఇపుడు

చ|| సారెకు చెమట సోకిన జారిన పయ్యద కొంగు
చేరి వేరు లేక యెంచీని శ్రీ వేంకటేశుడు
యీ రీతి తా నిను గూడె ఇతవరి నీ ప్రియురాలు
తారుకాణైతేను పొదిగి దైవార నిపుడు ..

## భావము

(అన్నమయ్య దేవి చెలికత్తెగా, దేవితో జరిపిన సంభాషణను ఆవిష్కరిస్తున్నారు)

దేవీ! నీ నాథుడు నీకు గొప్ప మేలు చేసేవాడే సుమా. ఆయన పాదాలకు భక్తి తో మొక్కవమ్మా!

నీ చెక్కిలి మీద నీ చేయి, నీ పెదవులమీద చిరునవ్వును తదేకంగా(నిక్కి)చూసి నిన్నుమోహించాడమ్మా. ముక్కుపై పెట్టుకున్న వేలు, అధికమైన నీ ఆశ్చర్యమును (నివ్వెర) సూచిస్తున్నది. అందుకే నీ భర్త నిన్ను విడువక(తక్కక) వలపు(తమి) తో పొగడు తూనే వుంటాడు.

ఆయన పాదము పడతుల (శ్రీదేవి,భూదేవి) తొడలుపై వేసివున్నది. వీరు తొట్రుపాటుతో(చిడిముడి) వాటిని ఒత్తుతూ వుంటే వారి మనసులు(చిత్తములో) ఆలోచనలతో నిండివున్నాయి. అందుచేత వ్యర్థమైన ఆశల (అడియాసలు) మాటలు, అధికమై సందడి(జోకలు)చేస్తూ వుంటే, స్వామి తనలోతానే సంతోషిస్తున్నాడు.

తడవతడవకు (సారెకు) స్వామికి చెమట అధికమవుతున్నది. అది చూసిన దేవికి జారిన పవిట(పయ్యెద) చూసి, శ్రీ వేంకటేశ్వరుడు వేరుపడకుండా చేరువయి నిన్ను కూడినాడు. నీకు ప్రియమైన నీ హితముకోరేవాడు (యితవరి)ఈ విధంగా నీ విభుడు నిన్ను కలిశాడు. మీ ఇరువురకూ ప్రమాణములైన పొదిగిన వలపులు వర్ధిల్లినవి.

నీలాంబరి రాగం | మొక్కవే పాదాలకు | ఆది(తిస్రగతి)

| | | | |
|---|---|---|---|
| ప॥ | సా రి రిసని సరి గా మ గ | రి గ రి రి ద ప | పమమగ మా ; ॥ |
| | మొక్క వే . . పా . దా ల కు | మొనసి నీ . . | వు . . . . . . ॥ |
| | గామప ప సీ సీ ని ప నిప మా | మా గరి దప | పమమగ రిగ గప ॥ |
| | మిక్కిలి నీ . నా . య కు . డు | మే లువా . . | డే . . . నీ . కు . ॥ |
| చ॥ | గా మ గ గ స స స రిసని సా | స ప ప ప మపదప | పమమగ మా ; ॥ |
| | చెక్కు న పె . ట్టి న చె . . య్యి | సె ల వుల నీ . . . | న . . . వ్వు . ॥ |
| | గామ ప సీసీ సని పా నిప మా | ; మ గ రి గ | మప దప పమమగ మ ॥ |
| | నిక్కి చూ . చి మో హిం చె . నే | . నీ . . . | ర మ ణు. డు . . . . ॥ |
| | గామ ప నిప సీ సీ సాసా | సా సీసీస ని | దని సని నిప ॥ |
| | ముక్కుపై పె . ట్టి న వే లు | ముంచిన నీ . | ని . వ్వెర గు . ॥ |
| a) | గామప పసీసని నిప పమమా , | గమ పద నిప | మగరి గ గ స ॥ |
| | త క్కక పొగడని ఇ . దే . . | తమితో . . డ | ఇపుడు . . . ॥ |
| b) | గామప పసీసని నిప పమమా , | గమ పద నిప | మగ రిగమప మగరిగ ॥ |
| | త క్కక పొగడని ఇ . దే . . | తమితో . . డ | ఇపుడు . . . . . . ॥ -------మొక్కవే ॥ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | రిగ మగ గస స సరి రిససని సప | పప మపదప మమగా | గరి గ మా , | ‖ |
| | పడ తుల పై . ఒ ర . గు . . . పా . | దము పై . . . . . . | పా . దము . | ‖ |
| | గమ ప ప ప సే సేని నిప నిప మమ | ; మగ రిగ | మప దప పమమా , | ‖ |
| | చిడు ముడితో . తల పో . . . సెను | . చి . త్తము | లో . . . న . . . | ‖ |
| | గమ పప ని ప ప సే సేసా , | సా సే సా సేని | దని సేని పప | ‖ |
| | అడి యా. . స మా . టలు . | అ ట్టై పై కొ . | నే . జొ . కలు | ‖ |
| a) | గమ పప ప సే సేని నిప నిప మా | గామ పదనీ ప | మ గ రి గ గ స | ‖ |
| | తడ యకసం . తో . సిం . . . చె | తన్ను తా . . నె | యి పుడు . . . | ‖ |
| b) | గమ పప పసే సేని నిప నిప మా | గామ పాదనీ ప | మగ రిగమపమగరిగ | ‖ |
| | తడ యకసం . తో . సిం . . . చె | తన్ను తా . . నె | యిపుడు . . . . . . . | ‖ --------మొక్కవే ‖ |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | రిగ మ గగ సస రి రిససని నీ | స ప ప ప మపదప | మ గ రి గ మా | ‖ |
| | సా. రె కుచెమట . సో . . . కి న | జా . రి న ప . . . | య్య ద కొం . గు | ‖ |
| | పగమ పసే సాని పని పా మ | మా గ గ రి గ | మప దప పమమా , | ‖ |
| | చే. రి వేరు లేక యెం. చీ ని | శ్రీ . వేం . క | టే . శు . డు . . . | ‖ |
| | గమ పా నిప ప సే సే సా సా | సేసే సేసే సేని | దని సే ని పా | ‖ |
| | ఈ . రీ తిని తా నిను గూ డె | యిత వ రి నీ . | ప్రియు రా . లు | ‖ |
| a) | గామ పసేసే నిప నిప మమమ | గమ పద నీప | మగ రిగ గస | ‖ |
| | తారు కాణై . తే . ను . పొదిగి | దై . వా . . . ర | ని పు డు . . | ‖ |
| b) | గామ పసేసే _ నిప నిప మమమ | గమ పద నీప | మగ రిగమపమగరిగ | ‖ |
| | తారు కా . ణై తే . ను . పొదిగి | దై . వా . . . ర | ని పు డు . . | ‖ - -------మొక్కవే ‖ |

## 37 . మోసమున

కానడ రాగం, 22వ.మే.ఖరహరప్రియ జన్యం. ఆది తాళం
సరిగమ దనిస / సనిస దపమ గామరిస
చ.రి / సా.గాం / శు.మ / చ.ధై / ప / కై.ని

ప॥ మోసమున మాయావి మోహితుడైపోయి
కాసు సేయని పనికి గాసిబడె ప్రాణి

చ॥ కన్నులనియెడి మహా కల్ప భూజము లివి
తన్ను పుణ్యుని జేయ తగిలి వచ్చినవి
ఉన్నతోన్నత బుద్ధి ఒనగూర్పకిది దేహి
కన్నచోటికి పఱపి గాసిబడె ప్రాణి

చ॥ చిత్తమనియెడి మహా చింతామణి తనకు
తొత్తువలే వలసి తను తోడ తేగలదీ
హత్తించి హరిమీద అలరింపకది వృధా
తిత్తిలో సుఖమునకు తిరిగెనీ ప్రాణి

చ॥ కామతత్త్వంబనెడి కామధేనువు తనకు
వేమారు కోరికల వెల్లి గొరిపెడిది
ఈమేను తిరువేంకటేశు చేరగ పోయి
కామాంధుడై మిగుల గతిమాలే ప్రాణి

## భావము

ప్రాణి అని వ్యవహరింపబడుతున్న జీవుడు తాను నిజానికి పరమాత్ముడే. కాని పరమాత్ముని మాయలో విమోహితుడై మోసపోతున్నాడు.కాసుకు కూడా కొరగానిపనికి వ్యధజెందుతున్నాడు. పరమాత్మ వానిపై దయతో ఎన్నో ఇచ్చినా వినియోగించుకోలేక పోతున్నాడు.

స్వామి వానికి కన్నులు అనే మహా కల్పవృక్షములు ఇచ్చాడు. వాడిని పుణ్యాత్ముని చేయడానికి వాడికవి వచ్చాయి. వాటికి సద్బుద్ధిని జతచేసి ఉన్నతమైన స్థితికి చేర్చకుండా దేహియైన జీవుణ్ణి తాను ఎక్కడనుంచి పుట్టాడో దానికి తగులుకొనేటట్లు చేసినందువల్ల ఎంతో కష్ట పడుతున్నాడు. ఎంత మోసపోతున్నాడు.

ఆ దేవదేవుడు ఈ ప్రాణికి చిత్తము అని పిలువబడే గొప్ప చింతామణి వంటి దివ్యమణిని ఇచ్చాడు. అది నీతోడుండే తొత్తురా (బానిసరా) నాయనా దాన్ని హరిభక్తికి హత్తించు.(కలిగించు) అంటే అలాచేయక వృధాగా తిత్తిలో సుఖమునకు(క్షణికమైన సుఖముకోసం) ఈ ప్రాణి వెంపర్లాడుతున్నాడు.

ఏ పూజ చేయాలన్నా యజ్ఞయాగాదులు చేయాలన్నా ఈ ప్రాణికి దేహం ఆవశ్యకమే దీనికి కామతత్వం అనే కామధేనువు తోడిచ్చినందువల్ల వేలాది కోర్కెల పరంపర కలుగుతున్నది.

ఈ దేహాన్ని తిరువేంకటేశ్వరుని వద్ద చేర్చుటకు ఆ కోరికలను అనుసంధానం చేయాలి. దానివల్ల ముక్తిని పొందాలి. అంతే కానీ ఈ ప్రాణి మిక్కిలి కామాంధుడై గతి తప్పి వ్యవహరిస్తే ఆ కామధేనువు తోడున్నా లాభం లేదు.

కానడ రాగం | మోసమున | ఖండ చాపు తాళం

| | | | | | |
|---|---|---|---|---|---|
| ప‖ | ; గమా రి రీ రీ | సా ; సా; సా | సా ; ; సా స ని | ధ నీ ధ నీ సా సా | |
| | . మో . స ము న | మా. యా. వి | మో . . హి తు . | డై . . పో . యి | |
| | ; నీ సా రీ ; | రీ రీ గగ రిస రీ | ; గమా ద దా దా | మద నిప గా గమ రిస | రీ – |
| | . కా సు సే . | యని ప . ని . కి | . గా . సి బ డె | ప్రా . . . . ణి . . . | . |
| చ‖ | 1 ; పా పా పా పా | మ గ మా రీ సా ; | సా; సనీ ధనీధ | నీ సా సా సా ; | |
| | . క న్ను ల ని | యె . డి మ హా . | క . ల్ప . భూ. . | జ ము లి వి . | |
| | ; నీ సా రీ ; | రీ రీ గగ రిస రీ | ; స రీ ప పా ; | మగ మా పమ మరి ; | |
| | . త న్ను ఫు . | ణ్యుని జే . . .య | . త గి లి వ . | చ్చి . న వి . . . . | |
| | ; గా మా దా ; | దా దా దా ; దా | ; మ దా ని సా సా | నీ రీ సని పా పా | |
| | . ఉ న్న తో . | న్నత బు . ద్ధిన్ | . ఒ న గూ . ర్ప | గ ది దే . . హి | |
| a) | ; రీ సా సా ; | నీ రీ సని పా పా | ; మదాని పా పా | మగగా పమమరిరీ | |
| | . క న్న చో . | టి కి ప . ఱ పి | గా . సి బ డె | ప్రా. . . ణి . . . . | |
| b) | ; రీ సా సా ; | నీ రీ సని పా పా | ; మదాని సా సా | నిపమగ పమ మరీస | |
| | . క న్న చో . | టి కి ప . ఱ పి | . గా . సి బ డె | ప్రా. . . ణి . . . . | |

--మోసమున

| | | | |
|---|---|---|---|
| చ‖2; రీ పా పా పా | గా గా , గ మా, గ | రీ, గ <u>రిసస్తా</u> ; సని* | నీ ధా నీ సాసా |
| . చిత్త మ ని | యె డి . మ హా . . | చిం. తా. . . . . | మణి త న కు |
| ; నీ సా రీ రీ | రీ రీ రీ, రి రీ | సా రీ పా పా ; | మపనిద పమమగ గా |
| . తొత్తు వ లే | వ ల సి . త ను | తో . డు తీ . | గ . ల . ని . . . . |
| ; మా పమగా మా | దా నీ సా; సా | ; ని రీ సా, సా | నీ రీ సని పా ; |
| . హ త్తిం . . చి | హ రి మీ . ద | . అ ల రిం.ప | క ది వ్య . ధా . |
| ; నీ రీ సా; | నీ రీ సని పా పా | ; మదా ని పా ; | మగగా పమమరీ స |
| . తి త్తి లో . | సు ఖ ము . న కు | . తి రి గె నీ . | ప్రా . . ణి . . . . |

---మోసమున‖

| | | | |
|---|---|---|---|
| చ‖3; పా పా పా ; | మపనిద పమ గమరీ | ; గమా రిసా, ని* | నీ ధా నీ సాసా |
| . కా మ త . | త్వ . . . మ్మ . నె . డి | . కా . మధే . . | నువ్వు త న కు |
| ; ని సా రీ, రీ | రీ; గగ రిస రీ | ; స రీ ప పా పా | గా గా <u>పమమా</u> రీ, స |
| వే . మా. రు | కో . రి . క . ల | . వె . ల్లిగొ రి | పె డి ది . . . . |
| ; మపా గా, మా | దా నీ సా; సా | సా; సా సా; | సా సని రిస నిప పా |
| . ఈ . మే . ను | తి రు వేం.క | టే . శు చే . | ర గ . జో . . .యి |
| ; ని సా రీ, రీ | రిసనిప పా పా పా | ; మ దా ని సా సా | నిపమగ పమమా రి స |
| . కా . మాం. ధు | డై . . . మిగుల | . గ తి మా . లె | ప్రా . . . . . . . ణి . |

---మోసమున‖

## 38. వద్దు సుమ్మీ

రీతిగౌళ రాగం          రూపక తాళం

ప॥ వద్దు సుమ్మీ చెప్పితిని వలల బడగ వద్దు
పెద్దరికాన దేవు పెరుకోనరాదా

చ॥ పల్లదపు సంసారాన పాయలేక తిరిగేవు
చెల్లబో జీవుడ యింకా సిగ్గు కాదుగా
వెల్లవిరి ఇంతయాల వెనక ముందరి పాటు
దళ్ళారి తనము మాని తలచుకో రాదా

చ॥ వెయ్యైన మీద మీద వేసరక కోరేవు
అయ్యో ఇంకా ఇందుకు ఆసపడేవా
ఒయ్యనె వెనకజన్మ మొక్కటి ఎంచి చూచి
తియ్యని విష్ణు భక్తి తెలుసుకో రాదా

చ॥ యేపుమీరి ఏమైనా ఇంపులు నేసుకోనేవు
పోపో ఇంకా రోత పుట్టదా యగా
చే పట్టి కాచే యట్టి శ్రీ వెంకట నాథుడే
దాపై ఉన్నాడు ఇదే దరిసించ రాదా

## భావము

నేను చెప్పితిని సుమా! నా మాట వినుము. వలలో పడవద్దు. ఇప్పటికైనా పెద్దరికం వహించి సర్వమునకూ కారణము దేవుడు తప్ప మరేదీ కాదని పెర్కొనరాదా.

పల్లదనపు సంసారాన పాయలేవు (విడువక)తిరిగేవు. అయ్యో జీవుడా ఇంకా నీకు సిగ్గులేదా? విజృంభించిన ఇంతయాల(ఉపేక్ష)తో వెనకాముందూ ఆవుతూ అనేక పాట్లు పడతావు. దళ్ళారితనము (మోసగాని లక్షణం) మానుకోవు.

ఈ పీకులాట బదులు ఇకనైనా శ్రీహరిని తలచుకోరాదుటరా జీవుడా !నీ కెన్ని వున్నా విసుగులేక ఇంకో వెయ్యి కావాలని కోరు కుంటావు. అయ్యో! ఇంకా ఇందులో ఆశపడేందుకేముందిరా ? మెల్లగా వెనక జన్మలలో ఒకొక్కదాంట్లో యేమిజరిగుంటుందో వూహించు. విష్ణు కృపలేక నీకు ఇంత మంచి జన్మ ఒక్కసారి వచ్చే-స్తుందా?రానేరాదు. ఇకనైనా తియ్యని విష్ణుభక్తినాస్వాదించరాదా?

అతిశయించి (ఏపుమీరి ) ఇంకా ఏమైనా మంచి బాగులు (ఇంపులు ) నీకు నీవే చేసికొనవలెనని ఆరాటపడతావు. పో.....పో..... ఇంకా నీకు రోత పుట్టడంలేదా? ఎంత దౌర్భాగ్యం? చేపట్టి కాచే కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరుడు మన దగ్గరనే వున్నాడు గదా! ఇప్పుడైనా అయనను దర్శించి తరించరాదా? నీకు మంచి జన్మ ఇచ్చాడు కదా !

రీతిగౌళ రాగం

# వద్దు సుమ్మీ

రూపక తాళం

| | | | | |
|---|---|---|---|---|
| ప‖ | ; నిదమా మమ గరి సా ‖ | ;, ని ప ని నీ సా; ‖ | ; స గా గమా మా మప ‖ | మప - మగరీ గా గా మా ‖ |
| | . వ . ద్దు సు . మ్మీ . . ‖ | . . చె . ప్పి తి ని . ‖ | ; వ ల ల బ డ గ . ‖ | . . వ . . . . ద్దు ‖ |
| 1) | ; గా మానీ నిదసని ‖ | దమ- గమ నీ నీ సా; ‖ | ; నిస గమ గరి సా ; ‖ | సస నిద మా <u>మాపమ</u> గరిగా ‖ |
| | . పె ద్ద రి కా . . న ‖ | . . దే . . వు ని . ‖ | . పే . రు . కొ . న . ‖ | రా . . . . దా . . . . ‖ |
| 2) | ; గా మా నీ నిదసని ‖ | దమ- గమ నీ నీ సా; ‖ | ; నిస గమ గరిసా; ‖ | రిసనిద మా పమగరిగమ ‖. |
| | . పె ద్ద రి కా . . న ‖ | . . దే . . వు ని . ‖ | . పే . రు . కొ . న . ‖ | రా . . . . దా . . . . ‖ |
| | నిని - రిసనిద మమ గరిసా ‖ | ;, నిప ని నీ సా; ‖ | | |
| | . . వ . ద్దు . సు . మ్మీ . . ‖ | . . చె . ప్పి తి ని . ‖ | | |
| చ‖ | ; మా మా మా మా మా ‖ | మా, గ పమగ రి సా ; ‖ | ; నిస గమ గ రి సా సా ‖ | ; ని సా గగా మా; ‖ |
| | . ప ల్ల ద పు సం ‖ | సా . . రా . . . న . ‖ | . పా . య . లే . . క ‖ | . తి రి గే . పు . ‖ |
| | ; గా మ నీ, రిస నిద ‖ | మా- మగ పమ <u>గరిమ</u> గరిసా ‖ | ; నీ సా సా గా గా ‖ | మ గా మా ; ; ; ‖ |
| | . చెల్ల బో . జీ . వు . ‖ | డ యిం . కా . . . . . . . ‖ | . సి గ్గు కా . దు ‖ | గా . . . . . ‖ |
| | ; నిస నిద మగ మగమా ‖ | ; మ నీ ని సా; సా ‖ | ; ని సా స పమగరి గా ‖ | గా గా పమగ రి సా ; ‖ |
| | . వె . ల్ల . వి . రి . . ‖ | . ఇం . త యా . ల ‖ | . వె న క ముం . . . . ‖ | ద రి పా . . . టు . ‖ |
| a) | ; నీ సా ; సా సా ‖ | సా సని రిసనిద మా; ‖ | ; మ నీ ని సా ; , ని ‖ | రిసనిద మా పమగరి గమ ‖ |
| | . ద ళ్ళా . రి త ‖ | న ము . మా . . . ని . ‖ | . త ల చుకో . . . ‖ | రా . . . . దా . . . . . ‖ |
| b) | ; నీ సా ; సా సా ‖ | సా సని రిసనిద మా; ‖ | ; మ నీ ని సా ;, ని ‖ | రిసనిద మా పమగరి గమ ‖ |
| | . ద ళ్ళా . రి త ‖ | న ము . మా . . . ని . ‖ | . త ల చుకో . . . ‖ | రా . . . . దా . . . . . ‖ |
| | నిని -- -- వద్దు సుమ్మీ ‖ | | | |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ; మా మా ; మా ; | గా; పమ గరి సా సా | ; నీ సా గమ గరి సా | సస నిధ మా నీ సా సా |
| | . వె య్యే. నా . | మీ . ద . మీ . . ద . | . వే . స . ర . క | కో . . . . రే . వృ |
| | ; సగ గా మా ; మా ; | మా, గ పమగరి గా గా | ; మగ మా నీ నీ; | నిదనిస సైసనిద మా; |
| | . అ. య్యో . . ఇం . | కా . . ఇం. . .దు కు | . ఆ . స ప డే . | వా . . . . . . . . . |
| | ; <u>సని</u> రిస <u>నిద</u> మా ; ; | ; మనీ నిసా ; సా | నీ; సా సాగారీ | గా; గా పమగరి సా |
| | . ఒ . . . య్యు. నె . . | . వె న కజ . న్న | మొ.క్క టొక్కటి | ఎం.చి చూ . . . చి |
| | ; నీ; సా సా; | ; సా సని రిసనిద మా | a) ; మ నీ ని సా;, ని | రిసనిద మా పమగరిగా |
| | . తి .య్యని . | . వి ష్ణు. భ . . . క్తి | . తె లు సుకో . . . | రా. . . . దా . . . . |
| b) | ; మ నీ ని సా;, ని | రిసనిద మా పమగరి గమ | నిని --- | ---- వద్దు సుమ్మీ ‖ |
| | . తె లు సుకో . . . | రా. . . . దా . . . . | | |

| | | | | |
|---|---|---|---|---|
| చ‖ | ; గమగరి సా ; సా | నిధమా మని నీ సా; | ; సా గా రీ గా; | పమ గరి గా ; మా ; |
| | . యే.పు. మీ. రి | యే. . మై . . నా . | . ఇంపులునే . | సు . కొ . నే . వు . |
| | ; నీ ని ద మా; మా | మా,గ పమగరి సా; | ; నీ సా సా గా రీ | గా ; ; ; మ గ మా |
| | . పో పో . . . ఇం | కా . . రో . . . త . | . పుట్టదా . య | గా . . . . . . |
| | ; నిదమా పమగరి గమ | మా నీ నీ సా ; సా | ; సనిసా ; గా రీ | గా; పమ గరిసా ; |
| | . చే . ప ట్టి . . . కా . | చే . . య . ట్టి | . శ్రీ . వేం. క ట | నా . ధు . డే . . . |
| | ; నీ; సా; సా | మమగరి సా సస నిద మా | a) ; నీ నీ సా; సా | రిసనిద మా పమగరి గా |
| | . దా. పై . ఉ | న్నా . . . . డుఇ . దే . | . ద లి సిం. చ | రా . . . . దా. . . . |
| b) | ;నీ నీ సా; సని | రిసనిద మా పమగరి గమ | నిని--- | ------- వద్దు సుమ్మీ ‖ |
| | . ద లి సిం. చ | రా . . . . దా. . . . | | |

## 39. విత్తొకటి పెడితేను

వరము రాగం. 8వ.మే.హనుమత్తోడి జన్యం. రూపక తాళం
ఆ:- స గ మ ద ని స / అ:- స ని ద మ గ స
సా.గాం / శు.మ / చ.ధై / కై.ని

ప|| విత్తొకటి పెట్టితేను వేరొకటి మొలచునా
ఎత్తిన శ్రీహరి నీవే యాడేర్చ వయ్యా

చ|| పాపపుణ్య దేహికి బంధములే సహజము
యేపున కాదని తోయక ఎటువచ్చును
పూప వంటి మనసుకు భోగములె సహజము
తేపగా విరతియందు తెచ్చుకొనే మయ్యా

చ|| మాయల జన్మమునకు మమతలే సహజము
యేయెడ చోరక మానన ఎటువచ్చును
కాయవంటి గుణా నకు కర్మమే సహజము
చాయలనే మెటువలె శాంతి పొందే మయ్యా

చ|| తప్పని జ్ఞానమునకు దైవమే సహజము
యెప్పుడు స్వతంత్రుడు గా ఎట్టువచ్చును
నెప్పున శ్రీ వేంకటేశ నీ మహిమే ఇంతాను
చెప్పి జూపి చోటులేదు చేరి వుండే మయ్యా

## భావము

స్వామీ! భూమిలో విత్తొకటి పెడితే మొక్క వేరొకటి వస్తుందా? నేను చేసిన గతజన్మ పాపపుణ్యాలకు ఈ జన్మలో మంచి జరుగుతుందా? అందుకే శ్రీహరీ! దయతో నీవే రక్షించాలి .

దేహము ధరించినవారు పాప పుణ్యములు చేయుట సహజము. వాటివలన బంధములూ సహజమే. కాదని వాటిని నిరాకరించగలమా?

నిస్సారమైన మనసుకు భోగములు సహజమే. ప్రయత్నించి దానికి విరక్తి కలిగించుట సాధ్యపడేనా! మాయదారి జన్మమెత్తితే మమతలు కల్గుట సహాజమే.ఎక్కడా ఏ విషయములోను కలిగించుకోకుండా(చోరక) ఇరుక్కోకుండా ఎట్లా వుండగలము?

పరిపక్వము చెందని(కాయవంటి)బుద్ధికి కర్మలుచేయుట సహజమే కదా! నీడ పట్టున ప్రశాంతముగా మేమేట్లు వుండగలమయ్యా ?

తినగా తినగా వేము తీయనైనట్లు చింతించిన కొద్ది భగవంతుని తెలుసుకొనే జిజ్ఞాస విజ్ఞానం అధికమౌతుంది.

చనవుతో శ్రీ వేంకటేశ్వరుని శరణు జొచ్చుట ఒక్కటే మార్గము. అందువలన చెరకు పండు పండినట్లు అసాధ్యమైనవి సుసాధ్యమై ఫలితమధికమై విశేష ఫలితాలనిచ్చి సంపుర్ణమైన దైవకృప కలుగు--తుంది.

వరము రాగం

# విత్తొకటి పెట్టితేను

రూపక తాళం

| | | | | | |
|---|---|---|---|---|---|
| ప‖a) | ; ; మా మా మా మా | గా ; గా గ స సా సా | ; సగమగ సని ధా నీ | సా గా గా గమ ; ; | |
| | . . వి త్తొ క టి | పె . ట్టి తే . . ను | . వే . . . రొ . క టి | మొ ల చు నా . . . | |
| b) | ; ; మా మా మా మా | గమదని దా మగ సా సా | ; సగమగ సని ధానీ | సా గా గా గమ ; ; | |
| | . . వి త్తొ క టి | పె . . . ట్టి తే . . ను | . వే . . . రొ . క టి | మొ ల చు నా . . . | |
| 2) | ; ; మా మా మా మా | గమదని దా మగ సా సా | ; సగమగ సనిధానీ | సా గా గా గమ ; ; | |
| | . . వి త్తొ క టి | పె . . . ట్టి తే . . ను | . వే . . . రొ . క టి | మొ ల చు నా . . . | |
| | ; గామా దాదా ; | నీ దా నిసే ; ; సా | ; నిస నిస దా మా మా | గమదనిసా నిదమగసా | |
| | . ఎ త్తి న శ్రీ . | హరి నీ . . . వే | . యీ . . . డే . ర్చ | వ . . . . య్యా . . . | --విత్తొకటి |
| చ‖1 | ; దా దా దా ; దా | నిస దా మా మద మమగా | ; గా మా మా గ స సా | నీ సా గస ని నిదా ; | |
| | . పా ప పు . ణ్య | దే . . హి కి . . . . | . బంధ ము లే . . | స హ జ . ము . . . | |
| | ; ధనీ స గా గా ; | గా గా మదమగ గస ; | ; సా గామా దాదా | దనిసని నిదదా ; ; | |
| | . యే . పు న కా . | ద ని తో . . . యక . | . ఎ ట్టు వ . చ్చు | ను . . . . . . . . | |
| | ; గా , మ దా ; నిద | నిస సా సా సా ; ; | ; దా నీ సా సమగా | ; నిసా గస నిని దా ; | |
| | . పూ . ప వం . టి . | మ . న సు కు . . | . భోగములే | . స హ జ . ము . . . | |
| | ; సా సా సగసస నీ | దా దా నీ దా మా మా | ; గామా దా ని సా , | సనినిద దమమగ సా ; | |
| | . తే ప గా . . . . | వి ర తి యం . దు | . తెచ్చు కొ నే . . | మ . . . య్యా . . . . . | -- విత్తొకటి |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ॥ | ; <u>దానిస</u> నిద మా మా ; | మామామాదమమగ గా | ; గ మా గ సని ధా నీ | సా సా మ గ గా ; ; | |
| | . మా . . . య ల జ . | న్నము న కు . . . . | . మమ త లే . . . | స హ జ . ము . . | |
| | ; స గా మ దా మా దా | దా దా ; నిని దద మా | ; గా మా దా ; దా | దనిసని నిదదా ; ; | |
| | . యే . యెడ చో ర | క మా . న . క . . | . ఎ ట్టు వ . చ్చు | ను . . . . . . . . | |
| | ; గా, మ దా ; నిద | నీ సా ; సా సా ; | ; నీ సా సిమగా ; | ; నిసా <u>గస</u> నినిదా ; | |
| | . కా .య వం . టి | గుణా . న కు . | . క ర్మ మే . . . | . స హ జ . ము . . . | |
| | ; సా సా సా సగసస | నీ- నినీ ని నిస నిని దా | మా- గా , మ మా దని సా | సనినిద దమమగసా ; | |
| | . చాయల నే . . . | . మెటు వ లె . . . . | . శాం . తి పొందే . . | మ . . . య్యా. . . . . | - విత్తొకటి |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ॥ | ; దా నీ దా దా మా | మామా మా మద మమ గా | ; మామాగ స సగనీ | సా గా గా గమ మా; | |
| | . త ప్ప ని జ్జా . | న ము న కు . . . . | . దై వ మే . . . . | స హ జ ము . . . | |
| | ; సా గా మా; మా | దా ; దా దా ని ని దా | మా- గామా దని సా సా | సనినీ నిసాని దా; | |
| | . యెప్పుడు . స్వ | తం. త్రు డుగా . . | . ఎ ట్టు వ . . చ్చు | నం . . . . . . . . | |
| | ; గా మా దా నీ దా | ని సా , సా సా ; సా | ; నిస గా గా గా గా | సా నీ సా గస సనినిద | |
| | . నె ప్పు న శ్రీ . | వేం . . క టే . శ | . నీ . . మ హి మే | . ఇంతా . . ను . . . | |
| | ; నీ సా సగనీ నీ | నిస దా దా దని మా మా | ; గామా మా దని సా | సనినిద దమమగ సా ; | |
| | . చెప్పి జా . . ప | చో . . టు లే . . దు | . చే రి వుం డే . . | మ . . . య్యా. . . . . | - విత్తొకటి |

# 40. వింటివో వినవో కానీ

పటదీప్ రాగం, 23వ.మే.గౌరీ మనోహరి జన్యం, రూపక తాళం
చ.రి/సా.గాం/శు.మ/చ.ధై/కా.ని (పటదీప్ హిందుస్థానీ రాగం).

ప|| వింటివో వినవో కానీ వేడుకతో నున్నదాన
జంటయై యుండగ నిన్ను జరయుచున్న దాన

చ|| మలసి ఎప్పుడో నీతో మాటలాడుదునోయని
మొలచినట్టి తమకమున ఉన్నదాన
యెలమి నీ ఊడిగములు ఎన్నడు సేతునో యని
చెలరేగి తపములు సేయుచున్న దాన

చ|| ననిచి యేవేళ నీతో నవ్వులు నవ్వేనో యని
కొనసాగే కోలికలు కోరుచున్న దాన
చనవుతో నీ రూపు ఎచ్చట చూతునో యని
దినదినము ఆశల తివురు చున్న దాన

చ|| కందువ ఎచ్చోట నిన్ను కౌగలింతునో యని
విందుల వలపు విన్నవింపు చున్న దాన
చెంది నన్ను కూడితివి శ్రీ వేంకటేశుడ
ఇందుకే నీపై బత్తి నిట్లు ఉన్నదాన

## భావము

ఓ స్వామీ! నీవు నా సుద్దులు విన్నావో వినలేదో ? కాని నేను మాత్రం సంతోషంగా (వేడుకతో) వున్న దానిని. నీవు నాకు తోడుగా (జంటయై) వున్నంత సేపు నిన్ను నిందిస్తూనే (జఱయు) ఉంటాను.

ఎప్పుడు నీతో మాటలాడుతానో అని నాలో పుట్టిన (మొలచిన) బలమైన (మలసి - విజృంభించు) కోలిక(తమకము) తో నున్నదానను. సంతోషముగా (యెలమి) నీకు సేవలు (ఊడిగములు) ఎప్పుడెప్పుడు చేస్తానా ? అని విజృంభించి (చెలరేగి) యెన్నో తపములు చేస్తున్న దానను.

ఎప్పుడు నీతో కలిసి హాయిగా నవ్వుతానా యని ఆతృతతో వున్నాను. ఈ విధంగా నాలో సాగే బలమైన కోలికలు కోరుతూ వున్నదానను. నీ రూపం ఎప్పుడు ఎలా చూస్తానా ? అనే కోలికతో (చనవు) ప్రతీ రోజూ ఆశల పల్లకిలో ఊరేగుతూ ఉండే దానను.

ఎక్కడో ఏకాంత ప్రదేశములో నిన్ను కౌగిలించుకోవాలని, విందులు చేసే వలపుతో విన్నపాలు చేస్తూనే ఉంటాను. అటువంటి నన్ను ప్రేమతో కూడితివి ప్రభూ. ఓ శ్రీ వేంకటేశ్వరా! యిందుకే నీ పై భక్తి ప్రబలి ఇలాగే ఉండిపోయాను.

పటదీప్ రాగం

# వింటివో వినవో కానీ

రూపక తాళం

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ప॥ | ; | గా మా పని సా, ని ద ప | గాసా; గసనీ ; | ; నిసా గమప మపా , | ; గామా పనిసని దాపా | |
| | . | విం టి వో . . . విన | వో . . కా . నీ . | . వే . డుక . తో . . | . నున్న దా . . . న . | |
| | ; | పా నీ స గ సా, | సరి సరినీ నిస నిసా, | ; ని నీ స దాపా పా | గాసా; గామా; | |
| | . | జంట యై . యుం. | డ . గ . . ని . న్ను . . | . జరయు చు . న్న | దా . . న . . | – వింటివో |
| చ॥1) | ; | మాపా పా; మా | పాదప దనీ సని దాపా | ; మని పా గమసా సా | గసనీ; సగసగా , | |
| | . | మల సి . యె | ప్పుడు నీ . . . . తో . | . మా . ట లా . . డు | దు . . . నో. యని . | |
| | ; | స గా మాపా; పా | ; పనీ దని సని దాపా | ; మని పా గా; మా | పా ; ; ; | |
| | . | మొలచి న . ట్టి | . తమ క . ము .న . | . ఉ . న్న దా . . | న . . . | |
| | ; | గ మా ప నీ ; ; | నీ నీ సా సా సా ; | ; పని సా గరి రీ సా | సా సా; సారిస నీ; | |
| | . | యెలమి నీ . . | ఊడిగ ములు | . ఎ . న్న డు . సే . | తు నో . య . . ని . | |
| | ; | నీ నీ సా; రీ | ; నిసాని దాపా; | ; మని పా గా; మా | పనిసనిదప గా; మా | |
| | . | చెల రే . గి | . తపములు . . | . సే . యుచు. న్న | దా . . . . . న . . | – వింటివో |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| చ‖2 | ; | మపాప;, పా | దనిసని దప దామా పా | ; మపదప మగ సా సా | గసనీ సా; సా సా | |
| | . | ననిచి . . యే | వే . . . ళ . నీ . తో | . న . . . వ్వు . లు న | వ్వే . . . నో . యని | |
| | ; | స గా మపా పా; | ; గమసా గమ గామా | ; గా మా పానీ సా | దామా పా; ; ; | |
| | . | కొన సా . గే . | కో . ల . క . లు . . | . కో రు చు . న్న | దా . న . . . | |
| | ; | గామా పని పనీ, | గసనీ; సా; సా | ; పానీ స గా రిస సా | సా గసనీ సరి సరీ, | |
| | . | చన వు . తో . . | నీ . . . రూ . పు | . ఎ . చ్చట చూ . . | తు నో . . య. నీ . . | |
| | ; | నీనీసాసాసా | నిరిసనిదా మా పా పా | ; మ నీ ప గాసా సా | గమదనిసని దామాపా | |
| | . | దినదినము | ఆ . . . . . శ ల | . తి రువుచు . న్న | దా . . . . . న . . | - వింటివో |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| చ‖3 | ; | పా పా పా; పా | దనిసని దప దామా పా | ; నీ పా గాసా సా | గసనీ ; సా సా సా | |
| | . | కందు వ . ఎ | చ్చో . . . ట . ని . న్ను | . కౌగ లిం. తు | నో . . . . య ని | |
| | ; | సాగా మా పా ; | ; మని నిప గా; ; | ; గా మా పానీ సా | దా; మా పా; పా | |
| | . | విం . దు ల . | . వ . ల . వు . . | . వి న్న విం . వు | చు . న్న దా . న | |
| | ; | మాపాగా; మా | పనినీ సా సా సా; | ; పానీ సా సా ; | రిసనీ; సా రీ ; | |
| | . | చెందిన . న్ను | కూ . . డి తి వి . | . శ్రీ . వేంక . | టే . . . శు డ . | |
| | ; | నీ నీ సా; రీ | నిసానిదా మాపా; | ; నీ పా గాసా సా | సా గా మా; మా | |
